ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఆగష్టు **7, 2009**

**13** వ శా. స. **II** స. వాల్యూం -- **II** నంబరు -- **5**

శక సంవత్సరము – **1931,** శ్రావణం – **16**

**FRIDAY, THE 7th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- II No. - 5

*16 - Sravan, 1931 - S.E.*

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : పదకొండవరోజు)

**శుక్రవారము, ఆగస్టు 7, 2009**

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

(వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

5. ప్రభుత్వ తీర్మానములు

    1. ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక
    2. అంచనాల సమితి సభ్యుల ఎన్నిక
    3. ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక

6. ప్రకటన

7. లఘు చర్చ

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి


---------

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, తమ అనుమతి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః రోశయ్య గారు మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఈనాడు ఒక దిన పత్రికలో నేను ఏదో ఒక బూతు పదాన్ని వాడినట్లుగా వచ్చింది. నేను స్పృహలో వున్నంత వరకు కూడా నేను అలాంటి పదాన్ని వాడలేదు. మరి వారికి అలాంటి వార్త ఎట్లా అందిందో తెలియదు. ఏమైనా తమని ప్రార్థించేది ఏమంటే రికార్డ్ చూసి నేను అలాంటి పదాన్ని వాడి వుంటే తగినటువంటి చర్య తీసుకోవల్సిన అవసరం వుంటుంది. అది సభ గౌరవానికి ఏ మాత్రం తగినటువంటిది కాదు. తమరు పెరిఫై చేయాలని కోరుతున్నాను.

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: - Adjournment Motions have been received today.

Adjournment Motion given Notice of by Sri Errabelli Dayakar Rao garu and others regarding the measures to be taken to prevent the alleged suicide of farmers in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri B.Satynanada Rao garu and others regarding the delay in solving the problems of workers in the unorganized sector is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding measures to be taken to prevent the alleged suicides of farmers in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to bring a Legislation for the welfare of workers in unorganized sector is disallowed

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu and others regarding the alleged indiscriminate religious conversions in the State and the problems arising out of it is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to formulate a special package for the farmers to prevent the alleged suicides is disallowed.

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని కరువాంధ్రప్రదేశ్ అనే ప్లకార్డ్ పట్టుకున్నారు.)**

**(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని కరువాంధ్రప్రదేశ్ అనే ప్లకార్డ్ పట్టుకున్నారు.)**

**(సి.పి.ఐ., పార్టీ సభ్యులు, సి.పి. ఐ. (యం ) పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని రైతుల ఆత్మహత్యల గురించి ఒక నిమిషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు.)**

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, తమరు అనుమతి ఇస్తే,

మిస్టర్ స్పీకర్ః రోశయ్య గారు మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, మీరు ఒక Adjournment Motion disallow చేసిన తర్వాత దానిని చర్చించాలనేది కాదు. ఇది వాస్తవంగా ఆందోళన గల్గిస్తున్న విషయం. మనం మొట్టమొదటి రోజుననే కరువు పరిస్థితుల గురించి చర్చిద్దామని అనుకున్నాము. కనుక డేట్‌ను ఫిక్స్ చేసుకొని ఆ డిస్కషన్‌లో ఏమి ఏమి జరిగిందనే ఇన్‌ఫర్మేషన్ కూడా తప్పనిసరిగా సభ ముందు వుంచుతాం. మనం డిస్కస్ చేద్దాం. మీకు ఒకరికే కాదు, అందరికి కన్‌సెర్న్డ్ ఇస్యూయే అందరి మనసు బాధపడుతుంది. తప్పనిసరిగా మనం డిస్కస్ చేయడానికి గవర్నమెంట్ అంగీకరిస్తుంది. తమరిని టైమ్ ఫిక్స్ చేయమని కోరుతున్నాను.

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని కరువాంధ్రప్రదేశ్ అనే ప్లకార్డ్ పట్టుకున్నారు.)**

**(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని కరువాంధ్రప్రదేశ్ అనే ప్లకార్డ్ పట్టుకున్నారు.)**

**(సి.పి.ఐ., పార్టీ సభ్యులు, సి.పి. ఐ. (యం ) పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని రైతుల ఆత్మహత్యల గురించి ఒక నిమిషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు.)**

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు షార్ట్ డిస్కషన్ ధరల పెరుగుదల పైన వుంది.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: Harish Rao garu please take your seat. షెడ్యూల్‌లో మనం ఇప్పటికే చాలా వెనుక నున్నాం. Please take your seat.

శ్రీ టి. హరీష్ రావు(సిద్దిపేట)ః అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER : Please take your seat. Question No.91(176). Minister for Tribal Welfare.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర

ప్రశ్న నెం.91 (176)

సర్వ శ్రీ పీడిక రాజన్నదొర(సాలూరు), ఎన్. సుగ్రీవులు(పాలకొండ) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, ఆర్ఐఎడి ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) చిన్న తరహా అటవీ ఉత్పత్తులు, గిరిజన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ఏటేటా గణనీయంగా తగ్గిపోతున్న విషయం వాస్తవమైన?

ఆ) అయితే, గత 5 సంవత్సరాల వివరాలు ఏమిటి?

ఇ) గిరిజన సహకార సంస్థల పనులను మెరుగుపరచడం ద్వారా గిరిజనులకు విస్తృత సేవలను విస్తరింపజేయడం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఈ) గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడానికి ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదన ఉందా?

ఉ ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమం, ఆర్ఐఎడి ల శాఖ మంత్రి ( శ్రీ పి. బాలరాజు ) :**

అ) అవునండీ.

ఆ) ఆ వివరాలు దిగువ చూపబడినవి.

(విలువ లక్షలలో )

| అంశం | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 |
|---|---|---|---|---|---|
| ఎం.ఎఫ్.పి. | 2949.70 | 1997.68 | 2076.66 | 1396.68 | 1302.26 |
| ఎ.పి. | 121.23 | 826.37 | 409.47 | 288.04 | 143.96 |
| మొత్తం | 3070.93 | 2824.05 | 2486.13 | 1684.72 | 1446.22 |

ఇ) జిగురు పోగుచేసే వారు, తేనెను తీసేవారి కోసం జిసిసి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ప్రస్తుత సంవత్సరంలో రు.20.00 లక్షల పెట్టుబడితో 3,00,000 జిగురు కారాయ మొక్కలను పెంచడాన్ని జిసిసి చేపట్టింది. గిరిజనులు వారి సొంత భూములలోను, పెరడులలోను పెంచడం కోసం స్థానిక గిరిజన మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా వారు మొక్కలను పంపిణీ చేయడమయినది. దానితో పాటుగా వీరికి స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను కూడా విస్తరింపజేయడమవుతున్నది.

ఈ ) ఈ ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్య శాఖకు సమర్పించడమయినది.

ఉ) చిన్నతరహా అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను నిర్ణయించడం కోసం కేంద్రప్రభుత్వం ఒక

కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయం ఇంకా పరిశీలనలో వుంది.

ఉ.8.40

శ్రీ పి. రాజన్న దొర : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మొదటి ప్రశ్నకు అవునండి అని సమాధానమిచ్చారు. అందుకు వారికి కృతజ్ఞతలు. మన రాష్ట్రంలో ఉన్న గిరిజన సహకార సంస్థ భారతదేశంలోనే మొట్టమొదటి సంస్థ. గిరిజనులు సేకరిస్తున్న చిన్న తరహా అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయడం, గిరిజనులు పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయడం, గిరిజనులకు వ్యవసాయ రుణాలు ఇవ్వడం, గిరిజనులను మధ్య దళారీల బారి నుండి రక్షించడం, గిరిజనులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం గిరిజన సహకార సంస్థ ముఖ్య ఆశయాలు. అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు, రుణాల పంపిణీలను మెరుగుపరచడమే గిరిజన సహకార సంస్థ ముఖ్య ఆశయాలు. గిరిజన సహకార సంస్థ కొనుగోళ్లు గత ఐదు సంవత్సరాలుగా చూస్తే, గణనీయంగా తగ్గిపోయాయి. అటవీ ఉత్పత్తుల ధరలు తగ్గడం వల్ల గిరిజనులు నిరుత్సాహపడుతున్నారు. మన అధికారులు సరైన ప్రణాళికను తయారుచేస్తే, గిరిజనులు ఎక్కువ అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకొని, వారి జీవనోపాధిని పెంచుకుంటారు.

గమ్ కరాయని గతంలో వేలాది క్వింటాళ్లు కొనేవారు. ప్రపంచంలో గమ్ కరాయకి చాలా గిరాకి ఉంది. గమ్ కరాయలో తప్సీ గమ్, కోవెల గమ్, కొండ తామర గమ్ అనే రకాలు ఉన్నాయి. గమ్ కరాయ ఉత్పత్తి వేలాది క్వింటాళ్ల నుండి వందలాది క్వింటాళ్లకు తగ్గింది. ఒక్క పాడేరు ప్రాంతంలోనే అడ్డాకులు లక్షలాది క్వింటాళ్లు కొనేవారు. ప్రస్తుతం అడ్డాకుల గిరాకి వేయి క్వింటాల్‌కు తగ్గింది. ఒక్క భద్రగిరి ఏజన్సీ ప్రాంతంలో ఒక్క సీజన్‌లోనే, సుమారు 50,000 క్వింటాళ్ల చింతపండును కొనుగోలు చేసేవారు. పాడేరు ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తులైన ఒరిసెలు, ఫ్రెంచ్ బీన్స్ ఒక్క సీజన్‌లోనే 25,000 క్వింటాళ్లు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం వీటన్నిటి గిరాకి కూడా తగ్గిపోయింది. ఉత్పత్తులన్నింటిని సక్రమంగా కొనుగోలు చేయాలంటే, కనీస మద్దతు ధర అవసరం. అటవీ ఉత్పత్తుల కనీస మద్దతు ధర అంశం కేంద్రప్రభుత్వం యొక్క పరిశీలనలో ఉందని మంత్రివర్యులు చెపుతున్నారు. రాష్ట్రప్రభుత్వ అధికారులు, కేంద్రప్రభుత్వ అధికారులతో సంప్రదించి కనీస మద్దతు ధరను సకాలంలో ఇప్పించగలిగితే, గిరిజనులకు గిట్టుబాటు ధర లభిస్తుంది కాబట్టి, గిరిజనులు కూడా ఉత్పత్తులను పెంచడానికి ముందుకు వస్తారు. చెట్ల పెంపకానికి కూడా రక, రకాల ప్రణాళికలు వేస్తున్నారు కాని, అవి సక్రమంగా అమలు కావడం లేదు. జి.సి.సి ఆశయాలు, లక్ష్యాలు సంపూర్ణంగా నెరవేర్చుటకు ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? మద్దతు ధర సాధన ఎప్పటిలోగా జరుగుతుంది? ముందు ముందు సంస్థ మనుగడకు ముప్పు వాటిల్లకుండా సంస్కరణలను చేపట్టమని ప్రభుత్వానికి తమరి ద్వారా విన్నవించుకుంటున్నాను.

శ్రీ ఎన్.సుగ్రీవులు: అధ్యక్షా, మొదటిసారిగా అసెంబ్లీలో ఎమ్.ఎల్.ఏ స్థానం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు, మొదటిసారిగా మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన తమరికి నా తరపున, మా నియోజక వర్గంలోని ప్రజలందరి తరపున నమస్కారం తెలియచేస్తున్నాను. గిరిజనులకు మునుపెన్నడూ లేని విధంగా నివసించడానికి ఇళ్లు, వారి పిల్లలు చదువుకొనడానికి కార్పొరేట్ కాలేజిలలో సీట్లు ఇప్పించారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరచడానికి అటవీ భూములను పంపకం చేసి, గిరిజనుల సంక్షేమానికి వివిధ

కార్యక్రమాలను చేసిన అధికారులు, చింతపండు, చీపుర్లు, కందులు, పెసర్లు మొదలైన గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించి, గిరిజనులను దళారుల నుండి కాపాడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జి.సి.సి లో మెజరర్స్, సేల్స్‌మెన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అటువంటి పోస్టులను భర్తీ చేస్తారని, గిరిజనులకు నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తెస్తారని ఆశిస్తున్నాను. గిరిజనులకు విస్తృతమైన సేవలను అందించమని తమరి ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పి. రాములు (అచ్చంపేట)ః అధ్యక్షా, గిరిజనుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఎలా ఉందంటే, నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో, గిరిజనుల అభివృద్ధి కూడా అదే విధంగా ఉంది. గిరిజనులకు సంబంధించి ముఖ్యంగా ఐ.టి.డి.ఎ, గిరిజన సహకార సంస్థ రెండూ కూడా గిరిజనులకు సంబంధించిన కార్యక్రమాలను అభివృద్ధి చేసే సంస్థలు. మహిళలకు గిరిజన మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. మహిళలకు స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను విస్తరింపచేయడం జరుగుతుందని మంత్రిగారు అన్నారు. గతంలో మహిళలకు స్వల్పకాలిక రుణాలను ఎంత మొత్తంలో అందచేశారు గిరిజన సహకార సంస్థల ద్వారా? వర్షాలు లేక అటవీ ఉత్పత్తులు కూడా తగ్గాయి. ఆసియా ఖండంలోనే నల్లమల అడవులు చాలా పెద్ద అడవులు. అటువంటి నల్లమల అడవులలో అటవీ ఉత్పత్తులు పూర్తిగా సన్నగిల్లాయి. అందువల్ల అక్కడి గిరిజనులకు జీవనోపాధి కల్గడం లేదు. అందుకు ప్రత్యామ్నాయంగా, ప్రభుత్వం తరపున అక్కడి గిరిజనులకు జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి.బాలరాజు (బాలరాజు)ః అధ్యక్షా, గిరిజనులను దళారుల బారి నుండి కాపాడటానికి జి.సి.సి సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. కాని, జి.సి.సి సంస్థ లక్ష్యం నెరవేరడం లేదు. జి.సి.సి సంస్థలో పనిచేస్తున్న యంత్రాంగం సరిగా పనిచేయడం లేదు. గిరిజనులు అటవీ సంపద మీద ఆధారపడి బతుకుతున్నారు. అటవీ ఉత్పత్తులు రోజు, రోజుకూ అంతరించిపోతున్నాయి. అంతరించిపోతున్న అటవీ ఉత్పత్తులను పెంపొందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అటవీ ప్రాంతంలో విలువైన అటవీ ఉత్పత్తులు రబ్బరు, కాఫీ, చింతపండు, శీకాయి, కుంకుడు చెట్లు అన్నీ కూడా తగ్గిపోతున్నాయి. తగ్గిపోతున్న అటవీ ఉత్పత్తులను పెంచవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలి. అటవీ ప్రాంతంలో మొక్కలు పెంచడం, ఉత్పత్తులను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉత్పత్తులు తగ్గడం వల్ల గిరిజనుల మనుగడ దెబ్బతింటోంది. వారి జీవనోపాధి కూడా దెబ్బతింటోంది. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను కల్పించి, తద్వారా గిరిజనులను ఆదుకోమని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్(పొన్నూరు)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గిరిజనుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మంత్రిగారి సమాధానం ద్వారా అర్థమవుతోంది. అటవీ ఉత్పత్తుల సేకరణ దాదాపు సగానికి సగం తగ్గిపోయింది. గిరిజన ప్రాంతాలలో చింతపండు, చీపురులు, తేనె, కరక్కాయ, గమ్ కరాయ పండుతాయి. గమ్ కరాయకి చాలా డిమాండ్ ఉంది. బయట దాదాపు 200 రూపాయలకు పైబడి గమ్ కరాయని అమ్ముతున్నారు. జి.సి.సి సంస్థ, గిరిజనులు సేకరిస్తున్న ఉత్పత్తులన్నింటినీ, కొనుగోలు చేయని మాట వాస్తవమా, కాదా అనే అంశానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. అటవీ ఉత్పత్తుల చట్టం మూలాన,

గిరిజనులు సేకరించిన ఉత్పత్తులను, బయట మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పటికీ, అమ్ముకోవడానికి కూడా వీలు లేదని, గిరిజనుల మీద కేసులు పెట్టిన సందర్భాలున్నాయా? జి.సి.సి సంస్థ వారు కొనరు, గిరిజనులను బయట అమ్ముకోనివ్వరు. రెండు వైపులా గిరిజనులు నష్టపోతున్నారు. మద్దతు ధర కోసం ప్రతిపాదనలు కేంద్రప్రభుత్వం వద్ద ఉన్నాయని మంత్రిగారు చెపుతున్నారు. కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు ఎప్పుడు పంపారు? వారి వద్ద నుండి ఎప్పటిలోగా నిర్ణయాలు వస్తాయి? కేంద్రప్రభుత్వం నుండి నిర్ణయాలు వచ్చేలోపు, రాష్ట్రప్రభుత్వం గిట్టుబాటు ధరలు ప్రకటించే అవకాశం ఉందా? గిరిజనులు రెండు విధాలా దోపిడీకి గురవుతున్నారు. జి.సి.సి సేకరణ చేయకపోవడం, మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పటికీ దళారులు ఒక్కొక్క చీపురును 20 రూపాయలకు కొని, దానిని నాలుగు చీపురులుగా చేసి మార్కెట్‌లో ఒక్కొక్క చీపురును 40 రూపాయలకు అమ్ముకుంటున్నారు. గిరిజనులు రెండు విధాల దోపిడీకి గురవుతున్నారు కాబట్టి, గిరిజనులను రక్షించడానికి, వారు సేకరించిన ఉత్పత్తులను కొనడానికి పూర్తి స్థాయిలో నిధులను కార్పొరేషన్‌కు కేటాయించవలసిన అంశాన్ని మంత్రిగారు పరిశీలిస్తారా లేదా తెలియచేయాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.8.50

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (శ్రీశైలం): నా శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు గాని, వెలిగోడు గాని, బండి ఆత్మకూరు గాని, మహానంది మండలం గాని ఇవన్నీ కూడా అటవీ ప్రాంతానికి దగ్గరగా వున్నవి. ముఖ్యంగా ఇక్కడ చెంచులు చాలా మంది ఉన్నారు. వీళ్ల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. ఈ రోజు మంత్రి గారు చెబుతున్నారు, అటవీ ఉత్పత్తులు గణనీయంగా పడిపోతున్నాయని. అయితే సంవత్సరంలో తేనె తీయడానికి 2 నెలలు, జిగురు తీయడానికి 3 నెలలు మాత్రమే వీరికి ఉపాధి అవకాశాలు ఉంటాయి. ఆ తర్వాత ఈ జిగురు, తేనె లభించవు. ఈ వచ్చినటువంటి తేనె, జిగురు వంటి వాటికి కూడా సరైన మద్దతు ధర ఇవ్వకపోవ డమే కాక, కిలోకి 200 గ్రాములు, 300 గ్రాములు డ్రై అయిపోతాయనే సాకుతో అమాయకులైన గిరిజనులను దోచుకుంటున్నారు. ఈ విషయం వాస్తవమా కాదా? అంతేకాదు, బయట రూ.400 గాని, రూ.500 గాని వుంటే వీరికి కేవలం రూ.80 నుంచి రూ.90 వరకు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. ఎందుకంటే జిగురులో మూడు రకాలున్నాయి. వైట్, డీకలర్డ్ మరియు బ్లాక్ కలర్. వీటన్నిటినీ కలిపేసి తక్కువ ధర ఇవ్వడం వల్ల వాళ్లు నష్టపోతున్న విషయం వాస్తవమా కాదా? ఇంకొకటి అధ్యక్షా, మంత్రి గారు చెబుతున్నారు, ఈ రోజు రూ.20 లక్షల రూపాయలతో వారి స్వంత భూముల్లో, పెరడులో పెంచుకోడానికి అని. వాళ్లకు భూములుంటే ఈ పరిస్థితి ఎందుకొస్తుంది అధ్యక్షా? అటవీ భూములు చాలా ఉన్నాయి అధ్యక్షా. వాటిల్లో అభివృద్ధి చేయడా నికి చాలా అవకాశం వుంది. వారికి మిగతా 8 నెలల్లో ఉపాధి ఏ విధంగా ఇస్తారు? ఏ రకంగా వారిని కాపాడ తారు? There is a lot of difference between Chenchus, Lambadas and Naiks. ఈ చెంచులు లంబాడీ స్థాయికి ఎదగాలంటే మరో 20 ఏళ్లు పడుతుంది. ఈ రోజు వీళ్లకు వచ్చినవి కూడా లంబా డీలే ఉపయోగించుకుంటున్నారు. మా వద్ద ఐటిడిఎ ఉన్నా, చెంచులు మాత్రం అప్‌లిఫ్ట్ కావడం లేదు. వారు మాత్రం అవుతున్నారు. వీరి గురించి ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. అలాగే, కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసిందన్నారు, దాని పరిశీలనలో ఉంది అన్నారు, కమిటీ నిర్ణయం వచ్చే లోగా మన ప్రభుత్వం వీరికి మద్దతు ధర ఏదైనా ఇస్తుందా అని అడుగుతున్నాను అధ్యక్షా.

శ్రీ జి. అరవింద్ రెడ్డి (మంచిర్యాల): Beedi leaves are a major produce in the forest area. గత 10 సంవత్సరాలుగా రాపిడ్ డీఫారెస్టేషన్ చేయబట్టి ఈ బీడీ ఆకు ఉత్పత్తి ఈ ఫారెస్ట్ ఏరియా

లలో తగ్గుతూ పోతూ వుంది సార్. These beedi leaves are a nationalized produce. No one else can grow it. ఈ డీఫారెస్ట్రేషను వల్ల ట్రైబల్ ఏరియాస్‌లో వారికి ఏదైతే మెయిన్ సోర్స్ ఆఫ్ ఇన్‌కంగా వుందో ఆ బీడీ లీవ్స్ ప్లక్కింగ్ సీజనులో ప్రొడక్షను తక్కువ వుంది. ఆ రీజన్ వల్ల గత సంవత్సరం కేజీ రూ.50 ఉన్నది ఈ సంవత్సరం రూ.100 అయింది. The benefit is going to the contractor but not to the producers ,the tribals. దీనిని డీనేషనలైజేషన్ చేయగలిగితే ట్రైబల్ ఏరియాస్‌లో వాళ్లు స్వంత భూముల్లో బీడీ లీవ్స్ పెంచగలుగుతారు. డైరెక్టుగా డబ్బులు ట్రైబల్స్ చేతికి వెడతాయి అని సజెస్టు చేస్తున్నాను. Please consider.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఈ రోజు గిరిజన ప్రాంతాలలో ప్రధానంగా ఏఏ ఉత్పత్తులను ప్రభుత్వం గుర్తించింది? బీడీ లీవ్స్ గాని, తేనె గాని, జిగురు గాని మిగతా అనేకమైన వస్తువులను ఏమేమి గుర్తించారు? ఏమేమి చేయడానికి ఈ రకమైన కార్యక్రమాలు చేపట్టారు? ఈ రోజు ఎందుకు కొనుగోళ్లకు సంబంధించిన మార్కెటింగ్ తగ్గిపోతూ వుంది? కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఈ మధ్య దళారీ వ్యవస్థను, దోపిడీని నిర్మూలించి, మద్దతు ధర ప్రకటించి, ఐటిడిసి ద్వారా గాని ఏ రక మైన కార్యక్రమాలనైనా తీసుకుంటుందా అని సూటిగా జవాబు చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గిరిజన సహకార సంస్థ మొట్టమొదటిసారిగా 1956లో స్థాపించబడింది. ఎక్కడైతే గిరిజనులు కనీస నిత్యావసర వస్తువులు కూడా పొందలేకపోతున్నారో అక్కడ వారికి ఈ సంస్థను స్థాపించి, దీని ద్వారా నిత్యావసర వస్తువులను అందించే లక్ష్యంతో మొదలు పెట్టబడిన సహకార సంస్థ ద్వారా ఈ రోజున సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను విస్తరింపజేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఏవైతే అటవీ ఉత్పత్తులు ఉన్నాయో వాటి కనీస మద్దతు ధర గురించి తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పమన్నారు. అందుకు సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రైబల్ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్ వారు తేది 5-5-07న భారత ప్రభుత్వా నికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. లేఖ నెం. 1264/2007, తేది 11-2-2008న పర్యావరణం మరియు అడవులు మంత్రిత్వ శాఖ వారు 10 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ ఛైర్మన్‌గా వున్నారు. అందులో ఒక సభ్యుడిగా మన రాష్ట్రానికి చెందిన జిసిసి, ఎండి గారిని మన ప్రభుత్వం తరఫున పెట్టడం జరిగింది. ఈ కమిటీ ఇప్పటికి 3 సార్లు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. తేదీలు 24-3-2008, 25-4-2008 మరియు 22-8-2008న సమావేశమై కనీస మద్దతు ధర కోసం తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది.

అలాగే 35 రకాల అటవీ ఉత్పత్తులను మోనోపలీగా తీసుకుని గిరిజన సహకార సంస్థ ద్వారా క్రయవిక్ర యాలు జరగాల నే ఉద్దేశ్యంతో అనుమతి తీసుకోవడం జరిగింది. గతానికి ఇప్పటికీ చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. గతంలో అడవులు వూళ్లకు దగ్గరగా వుండటం వల్ల పని లేకపోవడంతో అటవీ ఉత్పత్తులను ఎక్కు వగా సేకరించి, వాటి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబాలు ఈ రోజున ఆ పరిస్థితులు మారి, స్వంత భూములు వచ్చి, వ్యవసాయం చేసుకోవడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న పనుల ద్వారా ఉపాధి పొంది దరిమిలా అటవీ ఉత్పత్తులు సేకరించడం కొంత తక్కువ అయిన మాట వాస్తవం అధ్యక్షా. అందుకు సంబంధించి, విలువైన ఉత్పత్తులన్నీ కూడా మార్కెట్‌లోకి రాకపోవడం కొంత జరుగుతోంది. అందువల్ల ఉత్ప త్తులు కొనడం తగ్గిందని చెప్పడం జరిగింది అధ్యక్షా.

గౌరవ సభ్యులు ఒకరు అడిగేరు ఋణాలు ఇచ్చే కార్యక్రమం గురించి. 2009-10 సంవత్సరానికి గాను తేది 31-7-09 వరకూ రూ.252 కోట్ల 65 లక్షలతో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా జిసిసి ద్వారా చేపట్టడం జరిగింది. ముఖ్యమైన పంటలు ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకమైన అటవీ ఉత్పత్తులు అడ్డాకులు గాని, జిగురు గాని, తేనె గాని ఇవన్నీ కూడా అంతరించిపోతున్నటువంటి ఉత్పత్తులుగా గుర్తించి, వీటికి గిరిజనుల ద్వారా, గిరిజన కుటుంబాల ద్వారా ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఈ రోజున ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతోంది అధ్యక్షా.

అలాగే మరొక గౌరవ సభ్యులు ఈ ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారని అడిగేరు. గిరిజన సహకార సంస్థలోని ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ సత్వరమే భర్తీ చేసి, మంజూరు కాని పోస్టులను కాంట్రాక్టు బేసిస్ మీద భర్తీ చేసి, సరైన సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను అధ్యక్షా.

## ఆయిల్ పామ్‌కు కనీస మద్ధతు ధర

ప్రశ్న నెం. 92(239)

శ్రీ టి. నరసింహం (జగ్గంపేట)- గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. తూర్పు గోదావరి జిల్లాలో రైతులకు నష్టం కలుగజేస్తూ ఆయిల్‌పామ్ సాగును నిలిపి వేయడానికి ఉద్యానవన కమీషనరు ఉత్తర్వులను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఆ. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆయిల్‌పామ్ టన్ను ఒక్కింటికి రూ.5,000 మద్దతు ధరను అమలు

చేయడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి ( శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ):**

అ. లేదండీ.

ఆ. ఆయిల్ పామ్‌కు ఎటువంటి కనీస మద్దతు ధరను నిర్ణయించలేదు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ మద్దతులో మార్కెటు మధ్యవర్తిత్వ పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. నరసింహం : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ మొదటి ప్రశ్నకు సమాధానం లేదని చెప్పారు. కాని నాలుగైదు నెలల క్రితం కమీషనర్, హార్టీకల్చర్ వారు ఉత్తర్వులు ఇచ్చి, ఆయిల్‌పామ్ సాగు చేయవద్దని రైతులను కోరడం జరిగింది. దీనికి గాను రైతులు కూడా ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేని పరిస్థితికి రావడం జరిగింది. కాబట్టి హార్టీకల్చర్ కమిషనర్ గారి ఉత్తర్వులపై ప్రభుత్వం ఏ రకమైన నిర్ణయం తీసుకుందో తెలియజేయాలని కోరుతున్నాను.

అలాగే మా తూర్పు గోదావరి జిల్లాలో ఈ ఆయిల్‌పామ్‌ను 10 వేల హెక్టారులలో రైతులు సాగు చేయడం జరుగుతోంది. మరి 2009-10 కి సంబంధించి 30 వేల హెక్టార్లు సాగు చేయమని సెంట్రల్ గవర్న మెంటు టార్గెట్ ఇవ్వడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటును అడిగివుంటే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్ణయం ఏమిటో తెలియక ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు గందరగోళ పరిస్థితిలో ఉన్నారు. దీని మీద కూడా క్లారిఫై చేయమని అడుగుతున్నాను.

ఉ.9.00

అలాగే జీవో నెం. 176 , తేది14.7.09 న రెండునెలుల అంటే మార్చి, ఏప్రిల్‌లకు ఎమ్ఐఎస్ అంటే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద రైతులకు రూ. 5 వేలు మద్దతు ధర యివ్వమని ఏదైతే అడుగుతున్నామో అది కేవలం రెండు నెలలకే యివ్వడం జరిగింది. స్టేట్ గవర్నమెంట్ 50 శాతం, సెంట్రల్ గవర్నమెంట్ 50 శాతం నీరుకు యివ్వమని అడగడం జరిగింది. సెంట్రల్ గవర్న మెంటుకు మన కమీషనరు గారు లెటర్ రాయడం జరిగింది. 128 ఎటిసి, 21-7-09 న లెటర్ రాయడం అడగడం జరిగింది. ఎందుకంటే ఈ విధంగా మద్దుతు ధరను కేవలం రెండు నెలలు మాత్రమే యివ్వడం వల్ల రైతాంగానికి ఎటువంటి ఉపయోగం వుండే పరిస్థితిలేదు.

మన ప్రక్క రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులకు మొన్న తేది 27 జూలై 2009 న రూ. 5 వేలు మద్దతు ధర యిస్తూ, అక్టోబరు వరకూ కూడా ఈ ఎమ్ఐఎస్ వర్తించే విధంగా ఆర్డరు యివ్వడం జరిగింది. ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే ఆయిల్ పామ్‌కు సంబంధిచి మన ఉపాధి హామీ పథకం ,ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కూడా రైతులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి వారిని సాగు చేసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. వారు గోతులు అవీ తీసుకుని మొక్కలను పూడ్చు కునే టైమ్‌కి దానిని ఆపి వేయమని చెప్పడం జరిగింది. దానితో రైతులు నష్టపోవడం జరిగింది. ఉపాధి హామీ పథకం కింద రైతులకు మొక్కలు పంపిణీ పథకం అమలు చేయడం పై మళ్లీ తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తూర్పు గోదావరి జిల్లాలో 10 వేల ఎకరాలలో ఈ ఆయిల్ పామ్‌ను సాగు చేసుకుంటున్నారు. వారికి ప్రభుత్వం ద్వారా కనీస మద్దతు ధర యివ్వా లని, సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు యిచ్చే సహాయాన్ని కూడా వారికి వర్తించే

విధంగా  తగు చర్యలు తీసుకోవలసిందిగా,  మంత్రి గారిని స్పందించవలసిందిగా  తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి):  అధ్యక్షా, ధన్యవాదాలు.  ఈ రోజు  ఒక లక్షా 15 వేల ఎకరాలలో పామ్ ఆయిల్ సాగు అవుతున్నది.  1983 వ సంవత్సరం నుంచీ  ఈ పామ్ ఆయిల్ ప్లాంటేషన్‌కు  గాను  వారికి రూ. 23 వేలు యిచ్చి ప్రోత్సహిస్తున్నారు.  ఈ రోజు కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల విలువైన పామాయిల్‌ను దిగుమతి చేసుకోవడం వల్ల దిగుమతి శుంకాలు తగ్గడం వల్ల , మలేషియా నుంచి పెద్ద మొత్తంలో ఈ రోజు దిగుమతి కావడం వల్ల ఈ రోజు మన రైతాంగం పండించిన పామాయిల్ ధరలు తగ్గిపోవడం వాస్తవం కాదా? గతంలో ప్రతి టన్నుకూ రూ. 6 వేల 200 ప్రభుత్వం యిచ్చేదో, అది ఈ రోజు మన దేశం యితర దేశాల నుంచి ఈ పామాయిల్‌ను దిగుమతి చేసుకోవడం వల్ల ధరలు తగ్గిపోవడం జరిగింది.  ఈ రోజు మన రాష్ట్ర రైతాంగం పండించిన పామాయిల్  టన్నును కేవలం రు.  3,900 లకే కొంటున్నారు.  నిజానికి ఈ రోజు పామాయిల్ ధర తగ్గిపోవడమే కాదు, పామాయిల్  మొక్కలను పెంచడం, ఆయిల్  వ్యవసాయం ఖర్చు పెరిగాయి.  దానితో రాష్ట్ర రైతాంగం నష్టపోతున్నారు.  గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా ధరలు తగ్గినప్పుడు   రూ. 400, కేంద్ర ప్రభుత్వం రూ. 400 చొప్పున పామాయిల్  సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా  యిచ్చి వారిని ఆదుకునే చర్యలు తీసుకునేది.  దిగుమతి సుంకాలు తగ్గి, మలేషియా నుంచి దిగుమతి చేసుకోవడం వల్ల రాష్ట్రంలోని చాలా మంది రైతులు ఈ పామాయిల్ పంటను తీసివేసే పరిస్థితి వుంది.  కాబట్టి ప్రభుత్వం  తక్షణమే  స్పందించి  ఈ రోజు వారిని ప్రోత్సహించే విధంగా  తగు చర్యలు తీసుకోవాలని, గతంలో ఏవిధంగా రూ. 6 వేల 200 ప్రతి టన్నుకు యిచ్చారో , ఆ విధంగా  చెల్లించాలని తమ ద్వారా కోరుకుంటున్నాను.  గతంలో ఈ విధమైన పరిస్థితులలో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలకను యిచ్చినట్లుగా ఈ సారి కూడా యిచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటారా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ రోజు రోజుకు నాలుగు గంటలు మాత్రమే  పామాయిల్ పండించే ఏరియాలలో  నీరు యివ్వడం మూలంగా  పామాయిల్ రైతులు యిబ్బందులు పడుతున్నారు.  అలాగే అక్కడ నిరాటంకంగా విద్యుత్ యివ్వడానికి  కూడా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రాజేష్ కుమార్ (చింతలపూడి): అధ్యక్షా , అసెంబ్లీలో మొట్టమొదిటిసారిగా మాట్లాడే అవకాశం నాకు       కల్పించిన మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులకు డా. రాజశేఖర రెడ్డి గారికి , ముఖ్యంగా మీకు  మరియు మా చింతలపూడి  ప్రజలందరికీ నా  హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజు భారత దేశంలోనే ఆయిల్‌పామ్ పంట పండిస్తున్న రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్

అగ్రస్థానంలో వుందని తెలియజేయడానికి సంతోషంగా వుంది. ఈ అగ్రస్థానంలో వున్న దానిలో కూడా మన రాష్ట్రంలో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో అత్యధికంగా అంటే 1 లక్షా 30 వేల ఎకరాల భూమిలో పండిస్తున్నారు. ఈ ఆయిల్ పామ్ పంటపండించడం మొదలైన రోజు లలో పెద్దపెద్ద రైతులు మాత్రమే పండించే వారు. కాని ఈ రోజు ఒకటి, రెండు, మూడు ఎకరా లున్న సన్నకారు, చిన్న కారు రైతులు కూడా పండిస్తున్నారు. అయితే, ఈ రోజు మార్కెటులో దీని ధర రూ.3,400 లేక రూ. 3 వేల 900 మాత్రమే వుంటోంది. సెంట్రల్ గవర్నమెంట్ రూ. 5 వేలు మద్దతు ధర యిస్తానని చెప్పినప్పటికీ, ఈ రోజు వరకూ దానిని అమలు చేయడం లేదు.

అంతేగాకుండా, ఈ రోజు ఇతర దేశాల నుంచి 40 శాతం వంట నూనెలను దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. మన దేశంలో మన రాష్ట్రంలో పండించబడుతున్న ఈ పంటకు రూ. 5 వేలు మద్దతు ధర ప్రకటించి అది అమలయ్యేలా చూస్తేనే రైతులు ఈ పంటలను వుంచుతారు. లేకపోతే వాటిని తొలగించి వేసి వేరే పంటలను వేసుకోవలసిన పరిస్థితులు యిప్పుడున్నాయి. ఇప్ప టికే 10 వేల ఎకరాలలో ఈ పంటను తొలగించి రైతులు యితర పంటల వైపు మళ్ళుతున్నారు. కాబట్టి దయచేసి మంత్రి ఈ విషయంలో తగు శ్రద్ధ వహించి రూ. 5 వేలు మద్దతు ధర రైతులకు అందేలా చూసి ఈ పంటలను పండించే రైతులకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పంతం గాంధీ మోహన్ (పెద్దాపురం): అధ్యక్షా, నిధులు లేక ఆయిల్ పామ్ సాగు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు రావడం వాస్తవమేనా? కేంద్ర ప్రభుత్వం ఈ పామాయిల్ కు రూ. 5 వేలు కనీస మద్దతు ధర నిర్ణయించినా దానిని అమలు చేయడంలేదనే విషయం వాస్తవమేనా? మా జిల్లాలో సీడ్ కావాలి అంటే నర్సరావు పేట నుంచి , ఖమ్మం జిల్లాల నుంచి రావడం జరుగు తుంది. సీడ్ ఖరీదు రూ. 10 అయితే, ట్రాన్స్‌పోర్ట్‌కి రూ. 16 అవుతుంది. అది కాకుండా మాకు నర్సరీ కిర్లంపూడి మండలం గానీ, ఏలేశ్వరం, పత్తిపాడు మండలాలలో గాని మా జిల్లాలో గానీపెట్ట మని అడుగుతున్నాను. అలాగే రూ. 5 వేలు కనీస మద్దతు ధర యివ్వడంలో కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం యివ్వడం వాస్తవమేనా? మరి ఆ విధంగా యిచ్చినప్పుడు మన స్టేట్ గవర్నమెంటు సపోర్టు ప్రైస్ ఎందుకు యివ్వడం లేదన్న విషయాలను తెలియజేయవల సిందిగా మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి : అధ్యక్షా, ప్రధానంగా ఈ ఆయిల్ పామ్‌కు సంబంధించి దేశం మొత్తంలో 1 లక్షా 42 వేల హెక్టార్సులో వుంటే అందులో మన రాష్ట్రంలోనే 97 వేల హెక్టార్సులో

వుంది. కేవలం ఈ 5 సంవత్సరాలలోనే దాదాపు 67 లక్షలహెక్టార్సులో మనం అదనంగా సాగు చేస్తున్నాం . గతంలో కేవలం పెద్ద రైతులకే పరిమితమైనట్టి ఈ ఆయిల్ పామ్ తోటల పెంపకాన్ని , సన్నకారు,చిన్నకారు రైతులు కూడా పెంచేందుకు ప్రోత్సహించే నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. ఒక హెక్టారులో సాగు చేయడానికి దాదాపు 40 వేల రూపాయలు ఖర్చు అవు తుంది. అలాంటిది 4 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలసి రూ 23 వేలు సబ్సిడీ యిస్తున్నారు. అది కొనసాగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అలాగే సన్న కారు, చిన్నకారు రైతులకు మిగిలిన షేర్ ఆఫ్ మనీ ఏదైతే వుందో దానిని తగ్గించడానికి ఎన్ఆర్ఇజి నుంచి టైయప్ చేయడం జరిగింది. ఇటీవలనే నేను, మన రూరల్ డెవలప్‌మెంట్ మినిష్టరు గారు సంబంధిత అధికారులతో కూర్చుని మరింత ఎక్కువగా ఎస్.సి, ఎస్.టి సన్నకారు, చిన్నకారు రైతులకు తోడ్పాడు యివ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఉ.9.10

దీన్ని ఆపేస్తున్నామని చెప్పి ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటిదేమీ లేదు. ఈ సంవత్సరం కూడా 30 వేల హెక్టార్లలో అదనంగా ఎక్స్‌టెన్షన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం . దానికి కావలసిన ప్లాంట్ మెటీరియల్ అంటే 37 లక్షల మొక్కలు రెడీగా వున్నాయి. ఈ ఆయిల్ తోటల పెంపకం ఇప్పటికి 227 మండలాలలో వుంది. కొత్త ప్రాంతాలైన మరొక 52 మండలాలకు దీన్ని తీసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నాం . గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, ఇది ఆపేది లేదు. We will continue to do that. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగారికి స్వయంగా ఉత్తరం రాశారు. ఏదైతే మేము ప్రపోజ్ చేశామో అది వెంటనే క్లియర్ చేయమని కోరారు. Even pending of that also, దీన్ని కంటిన్యూ చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు ఆందోళన చేస్తున్న విషయం వాస్తవమే. 2003-04 లో గెల(Fresh fruit bunch) ధర రూ. 3400 లుంటే అది గత సంవత్సరం దాదాపు రూ. 6వేల నుంచి రూ. 6200 వరకు పోయింది. దురదృ ష్టవశాత్తు మళ్లీ బాగా తగ్గిపోయింది. ఈ మంత్ అయితే దాదాపు రూ. 4వేలుంది. ఒక ఆరేడు మాసాల క్రితం ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి రెప్రజెంట్ చేసినపుడు, స్వయానా ముఖ్యమంత్రిగారే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగారితో మాట్లాడి దీనికి యంయస్‌పి నిర్ణయించండి, యంయస్‌పి నిర్ణయించడానికి ఆలస్యమైతే అంతలోపల market intervention scheme క్రింద కనీసం రూ. 5వేలు ఉండేలా చూడండి. ఏదైతే గ్యాప్ వుందో అందులో సగం మేము భరిస్తాం, ఇంకొంక సగం మీరు భరించండని కోరితే భారత ప్రభుత్వం ఒప్పుకుంది. ఏప్రిల్, మే ఈ రెండు నెలలకు ఒప్పుకుంది. మళ్లీ మొన్న కేంద్ర ప్రభుత్వానికి రాశాం, దీన్ని మళ్లీ ఏప్రిల్, 2010 వరకు కొనసాగించాలని రిక్వెస్ట్ చేశాం . We are waiting for their clearance. దీనికి యంయస్‌పి నిర్ణయించాలని కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తున్నాం .

అదే విధంగా గౌరవ సభ్యులు డ్రిప్ ఇరిగేషన్ గురించి కూడా మాట్లాడారు. కరెంటు వున్నా లేకున్నా డ్రిప్ ఇరిగేషన్ వుంటే బాగుంటుందని అన్నారు. సంతోషకరమైన ఒక విషయాన్ని I want to share with my

colleagues. దేశంలో వున్నదే తక్కువ, మన దగ్గర 97 వేల హెక్టార్లలో వుంటే, దేశం మొత్తం మీద మనతో కలుపుకుని 1.42 లక్షల హెక్టార్లలో వుంది ఇది. దేశంలో మిగిలిన భాగాలలో ఒక హెక్టారుకు 6 మెట్రిక్ టన్నుల దిగుబడి వుంది. కాని మన దగ్గర 15 మెట్రిక్ టన్నుల దిగుబడి వుంది. దీనికి డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం స్టార్ట్ చేశాం for the past three years. 20 వేల హెక్టార్లలో ఇప్పటికే డ్రిప్ ఇరిగేషన్‌ను కవర్ చేశాం . అక్కడ దాదాపు 25 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోంది. మిగిలిన ప్రాంతాలకు కూడా ఈ డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చే ప్రయత్నం చేయాలని నిన్ననే అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. చాలా పెద్ద ఎత్తున మలేషియా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకోవడం వల్లే ఈ ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతోందని ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు. అది ధీటుగా నిలదొక్కుకోవలసిన అవసరం వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు గత ఆరు మాసాల క్రితం జరిగిన రెవ్యూలో చెప్పారు. మన రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్‌పామ్ తోటలు పెంచే ఆస్కారం వుంది. కాబట్టి వచ్చే 7, 8 సంవత్సరాలలో పది లక్షల ఎకరాలలో దీన్ని పండించాలనే ప్రయత్నం చేస్తున్నాం . దాదాపు రూ. 250 కోట్ల విలువైన ఆయిల్‌పామ్‌ను మన రైతాంగం ఉత్పత్తి చేస్తోంది. గౌరవ సభ్యులను కోరుతున్నాను, ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు, we will take all steps. This is our priority also.

## వరంగల్‌లోని ఎం. జి.ఎం. ఆసుపత్రి స్థాయి పెంపు

ప్రశ్న నెం.93(495)

సర్వశ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు(పాలకుర్తి), ఆర్.ప్రకాశ్ రెడ్డి(నర్సంపేట), శ్రీమతి డి. అనసూయ (ములుగు) – గౌరవనీయులైన వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వరంగల్లులోని ఎంజిఎం ఆసుపత్రిని 1000 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అవసరమైన డాక్టర్లను, పారామెడికల్ సిబ్బందిని నియమించారా? అదనంగా నియమించిన డాక్టర్లు ఎంతమంది? ఎన్ని పదవులు మంజూరయ్యాయి?

ఇ) ఆసుపత్రి స్థాయిని పెంచడానికి ముందరవున్న సిబ్బంది కేడర్‌వారీ వివరాలు, ప్రస్తుతం పని చేస్తున్న వారి
వివరాలు, ఖాళీగా వున్న పదవుల వివరాలేమిటి?

**వైద్యవిద్యా శాఖ మంత్రి ( శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ) ః**

అ) అవునండీ

ఆ) అవునండీ. అదనంగా మంజూరైన 21 మంది డాక్టర్లకుగానూ 9 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లను నియామకం చేయడం జరిగింది. మిగిలిన 12 డాక్టర్ల పదవులు (బోధనా సిబ్బంది) ఖాళీగా వున్నాయి. మంజూరైన అదనపు పదవులు భర్తీ అయిన, ఖాళీగా వున్న పదవుల వివరాలను సభా సమక్షంలో వుంచడమైంది.

ఇ) వివరాలను సభా సమక్షంలో వుంచడమైంది.

## Details of additional posts after upgradation – Placed on the Table of the House with reference to L.A.Q. No. 495 (Starred)

| Sl.No | Name of the Post | No.of Posts sanctioned vide G.O.Ms.No. 459 for Upgradation of 1000 beds | No. of posts filled | No. of posts vacant |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| | M.G.M. Hospital, Warangal | | | |
| 1 | Professors | 3 | 0 | 3 |
| 2 | Associate Professors | 3 | 0 | 3 |
| 3 | Asst. Prof. | 3 | 0 | 3 |
| 4 | CAS ( Casuality ) | 9 | 9 | 0 |
| 5 | Office Superintendent | 2 | 2 | 0 |
| 6 | Typist | 2 | 0 | 2 |
| 7 | U.D.Steno | 1 | 0 | 1 |
| 8 | Record Asst. | 1 | 0 | 1 |
| 9 | Office Attender | 5 | 0 | 5 |
| 10 | Carpenters | 1 | 0 | 1 |
| 11 | Plumbers | 5 | 0 | 5 |
| 12 | Perfusionist | 2 | 1 | 1 |
| 13 | Physiotherapist | 9 | 0 | 9 |
| 14 | Head Nurse | 19 | 19 | 0 |
| 15 | Nursing Tutor Gr.II | 7 | 7 | 0 |
| 16 | Pharmacy Supervoiser | 1 | 0 | 1 |
| 17 | Pharmacist Gr.I | 1 | 1 | 0 |
| 18 | Pharmacist Gr.II | 10 | 4 | 6 |
| 19 | Electrician Gr.I | 1 | 0 | 1 |
| 20 | Electrician Gr.II | 5 | 0 | 5 |
| 21 | Sargant | 2 | 2 | 0 |
| 22 | Mechanic | 1 | 0 | 1 |
| 23 | Staff Nurse | 200 | 200 | 0 |
| 24 | Cardiology Tech. | 9 | 0 | 9 |
| 25 | Radiographer | 10 | 10 | 0 |
| 26 | Dark Room Asst. | 10 | 0 | 10 |
| 27 | Dark Room Attd. | 10 | 0 | 10 |
| 28 | Speech Therapist | 1 | 0 | 1 |
| 29 | C.T.Scan Technician | 5 | 0 | 5 |
| 30 | Dialysis Tech. | 4 | 0 | 4 |
| 31 | Theatre Asst. | 1 | 0 | 1 |
| 32 | Tailors | 4 | 0 | 4 |
| 33 | Audiologistg Gr.I | 1 | 1 | 0 |
| 34 | Asst. M.R.O. | 1 | 0 | 1 |
| 35 | Black Smith | 1 | 0 | 1 |
| 36 | M.N.O. | 57 | 0 | 57 |
| 37 | F.N.O. | 39 | 0 | 39 |
| 38 | Sweepers | 47 | 47 | 0 |
| 39 | Kamaties | 20 | 20 | 0 |
| 40 | Thoties | 20 | 0 | 20 |
| 41 | Barbers | 6 | 0 | 6 |
| 42 | Dhobies | 6 | 0 | 6 |
| 43 | Drivers | 3 | 0 | 3 |
| 44 | Cleaners | 1 | 1 | 0 |
| | GRAND TOTAL: | 549 | 324 | 225 |

P. SUDARSHAN REDDY
MINISTER FOR MEDICAL EDUCATION

2

Details of posts before upgradation – Placed on the Table of the House with reference to L.A.Q. No. 495 (Starred)

| Sl.No | Name of the Post | No.of posts sanctioned, before upgradation | No. of posts filled as on date | No. of posts vacant |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| | M.G.M. Hospital, Warangal | | | |
| 1 | Professors | 18 | 11 | 7 |
| 2 | Asst. Prof. | 44 | 38 | 6 |
| 3 | Tutors (Trauma Unit) | 2 | 2 | 0 |
| 4 | CAS ( Casuality ) | 12 | 11 | 1 |
| 5 | CS RMO | 1 | 1 | 0 |
| 6 | Dy. CS.RMO | 1 | 1 | 0 |
| 7 | CAS RMO | 1 | 0 | 1 |
| 8 | Dy.C.S. (Dental | 1 | 1 | 0 |
| 9 | C.A.S. (PB Unit) | 1 | 1 | 0 |
| 10 | C.A.S. (M.O., (Bl.Bank) | 1 | 1 | 0 |
| 11 | Asst. Director (Admn) | 1 | 0 | 1 |
| 12 | Administrative Officer | 1 | 0 | 1 |
| 13 | Office Superintendent | 2 | 2 | 0 |
| 14 | Senior Asst. | 13 | 13 | 0 |
| 15 | Jr. Asst. | 24 | 19 | 5 |
| 16 | Typist | 3 | 2 | 1 |
| 17 | U.D.Steno | 1 | 1 | 0 |
| 18 | L.D.Steno | 1 | 0 | 1 |
| 19 | Record Asst. | 2 | 2 | 0 |
| 20 | Sharoof | 1 | 1 | 0 |
| 21 | Office Attender | 7 | 7 | 0 |
| 22 | Table women | 6 | 6 | 0 |
| 23 | Table Boy | 2 | 1 | 1 |
| 24 | Streacher Bearer | 6 | 4 | 2 |
| 25 | F.W.W. | 1 | 1 | 0 |
| 26 | Lift Attendant | 1 | 1 | 0 |
| 27 | Mailes | 5 | 4 | 1 |
| 28 | Telephone Operator | 4 | 2 | 2 |
| 29 | Carpenters | 1 | 0 | 1 |
| 30 | Plumbers | 1 | 0 | 1 |
| 31 | Bio Statician | 1 | 0 | 1 |
| 32 | House Keepers | 1 | 0 | 1 |
| 33 | H.S.I. | 1 | 0 | 1 |
| 34 | Warden | 1 | 0 | 1 |
| 35 | Dietician | 1 | 1 | 0 |
| 36 | Principal (SON) | 1 | 1 | 0 |
| 37 | Principal (MPHW Trg. School) | 1 | 0 | 1 |
| 38 | Nursing Supdt. Gr.I | 1 | 1 | 0 |
| 39 | Nursing Supdt. Gr.II | 1 | 1 | 0 |
| 40 | Nursing Tutor Gr.I | 1 | 1 | 0 |
| 41 | Medical Physist | 1 | 1 | 0 |
| 42 | Physiotherapist | 1 | 1 | 0 |
| 43 | Head Nurse | 36 | 36 | 0 |
| 44 | Nursing Tutor Gr.II | 10 | 10 | 0 |
| 45 | PHN | 5 | 0 | 5 |
| 46 | Pharmacy Supervoiser | 1 | 0 | 1 |
| 47 | Pharmacist Gr.I | 1 | 1 | 0 |
| 48 | Pharmacist Gr.II | 10 | 10 | 0 |
| 49 | Electrician Gr.I | 1 | 1 | 0 |
| 50 | Electrician Gr.II | 2 | 1 | 1 |
| 51 | Sargant | 1 | 0 | 1 |

3

75

| | | | | |
|---|---|---|---|---|
| 52 | MPHS(F)/Health Visitor | 1 | 1 | 0 |
| 53 | A.N.M. + UFWC | 4 | 4 | 0 |
| 54 | Mechanic | 1 | 1 | 0 |
| 55 | M.S.W. Gr.I | 1 | 0 | 1 |
| 56 | M.P.H. E.O. | 1 | 1 | 0 |
| 57 | Sister Tutor | 2 | 2 | 0 |
| 58 | Staff Nurse | 138 | 138 | 0 |
| 59 | Cardiology Tech. | 6 | 1 | 5 |
| 60 | Radiographer | 13 | 13 | 0 |
| 61 | Dark Room Asst. | 3 | 3 | 0 |
| 62 | Dark Room Attd. | 3 | 3 | 0 |
| 63 | Senior Mould Tech. | 1 | 1 | 0 |
| 64 | Junior Mould Tech. | 1 | 1 | 0 |
| 65 | Dental Tech. | 1 | 1 | 0 |
| 66 | Dental Hygineist | 1 | 0 | 1 |
| 67 | Theatre Asst. | 14 | 14 | 0 |
| 68 | Tailors | 5 | 4 | 1 |
| 69 | M.R.O. | 1 | 0 | 1 |
| 70 | U.D.M.R.T. | 2 | 2 | 0 |
| 71 | Black Smith | 1 | 0 | 1 |
| 72 | M.N.O. | 63 | 54 | 9 |
| 73 | F.N.O. | 41 | 37 | 4 |
| 74 | Sweepers | 40 | 25 | 15 |
| 75 | Kamaties | 14 | 9 | 5 |
| 76 | Thoties | 59 | 30 | 29 |
| 77 | Barbers | 4 | 3 | 1 |
| 78 | Dhobies | 12 | 10 | 2 |
| 79 | Drivers | 5 | 5 | 0 |
| 80 | Cleaners | 1 | 0 | 1 |
| 81 | Watchman | 15 | 8 | 7 |
| 82 | Cooks | 22 | 2 | 20 |
| 83 | Water Men | 2 | 1 | 1 |
| 84 | Water Women | 1 | 1 | 0 |
| 85 | Lab Tech. Gr.II | 9 | 8 | 1 |
| 86 | Lab Attendent | 9 | 9 | 0 |
| | GRAND TOTAL: | 741 | 591 | 150 |

P. SUDARSHAN REDDY
MINISTER FOR MEDICAL EDUCATION

Details of posts sanctioned, filled and vacant – Placed on the Table of the House with reference to L.A.Q. No. 495 (Starred)

| Sl.No | Name of the Post | No.of posts sanctioned, before upgradation | No.of Posts sanctioned vide G.O.Ms.No. 459 for Upgradation of 1000 beds | Total | No. of posts filled | | | | Vacant |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | Regular | Contract | Out Sourcing | Total | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | M.G.M. Hospital, Warangal | | | | | | | | |
| 1 | Professors | 18 | 3 | 21 | 11 | 0 | 0 | 11 | 10 |
| 2 | Associate Professors | 0 | 3 | 3 | 0 | 0 | 0 | 0 | 3 |
| 3 | Asst. Prof. | 44 | 3 | 47 | 38 | 0 | 0 | 38 | 9 |
| 4 | Tutors (Trauma Unit) | 2 | 0 | 2 | 2 | 0 | 0 | 2 | 0 |
| 5 | CAS ( Casuality ) | 12 | 9 | 21 | 7 | 13 | 0 | 20 | 1 |
| 6 | CS RMO | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 7 | Dy. CS.RMO | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 8 | CAS RMO | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 9 | Dy.C.S. (Dental | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 10 | C.A.S. (PB Unit) | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 11 | C.A.S. (M.O.. (Bl.Bank) | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 12 | Asst. Director (Admn) | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 13 | Administrative Officer | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 14 | Office Superintendent | 2 | 2 | 4 | 4 | 0 | 0 | 4 | 0 |
| 15 | Senior Asst. | 13 | 0 | 13 | 13 | 0 | 0 | 13 | 0 |
| 16 | Jr. Asst. | 24 | 0 | 24 | 19 | 0 | 0 | 19 | 5 |
| 17 | Typist | 3 | 2 | 5 | 2 | 0 | 0 | 2 | 3 |
| 18 | U.D.Steno | 1 | 1 | 2 | 1 | 0 | 0 | 1 | 1 |
| 19 | L.D.Steno | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 20 | Record Asst. | 2 | 1 | 3 | 2 | 0 | 0 | 2 | 1 |
| 21 | Sharoof | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 22 | Office Attender | 7 | 5 | 12 | 7 | 0 | 0 | 7 | 5 |
| 23 | Table women | 6 | 0 | 6 | 6 | 0 | 0 | 6 | 0 |
| 24 | Table Boy | 2 | 0 | 2 | 1 | 0 | 0 | 1 | 1 |
| 25 | Streacher Bearer | 6 | 0 | 6 | 4 | 0 | 0 | 4 | 2 |
| 26 | F.W.W. | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 27 | Lift Attendant | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 28 | Mailes | 5 | 0 | 5 | 4 | 0 | 0 | 4 | 1 |
| 29 | Telephone Operator | 4 | 0 | 4 | 2 | 0 | 0 | 2 | 2 |
| 30 | Carpenters | 1 | 1 | 2 | 0 | 0 | 0 | 0 | 2 |
| 31 | Plumbers | 1 | 5 | 6 | 0 | 0 | 0 | 0 | 6 |
| 32 | Bio Statician | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 33 | House Keepers | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 34 | H.S.I. | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 35 | Warden | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 36 | Dietician | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 37 | Principal (SON) | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 38 | Principal (MPHW Trg. School) | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 39 | Nursing Supdt. Gr.I | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 40 | Nursing Supdt. Gr.II | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 41 | Nursing Tutor Gr.I | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 42 | Medical Physist | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 43 | Perfusionist | 0 | 2 | 2 | 0 | 1 | 0 | 1 | 1 |
| 44 | Physiotherapist | 1 | 9 | 10 | 1 | 0 | 0 | 1 | 9 |
| 45 | Head Nurse | 36 | 19 | 55 | 55 | 0 | 0 | 55 | 0 |
| 46 | Nursing Tutor Gr.II | 10 | 7 | 17 | 17 | 0 | 0 | 17 | 0 |
| 47 | PHN | 5 | 0 | 5 | 0 | 0 | 0 | 0 | 5 |
| 48 | Pharmacy Supervoiser | 1 | 1 | 2 | 0 | 0 | 0 | 0 | 2 |
| 49 | Pharmacist Gr.I | 1 | 1 | 2 | 2 | 0 | 0 | 2 | 0 |
| 50 | Pharmacist Gr.II | 10 | 10 | 20 | 11 | 3 | 0 | 14 | 6 |

(2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 51 | Electrician Gr.I | 1 | 1 | 2 | 1 | 0 | 0 | 1 | 1 |
| 52 | Electrician Gr.II | 2 | 5 | 7 | 1 | 0 | 0 | 1 | 6 |
| 53 | Sargant | 1 | 2 | 3 | 0 | 0 | 2 | 2 | 1 |
| 54 | MPHS(F)/Health Visitor | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 55 | A.N.M. + UFWC | 4 | 0 | 4 | 4 | 0 | 0 | 4 | 0 |
| 56 | Mechanic | 1 | 1 | 2 | 1 | 0 | 0 | 1 | 1 |
| 57 | M.S.W. Gr.I | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 58 | M.P.H. E.O. | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 59 | Sister Tutor | 2 | 0 | 2 | 2 | 0 | 0 | 2 | 0 |
| 60 | Staff Nurse | 138 | 200 | 338 | 150 | 188 | 0 | 338 | 0 |
| 61 | Cardiology Tech. | 6 | 9 | 15 | 1 | 0 | 0 | 1 | 14 |
| 62 | Radiographer | 13 | 10 | 23 | 23 | 0 | 0 | 23 | 0 |
| 63 | Dark Room Asst. | 3 | 10 | 13 | 3 | 0 | 0 | 3 | 10 |
| 64 | Dark Room Attd. | 3 | 10 | 13 | 3 | 0 | 0 | 3 | 10 |
| 65 | Senior Mould Tech. | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 66 | Junior Mould Tech. | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 67 | Dental Tech. | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 68 | Dental Hygineist | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 69 | Speech Therapist | 0 | 1 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 70 | C.T.Scan Technician | 0 | 5 | 5 | 0 | 0 | 0 | 0 | 5 |
| 71 | Dialysis Tech. | 0 | 4 | 4 | 0 | 0 | 0 | 0 | 4 |
| 72 | Theatre Asst. | 14 | 1 | 15 | 14 | 0 | 0 | 14 | 1 |
| 73 | Tailors | 5 | 4 | 9 | 4 | 0 | 0 | 4 | 5 |
| 74 | Audiologistg Gr.I | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 1 | 0 |
| 75 | M.R.O. | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 76 | Asst. M.R.O. | 0 | 1 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 77 | U.D.M.R.T. | 2 | 0 | 2 | 2 | 0 | 0 | 2 | 0 |
| 78 | Black Smith | 1 | 1 | 2 | 0 | 0 | 0 | 0 | 2 |
| 79 | M.N.O. | 63 | 57 | 120 | 54 | 0 | 0 | 54 | 66 |
| 80 | F.N.O. | 41 | 39 | 80 | 37 | 0 | 0 | 37 | 43 |
| 81 | Sweepers | 40 | 47 | 87 | 25 | 0 | 47 | 72 | 15 |
| 82 | Kamaties | 14 | 20 | 34 | 9 | 0 | 20 | 29 | 5 |
| 83 | Thoties | 59 | 20 | 79 | 30 | 0 | 0 | 30 | 49 |
| 84 | Barbers | 4 | 6 | 10 | 3 | 0 | 0 | 3 | 7 |
| 85 | Dhobies | 12 | 6 | 18 | 10 | 0 | 0 | 10 | 8 |
| 86 | Drivers | 5 | 3 | 8 | 5 | 0 | 0 | 5 | 3 |
| 87 | Cleaners | 1 | 1 | 2 | 0 | 0 | 1 | 1 | 1 |
| 88 | Watchman | 15 | 0 | 15 | 8 | 0 | 0 | 8 | 7 |
| 89 | Cooks | 22 | 0 | 22 | 2 | 0 | 0 | 2 | 20 |
| 90 | Water Men | 2 | 0 | 2 | 1 | 0 | 0 | 1 | 1 |
| 91 | Water Women | 1 | 0 | 1 | 1 | 0 | 0 | 1 | 0 |
| 92 | Lab Tech. Gr.II | 9 | 0 | 9 | 8 | 0 | 0 | 8 | 1 |
| 93 | Lab Attendent | 9 | 0 | 9 | 9 | 0 | 0 | 9 | 0 |
| | GRAND TOTAL: | 741 | 549 | 1290 | 639 | 205 | 71 | 915 | 375 |

P. SUDARSHAN REDDY
MINISTER FOR MEDICAL EDUCATION

ఉ. 9.20

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : అధ్యక్షా, ఈ ఎంజిఎం ఆసుపత్రి గురించి గత అసెంబ్లీలో కూడా చాలా సందర్భాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకరావడం జరిగింది. దీని మీద ముఖ్యమంత్రిగారు స్పందించారు. అప్పుడు సంబంధిత మంత్రిగా వున్న రోశయ్యగారు దీని మీద తీవ్రంగా స్పందించడం జరిగింది. ఎంజిఎం హాస్పిటల్‌ను విజిట్ చేసి వాటన్నింటి మీదా చర్యలు తీసుకుంటామని రోశయ్యగారు సభలో హామీ ఇచ్చారు. చాలా సంతోషం, వారు ఈ హాస్పిటల్‌కు రావడం జరిగింది. అక్కడున్న పరిస్థితులను చూసి సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీగారిని, కమిషనర్‌గారిని వారు మందలించడం జరిగింది. జీ.ఓ. ఇచ్చి దాన్ని వెయ్యి పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచారు. అయితే అక్కడ విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది, వైద్యం కూడా సరిగా అందడం లేదు. పరికరాలు కూడా లేవు, మెడిసిన్స్ లేవు. , ఉన్న పరికరాలను కూడా వాడుకోలేకపోతున్నాం . వారు రోజంతా రెవ్యూ పెట్టి చాలా శ్రద్ధ తీసుకోవడం జరిగింది, వారు బాగానే ప్రయత్నం చేశారు గానీ ఒక్కటి కూడా మంజూరు కాలేదు, నాకదే బాధ . తెలంగాణాలోనే అతి పెద్ద హాస్పిటల్ అది. నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ లకు వరంగల్ సెంట్రల్ ప్లేస్. మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు తన సమాధానంలో చాలా క్లియర్‌గా చెప్పారు, 21 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌కుగాను 9 మంది మాత్రమే వున్నారు, 12 ఖాళీగా వున్నాయని చెప్పారు. ఇది ఇప్పటి పరిస్థితి కాదు, గత 5 సంవత్సరాల నుంచే ఈ ఖాళీలు వుంటున్నాయి. రిపోర్టులో కూడా వారు చెప్పారు, 1290 పోస్టులుంటే 445 పోస్టులు వేకెంట్‌గా వున్నాయని క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. దీని వల్ల ఎంత నష్టపోయామో ఒకసారి ఆలోచించమని ఈ సందర్భంగా కోరుతున్నాను. మెడికల్ కాలేజీ అంటే అది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం వుండాలి . ఆ నిబంధనలకు అనుగుణంగా లేకపోతే విద్యార్థులకు, డాక్టర్లకు ఇబ్బంది వుంటుంది. నిబంధనల ప్రకారం లేదని కాలేజీలో వున్న యండి(రేడియాలజీ) మరియు డిప్లొమా(రేడియాలజీ) సీట్లను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా క్యాన్సిల్ చేసిందా లేదా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ఈ హాస్పిటల్‌ను పూర్తి స్థాయిలో పునరుద్ధరించడానికి మేరేమి ప్రయత్నం చేస్తున్నారో చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు హామీ ఇస్తారని కాదు, ఏమి చేస్తారో చెప్పండి. ఎవరైనా ఒళ్లు కాలిపోయి ఆసుపత్రికి వస్తే, కంపల్సరీగా బర్నింగ్స్ అయిన పేషంట్‌కు ఎ.సి. వుండాలి, కానీ హాస్పిటల్‌లో రెండు సంవత్సరాల నుంచి ఎ.సి. రిపేర్ చేయబడలేదు. అత్యవసరమైన చికిత్సకు సంబంధించిన వెంటిలేటర్స్ పని చేయడం లేదు. గుండె ఆపరేషన్స్ గతంలో ఇక్కడ జరిగాయి. రోశయ్యగారు ఒక సంవత్సరం ప్రయత్నం చేశారు. డాక్టర్స్‌ను ఒప్పించే ప్రయత్నం చేశారు. ఒక ఆరు నెలలు ఆపరేషన్స్ జరిగాయి. అయితే నాలుగున్నర సంవత్సరాలుగా గుండె ఆపరేషన్లు బంద్ అయిపోయాయి. స్పెషలిస్టులు లేరు, పరికరాలు లేవు. ఆపరేషన్ థియేటర్లు ఒక్కటి కూడా పని చేయడం లేదు. ఎంత ఘోరమైన పరిస్థితి వుందంటే, ఎవరైనా ప్రమాదాలకు గుర్తై ఆసుపత్రికి వస్తే, అక్కడ తప్పకుండా వుండాల్సిన న్యూరో సర్జన్ లేడు. నేరుగా హైదరాబాదుకో, లేక ప్రైవేటు ఆసుపత్రికో వెళ్లాలి. 104, 108 సర్వీసుల ద్వారా తీసుకొచ్చేవన్నీ యాక్సిడెంట్స్ కేసులే. ఆ సమయంలో కేసును చూడడానికి తప్పనిసరిగా న్యూరో సర్జన్ వుండాలి. న్యూరో సర్జరీకి సంబంధించి అసిస్టెంటు ప్రొఫెసర్ ఒక్కరే వున్నారు. స్పెషలిస్టులు ఎవ్వరూ లేరు.

యూజర్ ఛార్జెస్ గత ప్రభుత్వంలో వసూలు చేశారు . మేము వసూలు చేయమని మీరు చెప్పారు. మీరు వసూలు చేసినా చేయకపోయినా ఫర్వాలేదు, ఇబ్బంది లేదు గానీ దానికి తగ్గట్టుగా బడ్జెటు

కేటాయిస్తామని చెప్పారు. యూజర్ ఛార్జెస్ వసూలు చేయమని చెప్పి ఇప్పుడు విపరీతంగా వసూలు చేస్తున్నారు. సి.టి స్కాన్‌కు రూ. 500 లు వసూలు చేస్తున్నారు. ఒక బాటిల్(యూనిట్) బ్లడ్‌కు రూ. 300 లు వసూలు చేస్తున్న పరిస్థితి వుంది. హాస్పిటల్‌లో వున్న పేషంట్స్‌ను చూడడానికి వచ్చిన వారి దగ్గర నుంచి పాస్‌కు రూ. 10 లు చొప్పున వసూలు చేస్తున్నారు. నేను వసూలు చేయవద్దని చెప్పడం లేదు, ఆ డబ్బులను హాస్పిటల్ డెవలప్‌మెంటు కోసం ఖర్చు చేయండి. కానీ డెవలప్‌మెంటు కోసం మీరు ఎంతవరకు సహకరించారు, హాస్పిటల్ నిధులు ఎంతవరకు పెంచారో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. యూజర్ ఛార్జెస్ రద్దు చేసినపుడు పోయిన రెండు సంవత్సరాల క్రింద ఒక కోటి రూపాయలను ప్రభుత్వం ఇచ్చేది. ఇప్పుడు యూజర్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారని చెప్పి ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని రూ. 8లక్షలు చేశారు, అంటే దాదాపు రూ. 92 లక్షలు ప్రభుత్వం తగ్గించింది. ఇది వాస్తవమా, కాదా? బియస్సీ (నర్సింగ్) కాలేజీ బిల్డింగ్ పూర్తయి నాలుగైదు సంవత్సరాలైంది. గతంలో రోశయ్యగారు వచ్చినపుడు కూడా అడిగారు, ఈ బిల్డింగ్ ఎప్పుడో పూర్తయింది, ఎందుకు ప్రారంభం చేయలేదని అడిగారు. అది ఇంతవరకూ ప్రారంభం కాలేదు. గతంలో రోశయ్యగారు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ కూడా నెరవేరలేదు. ఎంజిఎం హాస్పిటల్‌లో మెడిసిన్స్ లేవు, పరికరాలు లేవు, పనిచేసే పరిస్థితి లేదు. దయచేసి దీన్ని పునరుద్ధరించమని అడుగుతున్నాను. టీచింగ్ స్టాఫ్ లేరు. ప్రొఫెసర్స్ లేరు. ఇవన్నీ ఎప్పటి వరకు చేస్తారు? నిధులు ఎప్పుడు కేటాయిస్తారు, దయచేసి చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, గత అసెంబ్లీలో మీరు కూడా వున్నారు. దీని మీద సమగ్రమైన చర్చ జరిగింది. నాకు తెలిసి గౌరవ రోశయ్యగారు ఎనలేని ప్రయత్నం కూడా చేశారు. అయితే మళ్లీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. మంత్రిగారు చాలా నిజాయితీతో ఇదిగో ఇన్ని ఖాళీలున్నాయని చెప్పారు. అది పేరుకే వెయ్యి పడకల ఆసుపత్రి . తెలంగాణా జిల్లాలన్నింటికీ ఇది గుండెకాయ లాంటి దవాఖానా . పైగా అది టీచింగ్ హాస్పిటల్ కూడా . టీచింగ్ హాస్పిటల్‌లో డాక్టర్స్ అందరూ కూడా హౌస్ సర్జన్‌గా చేయవలసిన అవసరం వుంది. అలాగే పి.జి. విద్యార్థులుంటారు. వారికి గనుక సక్రమమైన పద్ధతుల్లో అన్నింటిలో అనుభవం రావాలంటే ఎక్విప్‌మెంట్ లేకుండా , సౌకర్యాలు లేకుండా వాళ్లు నిజమైన గొప్ప డాక్టర్స్‌గా ఎదిగే ఆస్కారం వుంటుందా? గౌరవ మంత్రిగారిని సూటిగా ప్రశ్నించదలుచుకున్నాను. రోశయ్యగారికి చాలా అనుభవం వుంది. ప్రైవేటు మెడికల్ కాలేజీలకు అనుబంధంగా టీచింగ్ హాస్పిటల్స్ వుంటే వారి దగ్గర వున్న సౌకర్యాలెన్ని? మన దగ్గర వున్న సౌకర్యాలెన్ని? ఒకవేళ ఆ సౌకర్యాలు లేకపోతే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు ఆ కోర్సులను రద్దు చేసే ఆస్కారం వుంది కాబట్టి తాత్సారం చేయకుండా తక్షణమే దీన్ని పునరుద్ధరించాలని కోరుతున్నాను. 594 పోస్టులలో 225 పోస్టులు ఖాళీగా వున్నాయని మొదటి పేజీలో చెప్పారు. ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ దొరకడం లేదంటే ఒక అర్థం వుంది. కానీ బట్టలు ఉతికే దోబీలు కూడా వీరికి దొరకడం లేదా పెట్టుకోవడానికి? గడ్డాలు చేసే వారు కూడా దొరకడం లేదా వీరికి? కేవలం మాటలకే పరిమితం గాకుండా ఆ దవాఖానాను పునరుద్ధరించాలని, బాగు చేయాలనే నిజాయితీ, చిత్తశుద్ధి మీకున్నపుడే అది సాధ్యమవుతుంది. రాజీవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా కల్పించుకుని అవసరమైతే జీ.ఓ. లను సడలించి, జీతభత్యాలను పెంచి ఈ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని చెప్పారు. గౌరవ రోశయ్యగారికి బాగా తెలుసు . రిమ్స్ విషయంలో ఏదైతే జీ.ఓ. లను సడలించి జీతభత్యాలు ఎక్కువ ఇచ్చి ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ ను

రిక్రూట్ చేశారో, ఎంజిఎంలో కూడా అలాంటి పద్ధతినే అవలంబించి అవసరమైన ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ను రిక్రూట్ చేయడానికి ఆస్కారం వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. సారయ్య (వరంగల్-ఈస్ట్): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎంజిఎం హాస్పిటల్ ను వెయ్యి పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడమే గాకుండా అసరమైన సంబంధిత సిబ్బందిని మంజూరు చేశారు గౌరవ ముఖ్యమంత్రిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కాకతీయ మెడికల్ కాలేజీకి వచ్చిన సందర్భంలో వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు,గౌరవశాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులందరి కోరిక మేరకు గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో మాదిరిగా కేవలం జీ.ఓ లనే గాకుండా సిబ్బందిని, బడ్జెటును ఎలాట్ చేసిన ఘనత డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మళ్లీ నేను ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞప్తి చేయడం జరిగింది. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, రీజినల్ ఐ హాస్పిటల్, ఎంజిఎం వుంది గనుక అక్కడ వున్న వాటిని షిఫ్ట్ చేసి మొత్తం చేయాలనే ప్రతిపాదన పెట్టడం జరిగింది. అది కూడా తొందరగా చేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యల్ . రమణ (జగిత్యాల): అధ్యక్షా, గతంలో గౌరవ మంత్రి రోశయ్యగారు వరంగల్ పర్యటనకు వచ్చినపుడు హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలో జిల్లా శాసనసభ్యులను వేస్తామని హామీ ఇచ్చారు. ఆ కమిటీలో జిల్లా శాసనసభ్యులను వేస్తే హాస్పిటల్ పర్యవేక్షణకు అవకాశం వుంటుంది. నెలానెలా జరిగే సమావేశాలలో పాల్గొని పరిస్థితులను సమీక్షించడానికి అవకాశం వుంటుంది. కానీ ఇంతవరకు ఎమ్మెల్యేలను ఆ కమిటీలలో నియమించలేదు. కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లాకు సమీపంలో వున్న జిల్లా . వైద్యానికి, టెస్టులకు డబ్బులు ఖర్చు పెట్టుకోలేని ఆ ప్రాంతంలోని పేద ప్రజలంతా వరంగల్ లోని ఎంజిఎం మీదే ఆధారపడి వున్నారు. కాబట్టి కరీంనగర్ జిల్లాకు చెందిన రెండు, మూడు పార్టీలలో వుండే శాసనసభ్యులను కూడా ఎంజిఎం హాస్పిటల్ డెవలప్‌మెంటు కమిటీలో చేర్చాలని, ఈ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

కుమారి బి.చంద్రావతి (వైరా): Thank You Speaker Sir, మా నియోజకవర్గంలో దాదాపు ఆరు సంవత్సరాల క్రితం వైరా మండలంలో 30 పడకల ఆసుపత్రికి ఫౌండేషన్ స్టోన్ వేశారు.

మిస్టర్ స్పీకర్ : కేవలం ఎంజిఎం హాస్పిటల్‌కు సంబంధించి మాత్రమే మాట్లాడండి. లేకపోతే కూర్చోండి. మీరు చెబుతున్నట్లుగా మాట్లాడవలసివస్తే అన్ని హాస్పిటల్స్ వస్తాయి. More over, Minister is also different.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : సార్, వరంగల్‌లోని ఎంజిఎం హాస్పిటల్ చాలా పురాతనమైనది. దీన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక శాసనసభ్యులు శ్రీ బి. సారయ్యగారు - ఆరోజు ఆరోగ్యశాఖామంత్రిగా వున్న నేటి ఫైనాన్స్ మినిస్టర్‌గారు అక్కడికి వెళ్లినపుడు, ఇది చాలా పురాతనమైన హాస్పిటల్, కేవలం 690 పడకలు మాత్రమే వున్నాయి, దీన్ని వెయ్యి పడకల ఆసుపత్రిగా చేస్తే బాగుంటుందని రెప్రజెంటు చేసిన తర్వాత,

ముఖ్యమంత్రిగారు వరంగల్‌కు వెళ్లినపుడు దీన్ని వెయ్యి పడకల ఆసుపత్రి చేస్తామని చెప్పి 2005లో జీ.ఓ. ఇవ్వడం జరిగింది.
ఉ 9.30

దానిని వెయ్యి పడకలుగా చేస్తే బాగుంటుందని ఆ రోజున రిప్రజెంటేషన్ ఇవ్వగా ముఖ్యమంత్రి గారు వరంగల్‌లో థౌజండ్ బెడ్స్ చేస్తామని చెప్పి ఆగస్ట్, 2005లో జీవో ఇవ్వడం జరిగింది. దానికి మొత్తం 1290 మంది సిబ్బంది అవసరముండగా, ఇప్పటి వరకూ 915 మంది సిబ్బందిని రిక్రూట్ చేశాము, బ్యాలెన్స్ 375 మంది సిబ్బందిని రిక్రూట్ చెయ్యడానికి ప్రతిపాదనలు పంపుతున్నాము. దీనిని బట్టి కూడా కేవలం నిర్లక్ష్యం చేయకుండా, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు బడ్జెట్‌ను ప్రజలను ఆరోగ్య పరంగా కాపాడాలనే ఉద్దేశ్యముతో సంవత్సరానికి అక్కడి శాలరీస్‌ను కూడా ఎక్స్‌పాన్షన్ చేసే దానికి చేశారు. దానికి అక్కడ నాలుగు కోట్ల ఐదు వందల డెబ్బయి ఒక్క వేల రూపాయల బడ్జెట్ వుంది. అదే విధంగా అక్కడ మెడిసిన్స్ గానీ, ఇతర ఎక్విప్ మెంట్స్‌కు గానీ 231 కోట్ల రూపాయలు అవసరముండగా దానికి కూడా బడ్జెట్ ఇచ్చాము. కేవలం పెంచిన దానికి ప్రతి సంవత్సరమూ ఈ బడ్జెట్ ఇచ్చాము. గత ఐదేళ్లలో ఎక్విప్‌మెంట్ ఏది కావాలో అవన్నీ డాక్టర్ల సల హాల ప్రకారం ఐదు కోట్ల వరకూ ఎక్విప్‌మెంట్ పర్చేజ్ చేయడం జరిగింది. నర్సింగ్ కాలేజీకి కూడా అని సభ్యులు అన్నారు. 5 కోట్ల 70 లక్షల రూపాయలు నర్సింగ్ కాలేజీకి కూడా ఇవ్వడం జరిగింది. కొన్ని ఎక్విప్‌మెంట్స్ ఫంక్ష నింగ్ లేవని దయాకరరావు గారు అన్నారు. బర్నింగ్ వాళ్లకు వార్డులు లేవని అన్నారు. బర్నింగ్ వాళ్లకు 12వ వార్డు వుంది. ఆ వార్డులో ఏసి లేకుంటే తప్పనిసరిగా ఈ రోజు మా ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డి గారు ఎక్కడైతే చిన్న చిన్న ప్రాబ్లమ్స్ వున్నాయో అవన్నీ కలెక్టర్స్‌కు 15 రోజుల క్రితం ఒక లెటర్ ఇవ్వడం జరిగింది. సంబంధిత డాక్టర్లతో మాట్లాడిన తరువాత అక్కడ ఏవైతే మనకు ఇబ్బందులు వున్నాయో, పేషెంట్స్‌కు ఇబ్బందిక రమైన విషయాలు ఏవున్నాయో అవి పర్చేజ్ చేయడానికి ఇండెంట్ చేసి, అనుమతించామని చెప్పడం జరిగింది. ఏసి లేదని దయాకర రావు గారు అన్నారు. అటువంటివి ఏవైతే వున్నాయో తప్పనిసరిగా సంబంధిత కలెక్టరు గారి నుండి ప్రతిపాదనలు వచ్చిన తరువాత అవన్నీ ఎరక్షన్ చేయిస్తామని చెబుతున్నాము. ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గించామని అంటున్నారు. బడ్జెట్ ఏమీ తగ్గించలేదు. వరంగల్ హాస్పిటల్‌లో డాక్టర్స్‌ను, కరీంనగర్, వరంగల్ గానీ, ఖమ్మం గానీ ఆ డిస్ట్రిక్ట్‌లలో కొందరు వస్తారు. వాళ్లను దృష్టిలో పెట్టుకొని మొన్ననే మేము ఒక ప్రతిపాదన పంపడం జరిగింది. ఆరోగ్య శ్రీ కూడా వరంగల్‌లో ఎట్టి పరిస్థితులలోను ఆ డిస్ట్రిక్ట్‌లకు సంబంధించి కేవలం 30 శాతం అక్కడే చెయ్యాలని చెప్పడం జరిగింది. దానికి కావలసిన ఎక్విప్‌మెంట్స్ కూడా మేము అక్కడ ఇవ్వడానికి ముందుకు వస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరు గారు కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి ః అధ్యక్షా, ఇంకొకటి. ఇక్కడ ఒక ప్రాబ్లం వస్తుంది చాలా సంవత్సరాల నుండి. మనకు టీచింగ్ డాక్టర్స్ కావాలి. గత ప్రభుత్వంలో పిజి సీట్లు ఎక్కువ చేయక, పిజి కోర్సు చేసిన వాళ్లు లేక మనకు ఇబ్బంది అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం మొన్ననే 391 పోస్టులకు కూడా సెంట్రల్ గవర్నమెంటుకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ రోజు మనం యంబిబియస్ డాక్టర్స్ కాకుండా మనం ఎవరి దగ్గరకు పోయినా స్పెషలైజేషన్ చేసిన డాక్టర్స్ దగ్గరకు పోతున్నాము. దానిని దృష్టిలో పెట్టుకొని ఎవ రైనా ప్రైవేటు కాలేజీ వాళ్లు అడిగినన్ని, పిజి సీట్లు ఇస్తున్నాము. ఎందుకంటే ఇదే ప్రాబ్లం వస్తుంది. డాక్టర్స్ లేని

కొరతను దృష్టిలో పెట్టుకొని ఆ పిజి సీట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా తప్పనిసరిగా ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం మేము ఈ ఆరోగ్య శ్రీ గాని, 100 బెడ్ హాస్పిటల్స్ గానీ, థౌజండ్ బెడ్ హాస్పిటల్స్ గాని తప్పనిసరిగా వచ్చిన వాళ్లకు అన్ని సౌకర్యాలు చేసి అంతా ట్రీట్‌మెంట్ చేసి పంపిస్తున్నామని చెబుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు : దయచేసి స్పెసిఫిక్‌గా నాకు జవాబు చెప్పండి. ఇప్పుడు ప్రభుత్వం యూజర్ ఛార్జీలు రద్దు చేసిన తరువాత 2004-07లో కోట్ల రూపాయలు యంజియంకు నిధులిచ్చారు కానీ ఇప్పుడు 30 లక్షలకు కుదించారు. ఇది వాస్తవమా, కాదా? రెండవదేమంటే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం యంజియం హాస్పిటల్‌లో యంఆర్ఐ లేనందున యండి., రేడియాలజీ మరియు డిప్లమో రేడియాలజీ సీట్లను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేశాయో వాటిమీద ఏమైనా చర్యలు తీసుకుంటారా అనేది ఒకటి.

మిస్టర్ స్పీకర్ : ఓ.కె. దటీజ్ ఎనఫ్.

శ్రీ ఇ. దయాకర రావు : గత సంవత్సరం సర్జికల్స్‌కు ప్రభుత్వం ద్వారా 80 లక్షల వరకూ నిధులు మంజూరయ్యాయి. పోయిన సంవత్సరం 80 లక్షల నుండి 8 లక్షలకు కుదించారు. దయచేసి నేను కొన్ని మాత్రమే ప్రశ్నలు అడుగుతున్నాను. దీనిలో ఏమీ విమర్శ లేదు. యంజియం ల్యాబ్‌లో ఎలాంటి కెమికల్స్ ప్రభుత్వం సరఫరా చేయడం లేదు. రోగులు ఎట్లా పరీక్ష చేయించుకోవాలనేది నేను అడుగుతున్నాను. 30 లక్షలు పెట్టి తల్లీ పిల్లల కోసం సెంటర్‌ను నియమించారు. దానిలో డాక్టర్స్ లేరు, ఎందుకు ప్రారంభించలేకపోతు న్నారు? హాస్పిటల్స్‌లో పెద్ద పెద్ద వైద్య పరికరాలు రిపేరు చేయకుండా చాలా మటుకు వృథాగా పడివున్నాయి. చాలా సందర్భాలలో చెప్పాము. వాటికి ఇంతవరకూ రిపేర్స్ లేవు. ఒక్కటే స్పీకరు గారూ. RISCలో 7 వెంటిలే టర్స్ వున్నాయి. వెంటిలేటర్స్ ఎంత ఇంపార్టెంటో మీకు తెలుసు. పాయిజన్ తీసుకొని వస్తే ఇమ్మిడియట్‌గా వెంటిలేటర్ పెట్టాలి. యంజియంకు విపరీతంగా పేదవాళ్లు వస్తారు. ఆత్మహత్యలు కూడా ఎక్కువ అయ్యాయి. ఆ వెంటిలేటర్స్ ఏడింటికి రెండు పనిచేస్తున్నాయి. నేను ఎన్నిసార్లో చెప్పాను.

నేను రోశయ్య గారికి కూడా గతంలో చెప్పాను. పర్మినెంట్ సూపరింటెండెంట్‌ను వేయండి. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌ను, ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్‌ను వేయకండి అంటే 4,5 సంవత్సరాల నుండీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్, ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ ఉన్నారు. అలా కాకుండా పర్మినెంట్ వాళ్లను వేస్తారా? ఇంకొకటి 7 లక్షలు పెట్టి కొన్న డయాలసిస్ మిషన్ డాక్టర్ లేక ఎన్నో సంవత్సరాల నుండి వృథాగా పడివున్నది. డాక్టర్స్‌ను ఏమైనా పోస్టు చేస్తారా?
ఉ.9.40

ఎనభై రెండు లక్షల యాపాయలు ఖర్చుచేసి ఎయిడ్స్ రోగులకోసం తెచ్చిన మెషీన్స్ డాక్టర్లు లేకపోవడంవలన నిరుపయోగంగా పడి ఉండడం వాస్తవమా, కాదా? అలాగే క్యాన్సర్ యూనిట్‌లో కోబాల్ట్ మెషీన్ కోసం రూ.37 లక్షలు మంజూరైనా దానిని ఇంకా ఎందుకు కొనలేదు? అట్లాగే ఈఎన్‌టీ విభాగంలో మెషీన్స్ ఉన్నా డాక్టర్లు లేకపోవడంవలన, అలాగే కార్డియాలజిస్టు లేకపోవడం వలన రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమా, కాదా? రోశయ్యగారు నాలుగు సంవత్సరాల క్రితం ఎంఆర్ఐ మిషన్ మంజూరు చేస్తానని బాధ్యత తీసుకున్నా ఇంతవరకు నెరవేర్చకపోవడం వాస్తవం కాదా? ఇప్పటికైనా దీనిని తెప్పించే ఆలోచన ఉందా?

అలాగే ఆర్థోపెడిక్ విభాగానికి సంబంధించిన మిషనరీ మొత్తం పాతవయ్యాయి. వాటికి మరమ్మత్తులు చేయడం గానీ, కొత్తవాటిని కొనుగోలు చేయడం కానీ చేస్తారా, లేదా?

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మంత్రిగారు కొత్తగా వచ్చారు. అక్కడున్న సమస్యల గురించి మొన్ననే చర్చించాం. మంత్రిగారికి చేయాలని తపన ఉంది కానీ ఏమీ చేయలేకపోతున్నారు. ఎంజిఎం ఆసుపత్రికి సంబంధించి స్థానిక శాసనసభ్యులు మరియు పక్కనున్న జిల్లాల శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు యాభై, అరవై వేల జీతానికి ఎవరూ రావడంలేదు, అందుకే ఖాళీల సంఖ్య పెరిగిపోతున్నది. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు రిమ్స్‌కు అనుసరించిన పద్ధతిలో వారి వేతనాలను పెంచితే కానీ సమస్య తీరదని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు వెంటిలేటర్ల గురించి చెప్పారు. అట్లాగే కొన్ని ఇతర పరికరాలు, మెషినరీ గురించి చెప్పారు. పనిచేయనివాటికి మరమ్మతులు చేయించడానికి, అవసరమైతే కొత్తవి కొనడానికి తగిన చర్యలు తీసుకుంటాం. అలాగే యూజర్ ఛార్జీల గురించి సభ్యులు ప్రస్తావించారు. యూజర్ ఛార్జీలు గత సంవత్సరం వసూలు చేశాం కానీ, ఈ సంవత్సరం వసూలు చేయలేదు. అందువలన దానికి బదులుగా ఒక కోటి రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి చోటా ఆసుపత్రుల్లో పలు రకాల సమస్యలు వస్తున్నాయి. అందుకే హాస్పిటల్స్ నిర్వహణ మెరుగుపరచడం గురించి ముఖ్యమంత్రిగారితో చర్చించడం జరుగుతోంది. మేనేజ్‌మెంట్‌ను కూడా పెట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉంది. అంతేకాకుండా ఎంబీబీఎస్ చేసిన బుద్ధ ప్రసాద్ అనే ఐఏఎస్ అధికారిని వంద పడకల ఆసుపత్రులకు సంబంధించి ప్రత్యేకాధికారిగా నియమించాం. వారు సమస్యలను తెలుసుకొని తగిన ప్రతిపాదనలు పంపిస్తే తప్పనిసరిగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం. మిత్రులు రాజేందర్‌గారు చెప్పినట్లు సంబంధిత శాసనసభ్యులతో అవసరమైతే సమావేశం పెట్టడానికి ప్రయత్నిస్తాం.

MR. SPEAKER: You have a Meeting with all the Legislators connected.

Question No. 94 (183) is postponed at the request of the Member.

Finance Minister has to leave for Council. We can now take up Question No.97(521).

ప్రయివేటు బ్యాంకులలో ప్రభుత్వ నిధుల డిపాజిట్

97

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
2వ సమావేశం

ప్రశ్న నెం. 521 (97)

సర్వశ్రీ
పి.అశోక్ గజపతి రాజు,
ఎం.వెంకటేశ్వరరావు,
ఎర్రబెల్లి దయాకరరావు,
అంబటి బ్రాహ్మణయ్య,
పల్లె రఘునాధ రెడ్డి,
ఎస్.సోము,
పి.సాయిరాజ్,
బి.శేషారావు,
ఎ.వెంకట ప్రవీణ్‌కుమార్ రెడ్డి,
కె.ఇ.కృష్ణ మూర్తి,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

ఎ) ప్రభుత్వ శాఖలు, ప్రభుపత్వ రంగ సంస్థలు తమ అకౌంట్లను ప్రయివేటు బ్యాంకులలో తెరచి, ప్రభుత్వ సొమ్మును వారి వద్ద డిపాజిట్ చేసేందుకు ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ప్రయివేటు బ్యాంకులో డిపాజిట్ చేసిన ప్రభుత్వ నిధుల శాఖల వారీ వివరాలేమిటి; డిపాజిట్ చేసిన ప్రభుత్వ నిధుల మొత్తమెంత?

సి) ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ప్రతిపాదిత పథకాలో ప్రయివేటు బ్యాంకుల కేటాయింపు వాటా ఎంత?

ఆర్థిక శాఖ మంత్రి (డా. కె. రోశయ్య):

సమాధానం

ఎ) సాధారణంగా, అన్ని ప్రభుత్వ శాఖలు/సంస్థలు/ఏజెన్సీలు, తదితర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్లు లేదా అన్ని కార్పొరేషన్లు తమ నిధులను ట్రెజరీ లేదా పి.డి. అకౌంటులో ఉంచుతాయి. అయితే, బ్యాంకు అకౌంట్లను నిర్వహించడానికి ప్రభుత్వ శాఖలు/ఇన్‌స్టిట్యూషన్లను ప్రభుత్వం నిర్ధిష్టంగా అనుమతించిన చోట, తమ నిధులను ప్రభుత్వం నోటిఫై చేసిన బ్యాంకులలో భద్రపరచుకోవచ్చును. ప్రభుత్వ శాఖలు నిధులను భద్రపరచుకోవడం కోసం ప్రభుత్వ, ప్రయివేటు, సహకార రంగాలో ప్రభుత్వం ఇంతవరకు 44 బ్యాంకులను నోటిఫై చేసింది. వాటిలో 15 ప్రయివేటు రంగ బ్యాంకులు చేరి వున్నాయి.

బి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) వర్తమాన సంవత్సరానికి, రాష్ట్ర రుణ ప్రణాళికలో ప్రయివేటు రంగ బ్యాంకుల వాటా సుమారు అయిదు శాతం (5%) గా వుంది.

(పై సమాధానం గౌరవనీయులైన ఆర్థిక, చిన్నతరహా పొదుపు పథకాలు, లాటరీల శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

**ఆర్థిక (ఐఎఫ్) శాఖ, యు.ఓ.నోటు నెం. 521/ఆర్థిక/ఐఎఫ్/2009, తేది : 1-8-2009.**

**శాసనసభ ప్రశ్న నెం. 521 లోని `బి' అనుబంధప్రశ్నకు సంబంధించి వివరాలు 31-3-2009 నాటికి నోటిఫై చేసిన ప్రయివేటు బ్యాంకులలో శాఖ వారీ, బ్యాంకు వారీగా ఇచ్చిన డిపాజిట్ల వివరాలు**

| వరుస సంఖ్య | శాఖ పేరు | బ్యాంకు పేరు | మొత్తం రూ. లక్షలలో |
|---|---|---|---|
| 1. | ఎ.పి. స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషను | ఐ.ఎన్.జి. వైశ్యా బ్యాంకు లిమిటెడు | 66.33 |
| 2. | ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ | ఐ.ఎన్.జి. వైశ్యా బ్యాంకు లిమిటెడు | 102.25 |
| 3. | ఆంధ్రప్రదేశ్ జెన్‌కో | ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడు | 1000.45 |
| 4. | ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య, గృహనిర్మాణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ | 1. ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్<br>2. ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 50.32<br>787.50 |
| 5. | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడు | ఐఎన్‌జి వైశ్యా బ్యాంకు లిమిటెడ్ | 1936.25 |
| 6. | ఆంధ్రప్రదేశ్ మాంస పరిశ్రమాభివృద్ధి సంస్థ లిమిటెడు | ఐఎన్‌జి వైశ్యా బ్యాంకు లిమిటెడ్ | 89.53 |
| 7. | ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీరు | ఐఎన్‌జి వైశ్యా బ్యాంకు లిమిటెడ్ | 279.36 |
| 8. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ | ఐఎన్‌జి వైశ్యా బ్యాంకు లిమిటెడు | 47.41 |
| 9. | ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలి | ఐఎన్‌జి వైశ్యా బ్యాంకు లిమిటెడ్ | 150.00 |
| 10. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ | ఐఎన్‌జి వైశ్యా బ్యాంకు లిమిటెడు | 197.09 |

| వరుస సంఖ్య | శాఖ పేరు | బ్యాంకు పేరు | మొత్తం రూ. లక్షలలో |
|---|---|---|---|
| 11. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషను | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 403.10 |
| 12. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 19.20 |
| 13. | ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ | (1) ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్<br>(2) ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ | 6.58<br>1.15 |
| 14. | ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో | ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ | 271.65 |
| 15. | ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 1044.00 |
| 16. | ఆంధ్రప్రదేశ్ బేవరేజీల సంస్థ | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 130.60 |
| 17. | ఆంధ్రప్రదేశ్ సాగునీటి అభివృద్ధి సంస్థ | ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ | 111.00 |
| 18. | వెనుకబడిన తరగతుల సంక్షేమ సంస్థ | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 229.66 |
| 19. | ఇంటర్మీడియేట్ విద్యామండలి | ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ | 160.93 |
| 20. | డి.ఆర్.డి.ఏ. | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 48.88 |
| 21. | ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 113.39 |
| 22. | హైదరాబాదు మహానగర నీటిసరఫరా, మురుగునీటి పారుదల మండలి | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 51.89 |
| 23. | ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడు | 1. ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడు<br>2. ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 54.92<br>2.06 |

| వరుస సంఖ్య | శాఖ పేరు | బ్యాంకు పేరు | మొత్తం రూ. లక్షలలో |
|---|---|---|---|
| 24. | ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సంస్థ లిమిటెడు | ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ | 109.26 |
| | | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 2.06 |
| 25. | సివిల్ జడ్జీలు (కోర్టులు) | డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు | 75.09 |
| | | ఐఎన్‌జి వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | 11516.18 |
| 26. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ | కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్ | 0.86 |
| | | డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు లిమిటెడ్ | 0.08 |
| | | ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడు | 18.21 |
| 27. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం | ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ | 4802.23 |
| 28. | ఇతర శాఖలు | డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ లిమిటెడ్ | 0.73 |
| | | ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్ | 2.29 |
| | | తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు లిమిటెడు | 0.33 |
| | | ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ | 344.47 |
| | మొత్తం | అంటే రూ.242.31 కోట్లు | 24230.83 |
| అన్ని బ్యాంకులో మొత్తం నిధుల శాతం (రూ. 13,145.57 కోట్లు) | | | 1.84 శాతం |

శ్రీ కె.రోశయ్య,
ఆర్థిక శాఖ మంత్రి.

MR. SPEAKER: Hereafter only single supplementaries.

SRI P. ASHOK GAJAPATHI RAJU(Vijanagaram): Is it not a fact that the Government has issued G.O.Ms.No. 124 dated 23.04.2009 governing these issues? According to it, periodical review is a must. What is the periodicity that the review will take place?

Have you identified any weak and vulnerable Banks?

You have spoken about non-performing assets. Will the non-performing assets be considered in those reviews? What are the guidelines for that? Out of 15 private banks listed, according to your statement here, you have deposited money in six Banks. Does it mean that all the other Banks are ineligible?

In reply you have said that 5 per cent approximately these Institutions are partaking in the State Credit Plan this year. What is the participation in the previous two years?

డా. కె.రోశయ్య : అధ్యక్షా, మొత్తం ప్రైవేట్ బ్యాంకులు 2002 నాటకి పదహారు ఉన్నాయి. Number of private Banks closed or merged between 2002 to 2008, Global Trust Bank and Bharat Oversees Bank were closed or merged. అందువలన ఈ రెండింటినీ తీసివేయడం జరిగింది. దానితో పద్నాలుగు బ్యాంకులు అయినాయి. వీటికి తోడుగా జీఓ ఎంఎస్ నం .24, తేది.23.4.2009లో కర్ణాటక బ్యాంక్ ఈ లిస్ట్‌లో కలపడానికి అనుమతించడమైంది. దానితో మొత్తం 15 బ్యాంకులు ఉన్నాయి. Kotak Mahindra and S Bank have approached the Government for notification in the approved list of Banks.

(INTERRUPTIONS)

MR. SPEAKER: He does not want that information.

శ్రీ పి. అశోక గజపతిరాజు : నేను అడిగినది ఒకటైతే వారు మరొకటి చెబుతున్నారు. సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. వారు చెబుతున్న సమాచారం జీవోలో ఉంది.

డా. కె.రోశయ్య : అధ్యక్షా, వారు అడగనిది చెప్పడమంటే సమయం వృథా చేయడం కాదు. మీకు సబ్మిట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: This is unfair.

MR. SPEAKER: You said that the other Banks' information is not necessary.

SRI P. ASHOK GAJAPATHI RAJU: You have followed what I have asked for. Under the GO, 15 Private Banks have been listed, out of which in 6 Banks they have made deposits. Are the other remaining Banks mentioned in the GO ineligible or are they qualified Banks? You have talked about weak and vulnerable Banks and also about Non-performing assets.

సభా సమయాన్ని వృథా చేయమని నేను కోరడంలేదు. మీరు వృథా చేస్తున్నారని బాధపడుతున్నాను.

ఉ.9.50

డా.కె.రోశయ్య :అధ్యక్షా, వారు గతంలో ఏవైతే ఆదేశాలిచ్చారో, ప్రస్తుతం కూడా ఆ ఆదేశాలే అమలులో ఉన్నాయి. అయితే జాబితాలో ఉన్న బ్యాంకుసలన్నింటికీ మీరు దామాషా పద్ధతిలో ఎవరైనా అకౌంట్ తెరిస్తే అన్ని బ్యాంకులలో డిపాజిట్ చేయమని ప్రభుత్వం ఆదేశాలివ్వలేదు. ప్రభుత్వంనుంచి విడుదలచేసిన నిధులను సాధ్యమైనంతవరకు ట్రెజరీలో లేకపోతే ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలలో డిపాజిట్ చేయమని కోరతాం. కానీ, కొన్ని సందర్భాలలో ప్రభుత్వం నోటిఫై చేసిన జాబితాలో ఉన్న బ్యాంకులలో కింది స్థాయి అధికారులు వారి వారి ఇష్టాఇష్టాల ప్రకారం కొన్ని చోట్ల, కొన్ని చోట్ల జిల్లా కలెక్టర్ల ఆదేశాలమేరకు బ్యాంకులలో డిపాజిట్ చేస్తుంటారు. నాకు తెలిసినంతవరకు జిల్లా కలెక్టర్ల ఆదేశాలమేరకు మాత్రమే ఎక్కువగా డిపాజిట్ చేస్తుంటారు. అలా డిపాజిట్ చేసిన బ్యాంకులకు మాత్రమే అర్హత ఉందని, మిగిలిన బ్యాంకులు డిస్‌క్వాలిఫై అయ్యాయని కాదు. వారి వారి ఇండివిడ్యువల్ ప్రిఫరెన్స్‌నుబట్టి, జిల్లాల్లో వారి వారి కార్యకలాపాలనుబట్టి డిపాజిట్ చేస్తుంటారు. At the district level, a Committee comprising the Collector, Project Director of District Rural Development Agency and Lead Bank Manager will assess the performance of the participating bank branches in Government schemes. The District Level Committee shall identify the eligible branches of the banks notified by the Finance Department depending upon their performance in the Annual Action Plan. సాధారణంగా జిల్లా స్థాయిలో కమిటీ గానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారంగానీ ప్రభుత్వ కార్యక్రమాలలో ఆయా బ్యాంకుల పార్టిసిపేషన్ ఉన్నదా, లేదా అదే దానిని ప్రధాన క్రైటీరియాగా చూస్తారు. ఆ జిల్లాలో ఉన్న నిధులను ఏ బ్యాంకులో డిపాజిట్ చేయాలనే విషయంలో నిబంధనల ప్రకారం, డిస్ట్రిక్ట్ లెవల్‌లో ఉన్న కమిటీలో వారు నిర్ణయం చేస్తారు. వారి సూచనల ప్రకారం డిపాజిట్ చేయడం జరుగుతుంది.

SRI P.ASHOK GAJPATHI RAJU: In an answer to 'c', the share of allocation of private banks in Government Sponsored Schemes in Andhra Pradesh, he has answered that the share of private banks is about 5% in the State Credit Plan for the current year. I had asked the details as to the participation for the last two years. అది మంత్రిగారు సమాధానంలో చెప్పలేదు. అది అయిదు శాతమా, నాలుగు శాతమా లేక పది శాతమా?

DR.K.ROSAIAH : It was 3 percent earlier. ఇపుడు అయిదు శాతానికి పెంచాం .

## భూదాన్ భూముల ఆక్రమణ

ప్రశ్న నెం.95 (88)

Sri P.Shanker Rao (Secundarabad-Contonment)- Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that the Government has constituted the Bhoodan Yagna Board in the year 1965 to monitor the lands acquired for distribution to the landless poor; and

b) whether it is a fat that the land value of said lands has increased abnormally after Greater Hyderabad notification;

c) whether it is also a fact that some of the land grabbers have encroached those lands, converted into plots and selling them at higher rates to the innocent people; and

d) if so, the action taken by the Government in this regard?

**MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):**

a) Yes Sir, Andhra Pradesh Bhoodan Yagna Board was constituted in the year 1965.
b) The value of the lands might have gone up depending upon market forces. But in case of Bhoodan lands, there is a condition of non-alienability and hence the market speculations do not cause abnormal effect on Bhoodan lands which cannot be alienated like private lands.
c) Some cases of land encroachments and sales have come to the notice of Bhoodan Yagna Board and the District Collectors concerned.
d) Writ petitions have been filed in the Hon'ble High Court against the land grabbers and the cases are pending disposal before the Hon'ble High Court.
   Government is taking necessary action to protect the Bhoodan lands.

డా.పి.శంకరరావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం స్పష్టంగా లేదు, కన్విన్సింగ్ గా కూడా లేదు. భూదాన్ బోర్డు భూమి ఏ ఏ జిల్లాలో ఎన్ని ఎకరాలు ఉంది? అదే విధంగా బోర్డు ఆధీనంలో ఎంత భూమి ఉంది? ఇప్పటివరకు ఎంత భూమిని పంచారు? ఎంత భూమి ఆక్రమణదారుల ఆధీనంలో ఉంది? How many cases are filed in the courts? రిట్ పిటీషన్ అనే దానికి అర్థం లేదు. రిట్ పిటీషన్ అనే పదం చెబుతున్నారు. Which are those organizations and persons against whom the cases are filed? It is a fact that in the year 2004, Mr.Raghava Rao, Mr.Rajender Reddy and Mr.Suryanarayana executed an MOU wherein he has allotted Ac.60 of land of Bhoodan Yagna Board situated in Sy.No.17/2, Pitlipuram, Hayatnagar Mandal, Ranga Reddy District. And the amount was only Rs.50 lakhs. Under various benami names, an extent of Ac.5 of land was allotted to each person. The Engineering College with the name of SLE Engineering and Technology and a Pharmacy College and MCA College were allotted on benami names. I have papers with me. నేను కొన్ని స్పెసిఫిక్ కేసులు మీ దృష్టికి తీసుకొస్తాను. వీటికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. వీటిమీద ప్రభుత్వం కోర్టులో కేసులు ఫైల్ చేసిందా, లేదా అనే దానికి సమాధానం మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. It is a fact that in the year 2004 he also made layouts on the benami lands in Sy.No. 215,216,217situated at Taramati Village, Hayatnagar Mandal, Rangareddy Disrict in an extent of Ac.30 of land and sold out about 622 plots to various people. And in Vattinagulapalli Village, Rajendranagar Mandal, Rangareddy District in Sy.No.186,187,188,189 an extent of land measuring Ac.29.26 guntas was allotted to 60 members.

అది ఎక్కడ స్థాపించారు? This is not the commercial organization. పేద ప్రజలకు ఇవ్వాల్సిన భూమి అది. భూమి లేని నిరుపేదలకు ఇవ్వాలి. అందుకోసం ఏర్పాటు చేసిన భూదాన్ బోర్డు భూమిని కమర్షియల్‌గా అమ్ముకోడానికి వీలుండదు. అది ఏ విధంగా, ఎవరు చేశారు? Mr.Rajender Reddy has taken an amount of Rs.1 lakh per each plot. అదే విధంగా in Sy.Nos.215 to 224, an extent of Ac.100 of land at Papayyaguda Village, Kuntloor Gram Panchayat, Hayatnagar Mandal was offered for sale and he has also taken an advance from various persons. అవన్నీ టోటల్‌గా ఎక్కడెక్కడ ఉన్నాయనే విషయంలో నావద్ద డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంది. అది

మీకు ఇపుడే సబ్మిట్ చేస్తాను. ఈ అక్రమాలటజీ విచారించడానికి సభా సంఘాన్ని కానీ లేదంటే మంత్రుల సంఘాన్ని నియమించి న్యాయవిచారణ చేపించాలి. పేద ప్రజల గురించి భూదాన్ యజ్ఞ బోర్డుకు దాతలు సుమారు 2.5 లక్షల ఎకరాల భూమిని విరాళంగా అందజేయడం జరిగింది. అటువంటి భూమిని వాణిజ్య అవసరాలకు కేటాయిస్తూ, కొంతమంది ఆ భూమిని ఆక్రమిస్తున్నారు. కొందరు ఆక్రమణదారులు బోర్డులోని కొందరు సభ్యులతో కుమ్మక్కయి వందల ఎకరాల భూమిని అమ్ముకుంటున్నారు. ఆచార్య వినోబా భావేకు చెడ్డపేరు తెచ్చే విధంగా ప్రవర్తించిన వారిమీద ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి, శ్రీ ఎం. కిషన్‌రెడ్డి మాట్లాడడానికి అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.SPEAKER: Please sit down. It is not your question. అది మీ ప్రశ్న కాదు.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, భూదాన్ బోర్డు ద్వారా సేకరించిన భూమి 1,95,509.67 ఎకరాలు. ఇప్పటిదాకా బోర్డు పంచిన భూమి 1,10,089.34 ఎకరాలు . అందులో ఎస్సీలకు 54,400.91 ఎకరాలు, ఎస్టీలకు 31,284.68 ఎకరాలు, బీసీలకు, ఇతరులకు కేటాయించినది 24,383.75 ఎకరాలు. లబ్ధిదారుల్లో ఎస్సీలు 20,335 మంది, ఎస్టీలు 12,986, బీసీలు, ఇతరులు 10,653 మంది. భూదాన్ బోర్డు భూముల్లో వ్యవసాయానికి యోగ్యం కాని భూమి, ఇతర విధాల ఉన్న భూమి ఇప్పటికి 77,041 ఎకరాలు. ప్రస్తుతం బోర్డు ఆధీనంలో ఉన్న భూమి 8,398.82 ఎకరాలు.

ఉ.10.00

ఇవి గాక వివిధ జిల్లాల్లో సేకరించిన భూమి వివరాలన్నీ ఉన్నాయి. జిల్లాల వారీగా చదవమంటే చదువుతాను. సభ్యులకు పంపించమంటే తరువాత వివరంగా పంపిస్తాను. ఈ యాక్టు 1965లో వచ్చిన యాక్టు. ఇందులో భూదాన్ యజ్ఞ బోర్డుకి దాఖలు పరచిన భూమి, ఇతరులకు అమ్మే దానికి చట్టంలో అనుమతి లేదు. పిఓటి యాక్టు మాదిరే ఇది కూడా alienable rights అనేవి ఎవరికీ దాఖలుపడవు. లబ్ధిదారులకు ఇచ్చిన భూమి కూడా వారు అమ్ముకోవడానికి వీలు పడదు. అందుచేత ఎక్కడన్నా, ఎవరన్నా భూములు అమ్ముకున్నా అది చట్టం ప్రకారం null and void అవుతుంది. అలాగే ఇతరులు ఆక్రమించి వారు చట్టానికి వ్యతిరేకంగా అమ్మివేసినా ఆ భూమి ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం కూడా లేదు. పదే, పదే ఈ చట్టం గురించి చెబుతూనే ఉన్నాం. దీంట్లో ఎవరు ఎలాంటి భూములు అమ్మినా కొనవద్దని చెబుతూనే ఉన్నాం. పైగా అన్ని విధాలా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాం. స్పెసిఫిక్‌గా కొన్ని కేసులు మెంబరు నా దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కేసుకు సంబంధించిన సమాచారం మీ ద్వారా నాకు పంపించమనండి. దానికి సంబంధించి అధికారులతో దర్యాప్తు చేయిస్తాం. స్టెప్స్ తీసుకుంటాం. లీగల్‌గా ప్రొటెక్ట్ చేసే అన్ని ప్రయత్నాలూ చేస్తాం.

మిస్టర్ స్పీకర్ : శంకర్‌రావు గారూ, మీ దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ మంత్రిగారికి పంపిస్తే అది చట్టం ప్రకారం యాక్షన్ తీసుకుంటామంటున్నారు.

శ్రీ కేశవ్ (మైకు లేకుండా) : సార్ మెంబరు కమిటీ వేయమని అడిగారు.

MR.SPEAKER: Please, please, don't interfere in everything. It is not your question.

శ్రీ పి.కేశవ్(ఉరవకొండ): సార్, రిక్వెస్ట్ కూడా చేయకూడదా? It is the House property, what is this? You should not chide Members like this. It is the House property.

MR.SPEAKER: Please take your seat. Do not get excited. Please sit down. It is a single supplementary. You don't interfere.

శ్రీ పి.శంకరరావు : అధ్యక్షా, 77 వేల ఎకరాల భూమి ఇల్లీగల్‌గా అన్యాక్రాంతమయింది. 77 వేల ఎకరాలు more than Rs.5,000 crore. ఇదంతా రంగారెడ్డి జిల్లాకు చుట్టుప్రక్కల ఉన్న భూమి. దీని విషయంలో సంపూర్ణంగా ఎంక్వైరీ చేయించేందుకు House Committee వేయవలసిన అవసరం ఉంది. లేకపోతే మంత్రుల కమిటీ అన్నా వేయాలి.

MR.SPEAKER: Minister garu, would you like to react?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇప్పటికే చెప్పాను. ఇందులో ఏ భూమి కూడా ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం లేదు. బేసిక్ ప్రిన్సిపుల్. రెండవది అధికారులతో స్పెసిఫిక్ సమాచారం నాకిస్తే , ఆ కేసుల మీద దర్యాప్తు జరిపిస్తాం. అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Now Question No.61.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి నిలబడ్డారు. శ్రీ ఎం. కిషన్‌రెడ్డి తమ స్థానం నుంచి ముందుకు వచ్చి గౌరవ సభాపతికి కొన్ని పత్రాలు చూపిస్తూ "ఆ స్థలంలో ఇంజనీరింగ్ కాలేజీలు కట్టుకున్నారు" అని అన్నారు)

MR.SPEAKER: Send it to me. I will send to the Minister. Please send all the information you have got to me. I will send it to the Minister.

(టిడిపి, టిఆర్ఎస్, సిపిఐ, బిజెపి సభ్యులచే సభకు అంతరాయం)

మనకు ఈరోజు ప్రైస్ రైజ్ మీద చర్చ ఉంది. We have to go according to Agenda. I cannot deviate. Whatever information you have, you send it to me and I will send to the Minister.

SRI P.KESHAV: Submission to the Chair, Sir మీరు అది కూడా వినకపోతే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్ : కుర్చోండి. Please take your seat. Please sit down.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (మైక్ లేకుండా) : సార్, జుడిషియల్ ఎంక్వైరీ వేయమనండి సార్.

శ్రీ ఎం.కిషన్‌రెడ్డి (మైక్ లేకుండా) (ఇబ్రహీంపట్నం) : (పత్రాలు చూపిస్తూ) సార్, అక్కడ భూములు అమ్ముకుని ఇంజనీరింగ్ కాలేజీ కట్టుకున్నారు.

(అంతరాయం)

MR.SPEAKER: Send all the information. I will send it to the Minister. Next Question No.96(61) Minister for Agriculture.

**సమగ్ర వ్యవసాయ భీమా పథకం**

ప్రశ్న నెం.96(61)

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ), శ్రీ ఎ.మహేశ్వర్‌రెడ్డి (నిర్మల్)- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర వ్యవసాయ భీమా పథకాలను ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా ;

ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్.రఘువీరారెడ్డి) :**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ : శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి గారూ,

(అంతరాయం)

శ్రీ ఎం.కిషన్‌రెడ్డి (మైక్ లేకుండా) : సార్ భూదాన్ భూములకు సంబంధించి హౌస్ కమిటీ వేయాలి సార్.

(అంతరాయం)

(ఆ సమయంలో ప్రొటెస్ట్ తెలపడానికి అవకాశమిమ్మని ప్రతిపక్ష సభ్యులు కోరసాగారు)

MR.SPEAKER: It is a single supplementary. Protest cannot be given just like that. Please take your seat. I will not give for protest also. This is not your question nor you have asked any question to protest. I will not give you opportunity to protest.

(అంతరాయం)

కొన్ని ప్రొసీజర్స్ ఫాలో కావాలండి. ప్రొసీజర్స్ ఫాలో కాకుండా మీ ఇష్టమొచ్చినట్లు సభను నడపాలంటే ఎట్లా జరుగుతుంది? You cannot disturb the proceedings of the House like this. It is neither your question nor any supplementary questions have been asked by you. Please sit down. It's not proper. We have got an important issue listed under Short Discussion. Price Rise ఇష్యూ మీద చర్చించాల్సి ఉంది. It is not proper.

(అంతరాయం)

( ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు "భూదాన్ భూములు రక్షించాలి అని నినాదాలు చేయసాగారు)

You don't want to follow the procedures, you don't want the House to run. This is not the way. You have to maintain some restraint. క్వశ్చన్ అవర్‌లో ఎవరు మాట్లాడాలి? దేనికి agitate చేస్తున్నారో కూడా తెలియకపోతే ఎట్లా? It is not proper.

(ఆ దశలో "భూదాన్ భూములపై హౌస్ కమిటీ వేయాలి" అని టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

I am going to close the question hour.

(అంతరాయం కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: How can you close the question hour Sir?

MR.SPEAKER: What do you want me to do? You advise me what to do. They want to disturb the question hour.

శ్రీ ఎస్.రఘువీరారెడ్డి : సార్, ఇదేమి న్యాయం కాదు. పది ప్రశ్నలుంటాయి. అన్నీ పార్టీల శాసన సభ్యుల ప్రశ్నలుంటాయి. ఇంకా మూడు, నాలుగు ప్రశ్నలు మిగిలున్నాయి. ఇదేమి న్యాయం సార్? ఇంకా వాళ్ల ప్రశ్నలే వేయలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇంపార్టెంట్ ఇష్యూ ప్రైస్ రైజ్ ఉంది. They want to intervene. It is not their question. It is a single supplementary. It is very clear.

(INTERRUPTIONS CONTINUED)

You want to waste the time of the House, I cannot help you.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, అంతకు ముందు ప్రశ్నలు కూడా సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే ఇచ్చారు. వీళ్లు చెప్పినట్లే నడవాలి. వీళ్లు అడిగినప్పుడే అవకాశం రావాలి. నియమాలు లేవు, నిబంధనలు లేవు. ఇదేమి న్యాయం కాదు సార్?

(టిడిపి సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

సార్, వాళ్ల మొదటి ప్రశ్నేమో దాదాపు 45, 50 మినిట్స్ సమయం తీసుకున్నారు. వాళ్లకు సంబంధం లేని క్వశ్చన్ అయినా మీరు ఎలో చేశారు. మీరు రాసి పంపించండని మీరు చాలా క్లియర్‌గా చెబుతున్నారు. మంత్రి గారు కూడా చెబుతున్నారు, మీరు ఏమి రాసి పంపినా కూడా దానికి రిప్లై ఇస్తామని. మిగిలిన సభ్యులకు ప్రశ్నలు రాకుండా చేయడం ఇది ఏ మాత్రం సరికాదు. దయచేసి మిగిలిన సభ్యుల హక్కులు కూడా రక్షించాల్సిన అవసరం ఉంది. మేము చెప్పినట్లే సభ నడవాలంటే... వాళ్ల నాయకుడు, వాళ్ల ఉపనాయకుడు కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారంటే ఇదేమాత్రం ధర్మం కాదు. దయచేసి మీరు సభను ఆర్డర్‌లోకి తెచ్చి మిగిలిన ప్రశ్నలు కూడా వచ్చేట్లు చేయాలి సార్, మీరు.

(ఆ సందర్భంలో అధికార పక్ష సభ్యులు లేచి నిలబడి List of Questions and oral answers బుక్‌లెట్స్‌ను ప్రతిపక్ష సభ్యులకు చూపిస్తూ నమస్కారాలు పెట్టసాగారు)

(అంతరాయం)

ఉ. 10.10

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నుండి ముందుకు వచ్చి "భూదాన భూములపై హౌస్ కమిటీ వేయాలి" అని నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టమనండి సార్.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.. సభ్యులు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టమని కోరుతున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, సభ్యులు నేను చెప్పేది వినకుండానే మాట్లాడుతున్నారు. కూర్చోమనండి అధ్యక్షా.

(అంతరాయం కొనసాగింపు)

MR. SPEAKER : Please take your seats.........Minister garu.........

శ్రీ ధర్మాన ప్రసాద రావు : భూదాన భూములకు సంబంధించి....

MR. SPEAKER : Please wait. Let them take their seat.

(INTERRUPTIONS)

శ్రీ ధర్మాన ప్రసాద రావు : భూదాన యజ్ఞ బోర్డుకు సంబంధించిన భూములకు సంబంధించి 58 కేసులు హైకోర్టులో వివాదాలు సాగుతున్నాయి. మెంబరు స్పెసిఫిక్‌గా కొన్ని కేసులకు సంబంధించి మీ దృష్టికి తీసుకువచ్చారు. దానికి సంబంధించి సమాచారం కొంత ఇస్తామని చెప్పారు. ఈ యాక్టు ఏం చెబుతుందంటే, ఈ యాక్టు క్రింద వున్నటువంటి భూములు ఏవీ కూడా అంటే భూదాన యజ్ఞ బోర్డుకు దగ్గర పడ్డటువంటి భూములేవీ కూడా non-alienable. అంటే ఎవరికిచ్చినప్పటికీ కూడా అవి ఇంకొకరికి ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం వుండదు. ఎప్పుడైనా ఆ భూములు స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి వుంటుంది, బోర్డుకు వుంటుంది. ఇక స్పెసిఫిక్‌గా చెప్పిన కేసుల మీద అధికారుల చేత దర్యాప్తు చేయిస్తానని నేను ఇప్పటికే చెప్పడం జరిగింది.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

దానికి అంతకంటే ఏం సమాధానం మీరు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు? నాకు అర్థం కావడం లేదు...

MR. SPEAKER : One minute. Please take your seats. Floor leaders wants to have a meeting. Minister garu, you have a meeting with the Floor leaders.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దానికేం అబ్జెక్షన్ వుంటుంది? ఎప్పుడైనా వుంటుంది కదా! ఎప్పుడైనా అడుతున్నాం కదా! వాళ్లకు కావాల్సిన సమాచారం ఇమ్మంటున్నాం, లేకపోతే మళ్లా రమ్మని చెప్తాము. అవసరమైతే ఒక సమావేశం ఏర్పాటు చేసి వాళ్లను పిలుస్తాము, సమాచారం తీసుకుంటాం, అధికారులకు పంపించి దర్యాప్తు చేయిస్తాం.

మిస్టర్ స్పీకర్ : రైట్.. శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి గారూ. .

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, జాతీయ భీమా వ్యవసాయ పథకం మీద నేను వేసినటువంటి ప్రశ్నకు, మంత్రి గారు ఇచ్చిన సమాధానం చూస్తే ఈ రాష్ట్రంలో భీమా పథకం ఏ విధంగా అమలౌతోందో, సమాధానం కూడా అట్లే వుంది. ఈ రోజు మీ ద్వారా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ భీమా పథకం క్రింద ఎంతమంది రైతులు ఈ రాష్ట్రంలో లబ్ధి పొందుతున్నారు? అదేవిధంగా ఈ రోజు, ఈ రాష్ట్రంలో సన్నకారు, చిన్నకారు రైతాంగానికి ప్రభుత్వం ప్రీమియంలో కేవలం పది శాతం మాత్రమే రాయితీ ఇస్తూ వుంది. మరి బడ్జెట్ కేటాయింపుల్లో చూస్తే, గత సంవత్సరం రివైజ్డ్ బడ్జెట్‌లో 7.72 శాతం వుంది. ఈ సంవత్సరం 2009-2010 కి కేవలం 3.8 కోట్లు మాత్రమే కేటాయించారు. మరొకపక్క దాదాపుగా 13 జిల్లాల్లో కరువుంది. మరి ఇటువంటి పరిస్థితుల్లో వున్నటువంటి బడ్జెట్లో కూడా ప్రభుత్వం కోత విధించారు. ఇప్పటికే మనకు దాదాపుగా రు. 20 వేల కోట్ల అవుట్‌పుట్ పంట నష్టముంది. మనకు ప్రతి సంవత్సరం కూడా రెండున్నర వేల కోట్ల రూపాయలు పంట నష్టం జరుగుతూ వుంది. ఇటువంటి పరిస్థితుల్లో మరి ప్రభుత్వం బడ్జెట్‌లో మళ్లా కోత విధించింది. నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. దీంట్లో ఇచ్చే రాయితీల్లో 5 ఎకరాల్లోపు వున్నటువంటి రైతాంగానికి, 50 శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ వ్యవసాయ రంగం సంక్షోభంలో వుంది. రైతాంగమంతా పూర్తిగా నష్టపోతూ వున్నారు కాబట్టి, మన రాష్ట్రంలో ప్రీమియంలో ఇచ్చేటువంటి సబ్సిడీని 50 శాతం ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని కేవలం నాలుగు పంటలు మాత్రమే మీరు ఇస్తున్నారు. అదేవిధంగా అన్ని పంటలకూ కూడా ఈ పథకాన్ని వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని

డిమాండు చేస్తున్నాను. ఈ పథకంలో కూడా ఈ నిబంధనలు చూస్తే, చాలా మంది రైతులకు వచ్చే విధంగా లేదు. 5 సంవత్సరాల్లో మరి యావరేజ్‌గా తీసుకుని, 60 శాతం కంటే పంట నష్టము ఎక్కువ వస్తే, దానికి మాత్రమే ఇన్స్యూరెన్స్ చేస్తూ వున్నారు. ఆ విధంగా కాకుండా పంట ఉత్పత్తిని తీసుకుని, మీరు ఇన్స్యూరెన్స్ కవర్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకా రెండు, మూడు పాయింట్లు వున్నాయి. అదేవిధంగా ఇన్స్యూరెన్స్‌లో కూడా లాస్ట్ ఇయర్‌కు మామూలుగా పంట డిసెంబర్ నాటికి వస్తుంది, జనవరికల్లా ఇన్స్యూరెన్స్ గవర్నమెంట్ చేయొచ్చు. ఇప్పటికి ఆగస్టుకు వచ్చింది, ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అవుతోంది. ఇంకా గత సంవత్సరందే ఇన్స్యూరెన్స్ ఇంకా ఇవ్వలేదు. ముఖ్యంగా అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు అనంతపురం జిల్లాకు ఈ ఇన్స్యూరెన్స్ స్కీము క్రింద ఎంత డబ్బు ఇచ్చారు, పక్కనున్నటువంటి కడప జిల్లాకు ఎంతిచ్చారు, మా కర్నూలు జిల్లాకు ఎంతిచ్చారని చెప్పి నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఎందుకంటే, కర్నూలు జిల్లాకు నాకు తెలిసి దాదాపుగా 1998 లో ఏమో ఇన్స్యూరెన్స్ ఇచ్చినట్లుంది. ఇప్పటిదాకా ఇన్స్యూరెన్స్ రాలేదు. అగ్రికల్చర్ మినిస్టరు గారున్నారు కాబట్టి అనంతపురం జిల్లాకు ఇన్స్యూరెన్స్ బాగా కవర్ చేస్తున్నారు. సీఎం గారున్నారు కాబట్టి కడప జిల్లాకు బాగానే ఇస్తున్నారు. మధ్యలో వున్నటువంటి కర్నూలు జిల్లాకు మాత్రం ఇన్స్యూరెన్స్‌లో చాలా అన్యాయం జరుగుతోంది. మీరు ఈ జిల్లాలకు ఎంతెంత ఇన్స్యూరెన్స్ పథకంలో కవర్ అయ్యేట్లు చేసారనేది కూడా మీ ద్వారా మంత్రి గారిని అడుతున్నాను. అదేవిధంగా ఈ రోజు ఇన్స్యూరెన్స్ స్కీములో కూడా పంట లెక్కేసేటప్పటికి వున్నటువంటి దానికి ఇన్స్యూరెన్స్ ఇస్తూ వున్నారు. ఒక్కొక్కసారి, మనకు పంట కుప్పలేసిన తరువాత సడెన్‌గా తుఫాను వస్తుంది, అకాల వర్షాలు వస్తున్నాయి, దానికి మాత్రం ఇన్స్యూరెన్స్ వాళ్లు కవర్ చేయడం లేదు. మేము పంట లెక్కేసే రోజుకు మాత్రమే ఇస్తాము, దాన్ని ఇవ్వడం కుదరదని చెప్పి చెబుతూ వున్నారు. ఆ విధంగా కాకుండా, రైతుకు పంట ఇంటికి చేరేంతవరకూ, ఆ టైంను పెట్టి దాని ప్రకారం ఇన్స్యూరెన్స్ కవర్ అయ్యే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా కొన్ని హార్టీకల్చర్‌కు సంబంధించినవి కూడా ఈ ఇన్స్యూరెన్స్‌లో కవర్ కావడం లేదు. ఏవైతే కవర్ కావడం లేదో, బొప్పాయి గాని, అరటి విషయంలో గాని మీరు మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నారు. కొన్ని హార్టీకల్చర్ గాని, కొన్ని పంటలు గాని మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల చాలామంది రైతులకు ఇన్స్యూరెన్స్ స్కీం కవర్ కావడం లేదు. అన్ని పంటలూ, హార్టీకల్చర్ కూడా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని చెప్పి, దీనికి సరైన సమాధానమివ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ ః సార్, ఇది అందరి సమస్య సార్.

మిస్టర్ స్పీకర్ ః అందుకనే టైం వేస్ట్ చేయకూడదు. ముందర వస్తే అవకాశం ఇస్తాము. ఉ. 09.30 తరువాత అవకాశమివ్వనని ముందరే స్పష్టంగా చెప్పాను కదా!

(ఈ దశలో టిఆర్ఎస్‌కు చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ మరియు ప్రజారాజ్యం పార్టీకి చెందిన శ్రీ ఎ. మహేశ్వర్‌రెడ్డి గార్లు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పట్టుబట్టడంతో అంతరాయం )

SRI. A. MAHESWAR REDDY : Sir, I am also a signatory.

MR. SPEAKER : You are a signatory. But after 9.30 it is single supplementary.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ఒక ప్రధానమైనటువంటి...

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి , శ్రీ మతి వంగా గీత, శ్రీ ఎ. మహేశ్వర్‌రెడ్డి గార్లు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పట్టుబట్టడంతో సభకు అంతరాయం )

MR. SPEAKER : We have to follow certain procedures. Every time you go on violating these procedures. I cannot do anything.

(INTERRUPTIONS )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, ఈ పంటల భీమా పథకానికి సంబంధించి ఒక నాలుగైదు ప్రధానమైనటువంటి అంశాలు వాళ్లు లేవనెత్తారు...

(ఈ సందర్భంలో ప్రజారాజ్యం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి గారు తనకు కేటాయించిన సీటు వద్ద నిలబడి, మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరుతూ గౌరవ సభాపతి గారికి విజ్ఞప్తి చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ః అవకాశం ఇచ్చేట్లుగా వుంటే, ప్రీవియస్ క్వశ్చన్‌కే ఇచ్చి వుండాలి కదా! మీరు ఎంత ప్రెషర్ పెట్టినా కూడా.. No, we have to follow some policies. We cannot go on extending time. Please take your seat.

(INTERRUPTIONS)

It will not be allowed. Now please take your seat.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు అడిగిన ప్రశ్నకు, నేను నా సమాధానంలో, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నప్పుడు పంటల భీమా పథకమే ఈ విధంగా అమలవుతుందా అని అన్నారు. ఆ విధంగా కాదు అధ్యక్షా. వారు వేసినటువంటి ప్రశ్న 1999 కి ముందు సమగ్ర భీమా విధానమనేటువంటిది వుంది, అటువంటిది ఇప్పుడు లేదూ అని, ఆ ప్రశ్నకు నేను ఇచ్చిన సమాధానంలో చెప్పాను. యాక్చువల్‌గా అధ్యక్షా, గౌరవ సభ్యురాలు వ్యక్తం చేసినట్లు, village as a unit గా తీసుకున్న తరువాత రైతులకు బాగా ఎక్కువగా ఉపయోగపడుతోంది. గతంలో mandal as a unit అన్నప్పుడు, జస్ట్ ఎవరినో విమర్శించడానికి కాదు, only for the information of the Members చెప్పేటువంటిదేమంటే, 1999 నుండి 2004-2005 వరకు, అంటే 6 సంవత్సరాలు mandal as a unit గా వుంది.

ఉ.10.20

1999 నుండి 2004, 2005 వరకు ఆరు సంవత్సరాలలో, మండలం యాజ్ ఏ యూనిట్‌గా ఉన్నది, ఆరు సంవత్సరాలలో ఆయిదు సంవత్సరాలు కరువులున్నాయి. అయినా ఆరు సంవత్సరాలు కలిపినా కూడా రూ.750 కోట్లు మాత్రమే పంటల బీమా ద్వారా రైతులకు నష్టపరిహారంగా చెల్లించడం జరిగింది. అదే గత 4 సంవత్సరాలలో పెద్ద కరువు లేదు. కేవలం రెండు మూడు జిల్లాలు మినహా, కొన్ని జిల్లాల్లో భారీ వర్షాల వల్ల అంత ఎక్కువ నష్టం లేకపోయినా కూడా, దాదాపు రూ.1,900 కోట్లు పంటల బీమా పథకం ద్వారా వచ్చింది. మేమేమి అద్భుతాలేమి చేయలేదు, కేవలం గ్రామాన్ని యూనిట్‌గా మేం పంటల బీమా తీసుకొని

రావడం ద్వారానే సాధ్యమయ్యింది మరోవిధంగా కాదు. 2005లో 5 జిల్లాలు, 2006లో 5 జిల్లాలు, 2007లో 10 జిల్లాలు, 2008లో 22 జిల్లాలు మళ్లీ ఈ సంవత్సరంలో కూడా 22 జిల్లాల్లో ప్రతి జిల్లాలో ప్రధానమైన పంట ఒక 13 జిల్లాల్లో వరి, ఒక 4 జిల్లాల్లో వేరు శనగ, 4 జిల్లాల్లో మొక్కజొన్న, ఒక్క జిల్లాలో సోయాబీన్ విలేజ్ యాజ్ ఏ యూనిట్‌గా ఈ రోజు పంటల బీమా పథకానికి వర్తింపజేస్తున్నాం. దీనికి సిబ్బంది కూడా బాగా ఎక్కువగా కావాలి, దాదాపు 7 వేల మంది Crop cutting experiment చేయడానికి దీనికి 7 వేల మంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు మహబూబ్ నగర్ గురించి చెప్పండి అని గౌరవ మంత్రిగారిని అభ్యర్థించసాగారు)

వస్తానుండన్నా, చెబుతున్నానన్నా, ఎందుకు తొందర, ఎదైనా ఉంటే.. మీ సజెషన్స్ కూడా కావాలి. నేనేమీ ఇంకొక రకంగా మాట్లాడటంలేదు. ఉన్న విషయాలు చెబుతున్నాను. ఆమె మంచి ప్రశ్న వేశింది. Let her get the opportunity to get answer from the Minister. అధ్యక్షా, ఈ విధంగా 22 జిల్లాల్లో కూడా సమర్థవంతంగా జరుగుతోంది. గత సంవత్సరం రూ.17 లక్షల మంది అంటే 2008-09కి సంబంధించి 17 లక్షల మంది రైతులు ఈ విలేజ్ యాజ్ ఏ యూనిట్‌గా వారు పాల్గొనడం జరిగింది. నాన్-లోనీ ఫార్మర్స్‌కి గతంలో అవకాశం ఉండేది కాదు. మేం కూడా గత మూడు, నాలుగు సంవత్సరాల క్రితం తీసుకుంటే అయిదు వేలు, పది వేలు కూడా ఉండేవాళ్లు కాదు. రెడున్నర లక్షల మంది రైతులు నాన్-లోనీ ఫార్మర్సు కూడా ఈరోజు ప్రీమియం చెల్లించిన, వాళ్లకు లబ్దికలుగుతా ఉంది. గౌరవ సభ్యురాలు అడిగారు, మిగిలిన పంటలకు కూడా విలేజ్ యాజ్ ఏ యూనిట్‌గా తీసుకోవాలని చెప్పేసి, అది వెంటనే సాధ్యమవుతుందని నేను చెప్పనుగాని, కేంద్ర ప్రభుత్వాన్నైతే మేము రిక్వెస్ట్ చేస్తున్నాం. రెండవ పంటనైనా చేర్పించాలనేటువంటి గట్టి ప్రయత్నం దీనిలో జరుగుతుంది. ఈ విలేజ్ యాజ్ ఏ యూనిట్‌తోబాటు, మరొకటి weather based crop insurance scheme అనేది కూడా ఈ సంవత్సరం స్టార్ట్ చేస్తున్నాం. అందులో crop cutting అనేటువంటిది సంబంధం లేకుండా, వర్షం ఎక్కువైనా, తక్కువైనా, గాలులు ఎక్కువైనా, తక్కువైనా humidity ఎక్కువైనా తక్కువైనా ఉన్న దానికంటే, ఇన్సూరెన్స్ పే చేసేటువంటిది. ఐసిఐసిఐ, అంబాని లాంటి వాళ్లు ట్రై చేసారు, కాని వాళ్లు సక్సెస్ కాలేకపోయారు. ఎందుకంటే, దీనికి ప్రతి మండలంలో కూడా ఒక వెదర్ బేస్డ్ స్టేషన్ కూడా నిర్మాణం చేయాలి. ఇటీవలే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడెనిమిది మాసాల్లో రాష్ట్రంలో ప్రతి మండలంలో కూడా ఉండాలని, ఈ సంవత్సరం సెప్టెంబర్ చివరికల్లా గుంటూరు జిల్లాలో దానిని పూర్తిచేయాలని చెప్పినాము. అక్కడ మిర్చి క్రాపుకు ఇది మేం ప్రయత్నం చేస్తున్నాం. అది రైతులకు మరింత అనువుగా ఉంటుందని మేమైతే అనుకుంటున్నాం. గౌరవ సభ్యురాలు అడిగినట్లు ప్రధానమైన పంటలకు కాకుండా మిగిలిన అన్ని పంటలకు, మండలం యాజ్ ఏ యూనిట్‌గా ఉన్నాయి, అది కొనసాగుతుంది. ప్రీమియం గురించి కూడా ఒకటి అడిగారు. ఎన్డీయే ప్రభుత్వం ఉన్నప్పుడు సన్‌సెట్ అని 50 శాతం ఉన్న సబ్సిడీని 10 శాతానికి తీసుకువచ్చారు. 2004-05కు మళ్లీ దానిని cutdown కాకుండా, ఆ 10 శాతమైతే కొనసాగుతుంది. గౌరవసభ్యురాలు అడిగారు, ఏమీ ఈ విధానంలోనే ఇంకా మార్పులు రావాలనేటువంటిది, కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు నేను వెళ్లి రిప్రజెంటేషన్ ఇచ్చి వచ్చాము. గట్టిగా అడిగినాం. Threshold yield అనేటువంటిది ఇప్పుడున్నటువంటి రైతులకు అనువుగా లేదు. దానిని మార్చాల్సిన అవురముంది, ఇప్పుడు వాళ్లు last five years average తీసుకున్నారు. అనంతపురం లాంటి చోట, లేకపోతే మగిలిన మహబూబ్‌నగర్ లాంటి దుర్భిక్ష ప్రాంతాలలో నిజంగా ఇది అనువు కాదు, మేం అడిగేదేమంటే, గత 10 సంవత్సరాలలో best three years తీసుకోండి,

లేకపోతే best five years తీసుకోండి అన్నాము. తరువాత ఈ ప్రీమియం కూడా మళ్లీ 50 శాతం ఇవ్వాలి, small and marginal farmers కి అనేది కూడా వాళ్లను మేం అడగడం జరిగింది. గౌరవసభ్యురాలు చాలా వ్యాలిడ్‌గా అడిగారు. పంట హార్వెస్ట్ అయిన తరువాత కూడా అనేక సందర్భాలలో కల్లాల్లోనే వర్షాలు ఎక్కువ వచ్చి, తుఫానుల వల్ల రైతులు నష్టపోతున్నారు. అది కూడా కవర్ చేయాలని అడగడం జరిగింది. వ్యవసాయ మంత్రి, కేంద్ర వ్యవసాయ మంత్రి, ముఖ్యమంత్రిగారి రిక్వెస్ట్ మేరకు బహుశా, వచ్చే పది పదిహేను రోజుల్లో అందరు ముఖ్యమంత్రులతో ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి, దీనికి ఇంకా మరింత సమగ్రమైన విధానం తీసుకొనిరావడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరొకటి అడిగినారు. అనంతపురం జిల్లాకు ఎంత వచ్చింది, మిగిలిన జిల్లాలకు ఎంత వచ్చిందని..

(అంతరాయం)

అనంతపురంలో 4 లక్షల 64 వేల మంది రైతులు రూ.33 కోట్ల ప్రీమియం పే చేశారు. అక్కడ నిజంగా పంట మొత్తం నష్టమయ్యింది. రాష్ట్రం మొత్తంగా మొన్న 2008-09 కరీఫ్‌లో రూ.800 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు మంజూరైతే, ఒక్క అనంతపురం జిల్లాకే రూ.600 కోట్లు మంజూరైంది. దానికి నేనేదో మంత్రిగా ఉన్నాననో లేకపోతే మరొకటో కాదు. అక్కడ..

(అంతరాయం)

వినాలి, మీ జిల్లాల్లో కూడా నేను రిక్వెస్ట్ చేసేది మీకు ఒక ప్రోత్సాహంగా ఉంటుంది. ఇది ఒక inspiration గా ఉంటుందని చెప్పడానికి చేసే ప్రయత్నం. కడప జిల్లాలో ఒక లక్షా, 57 వేల మంది రైతులు దాదాపు రూ.13 కోట్లు ప్రీమియం చెల్లించడం జరిగింది. కర్నూలు వరకు వస్తే, కర్నూల్లో, కడప కంటే కొంచెం ఎక్కువ వేరు శెనగ పెంచినా కూడా కేవలం 42,000 farmers have insured and the premium paid in just Rs.3 crores. కడపలో కూడా రూ.118 కోట్ల పంట ఫెయిలవడం వల్ల వచ్చింది. కర్నూలు జిల్లలో చాలా తక్కువ మంది ఈ ప్రీమియం చెల్లించడం వల్ల కేవలం రూ.10 కోట్లు మాత్రమే వేరు శెనగ రైతులకు అన్నీ కలిపి రూ.12 కోట్లు రావడం జరిగింది. సమయం తక్కువగా ఉంది కాబట్టి, కావాలంటే సభ్యులకు సమాచారం పంపిస్తాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిగారు చిత్తూరు జిల్లా గురించి చెప్పాల్సిందిగా గౌరవ మంత్రిగారిని అభ్యర్థించసాగారు)

అధ్యక్షా, గౌరవ సభ్యులందరినీ తమరి ద్వారా కోరేది, కొంతమంది బ్యాంకుల్లో.. చాలా మంది రైతులు కోర్టుకెళ్లడం, మేము ప్రీమియమే చెల్లించమంటే, ఒకటుందికదా, రైతులను తప్పుపట్టలేం. ఎందుకంటే, గతంలో పాపం ప్రీమియం చెల్లిస్తూపోయినారు కాని, వాళ్లకెప్పుడు కూడా క్లెయిందు రాలేదు. ఇప్పుడు నేను రైతాంగాన్ని కోరేది, విలేజ్ యాజ్ ఏ యూనిట్‌గా ఉన్నందువలన మీకు ఇది ప్రొటెక్టివ్‌గా ఉంటుంది. ఎక్కువ వర్షాల వల్ల గాని, తక్కువ వర్షాల వల్ల గాని నష్టపోతే, ప్రతి రైతుకు కూడా సహకార బ్యాంకుల్లోనైతే కొంత మంది వాళ్లు రిజల్యూషన్ చేశారు, చెల్లించకుండా.

నేను తమరి ద్వారా రైతులను, మిమ్ములను కూడా కోరేది, దయచేసి రైతులలో ఒక ఎవేరేనెస్ తీసుకొనిరండి మనమందరం కలిసి ఆ ప్రయత్నం చేద్దాం, ఇప్పటికే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, ఇన్సూరెన్స్ కంపెనీ

వాళ్లు కూడా గట్టి ప్రయత్నం చేస్తున్నారు. చివరిగా ఒక మాట, ఎందుకంటే, గౌరవ సభ్యులాలు ఇక్కడ బాగా జరుతోందా, లేదా అని, అది చెప్పడానికి నేను ముఖ్యమంత్రిగారు శరద్ పవార్ గారి దగ్గరకు పోయినప్పుడు వాళ్లు చెప్పినటువంటి మాట "భారత దేశంలో గ్రామం యూనిట్‌గా ఇన్సూరెన్స్ అమలు పరుస్తున్నటువంటి ఏకైక రాష్ట్రం ఆంధ్రరాష్ట్రం" మరియు సెటిల్‌మెంట్స్ కూడా కొన్ని రాష్ట్రాలైతే రెండు, మూడు, నాలుగు సంవత్సరాలైనా సెటిల్‌మెంట్ చేయలేదు. ఇక్కడ మనం వెంటనే సెటిల్‌మెంట్స్ చేయడం కూడా జరుగుతోంది. కాబట్టి, దానిని కూడా వ్యవసాయ మంత్రిగారు బాగా చేస్తున్నారని చెప్పినారు. నేను చెప్పేది.. గౌరవ సభ్యులాలు చెబుతున్నదానితో నేను కూడా అంగీకరిస్తున్నాను. ఏ నవంబర్‌లోనో పంట అయిపోతే, ఇప్పుడు మళ్లీ సెప్టెంబర్ వచ్చినా కూడా మనం ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వాన్ని అదే అడుగుతున్నాం. ఏ సీజన్‌ది ఆ సీజన్లోనే సెటిల్ చేయండని అడుగుతున్నాము.

(ఈ సందర్భంలో "మీరు అడ్వాన్స్‌గా ఇచ్చేయండి సార్, అని గౌరవ సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్‌గారు మంత్రిగారిని అభ్యర్థించారు)

వాళ్ల అవకాశం కూడా చూసుకొని, పోయిన ఖరీఫ్‌ది రూ.800 కోట్లు ఏదైతే మంజూరైయ్యిందో, ఇక్కడ కూడా for the information of the Members ఇన్సూరెన్స్ కంపెనీ ఇవన్నీ కో-ఆర్డినేట్ చేస్తారు, ఆర్గనైజ్ చేస్తారు.

మిస్టర్ స్పీకర్: కొంచెం ఎలాబరేట్‌గా డిమాండ్స్‌లో చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, వాళ్లు ప్రీమియం ఏదైతే చెల్లించి ఉంటారో, అది వాపస్ చేస్తారు. ఉదాహరణకు ఇప్పుడు రూ.800 కోట్లలో రూ.110 కోట్లు రైతులు పే చేసిన ప్రీమియం, రూ.700 కోట్లలో రూ.350 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తే, రూ.350 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. బడ్జెట్‌లో ఉన్నా.. ఉండకపోయినా ప్రతి పైసా కూడా ఈ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చేది రైతుకు అందజేస్తామనేటువంటి విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఉ. 10.30

MR.SPEAKER:- We have to follow certain procedures. You talk this subject in Demands. I will give you an opportunity for the same in Demands. Yes, Shoba Nagi Reddy garu....

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి : అధ్యక్షా, గతంలో మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటే, ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవడం వలన ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందుతున్నారని చెబుతున్నారు. అందుకు మేమందరం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం. కాకపోతే గ్రామాన్ని యూనిట్‌గా తీసుకున్నప్పుడు కూడా అన్ని పంటలు ఇన్సూరెన్స్ కవర్ కావడంలేదు. కర్నూలు జిల్లాలో గతంలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలలో వేరుశనగ వేస్తే, అది ఇప్పుడు అరవై వేల ఎకరాలు మాత్రమే వుంది.

కర్నూలు జిల్లాలో ఎక్కువగా వరి పంటను వేస్తారు. కాని ఇన్సూరెన్స్ కవర్ అయ్యేది కేవలం వేరుశనగ పంటకు మాత్రమే. ఆ విధంగా కూడా కొంత మంది రైతులు ఇన్సూరెన్స్ కవరేజ్‌లోకి రావడంలేదు కాబట్టి అన్ని పంటలకు ఇన్సూరెన్స్ కవర్ అయ్యే విధంగా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోమని మేం ప్రభుత్వాన్ని డిమాండ్

చేస్తున్నాం. దాంతో పాటుగా కర్నూలు జిల్లాలోని రైతులకు ఇప్పటిదాకా రావలసిన ఇన్సూరెన్స్ డబ్బు రాలేదు. ఎప్పటిలోగా అన్ని రకాల పంటలకు ఇన్సూరెన్స్ కవర్ చేస్తారు? జిల్లా పరిషత్ సమావేశంలో కూడా దీని మీద పెద్ద గొడవ జరిగింది. కాబట్టి మంత్రిగారు కర్నూలు జిల్లాకు రావలసిన ఇన్సూరెన్స్ డబ్బును ఎప్పుడు విడుదల చేస్తారు? ఒక్క కర్నూలు జిల్లానే కాదు, రాష్ట్రంలో ఇప్పటి వరకు కూడా గత సంవత్సరంలో రావలసిన ఇన్సూరెన్స్ డబ్బు ఇంకా రాలేదు. మరి ఎప్పటిలోగా రాష్ట్రంలోని రైతులకు వారి పంటలకు సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బును చెల్లిస్తారన్నది ప్రభుత్వం ఖచ్చితంగా సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.350 కోట్లు విడుదల కావాలి. కేంద్ర ప్రభుత్వం నుండి రూ.350 కోట్లు విడుదలైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నుంచి కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుంది. కర్నూల్ జిల్లాకు కూడా దాదాపుగా రూ.12 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు చెల్లించవలసి వున్నది, అది కూడా చెల్లించడం జరుగుతుంది.

రెండవది వేరుశనగ పంటకే కాదు వరి పంటకు కూడా ఇన్సూరెన్స్ కవర్ కావాలని వారంటున్నారు. ఆ విషయం గురించి మీరు మాట్లాడి మీ జిల్లా తరపు నుండి చెప్పండి. వేరుశనగ పంట మాకు అవసరం లేదు వరి పంటకే ఇన్సూరెన్స్ కావాలంటే వచ్చే సంవత్సరం దాన్ని తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఏది ఏమైనా రెండవ పంట, మూడవ పంటను కూడా కలపడానికి కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడుతున్నాం. we are also seriously concerned.

## ఆయుర్వేద ఆస్పత్రి తరలింపు

ప్రశ్న నెం.98(258)

Sri Akbaruddin Owaisi (Chandrayanagutta) , Sri Mumtaz Ahmed Khan(Yakutpura), Sri Mohd. Muqtada Khan(Karwan), Sri Syed Ahmed Pasha Quadri(Charminar), Sri Mohd. Moazam Khan(Bahadurpura), Sri Ahmad Bin Abdullah Balala (Malakpet)and Sri Mohd. Virasat Rasool Khan(Nampally) - Will the Minister for Health and Family Welfare be pleased to state :

a) Whether it is a fact that the proposal for shifting of Ayurvedic Hospital from the campus of Government Unani College and Hospital in Charminar area is pending for long;
b) If so, the details there of; and
c) The steps taken by the Government in this regard?

MINISTER FOR HEALTH AND FAMILY WELFARE (SRI DANAM NAGENDER) :

a) Yes Sir
(b) & (c)

1. The Government have decided to construct new building in Darul Shifa for shifting of Ayurveda Hospital from the campus of Government Unani College.
2. A site of 1078 Sq. meters is identified for the purpose of Darul shifa.
3. Government have earmarked an amount of Rs.3.00 crores for construction of Hospital building at Darul shifa.
4. Plan and estimates for construction of new hospital are prepared.

The Officials of the Municipal Administration and Urban Development Department and Quli Qutub Shah Urban Development Authority are yet to hand over the land to AYUSH Department.

SRI AKBARUDDIN OWAISI : Sir, I would like to bring to the kind notice of the Hon'ble Minister through you that this issue is pending from years together. When I became Legislator in 1999 this was the first question that I asked in this House. From then onwards every year I keep asking this question. Sir, if you want I will give you the details. Every time I get the same reply. Not only in this House Sir, in Council also this question was asked in 2009. Same reply. Sir, now my question is when we ask a question in this House and a reply has been given will that be implemented or not? Sir once again I would like to ask the Hon'ble Minister...............

MR.SPEAKER : We have got Assurance Committee, which is supposed to monitor this and see that the promises given by the Minister in the House are implemented.

SRI AKBARUDDIN OWAISI : Sir, I gave a representation to the Assurance Committee also. This is a sad state Sir. The first and foremost important question which I would like to ask the Hon'ble Minister through you is, whether it is a fact that the proposal for shifting of Ayurvedic Hospital from the campus of Government Unani College and Hospital in Charminar area is pending for long; Do you agree that this campus belongs to Unani or not? The 2nd question is when the Hon'ble Minister says yes this is pending from long, I would like to ask him since how long is this issue pending? 3rdly whether any G.O., was issued in this regard and please spell out the specific time which was mentioned in the G.O. regarding the shifting of Ayurvedic college. The Hon'ble Minister in his reply has said that Rs. 3 crores has been given for the construction. I would like to ask when was this amount of Rs. 3 crores sanctioned? Is this amount still there or this amount has been spent on another head of account. 4thly when was the G.O., issued and when will the Government or the Ayurvedic Hospital shift from this campus, if it is Unani campus?

SRI DANAM NAGENDER : Sir, this issue is pending since 1992. Earlier our Hon'ble Chief Minister has conducted a review meeting in his chamber itself. In that meeting they have issued orders requesting the Collector to identify new site. Earlier they identified one site. I think Mr.Akbaruddin is well aware. Fortunately or unfortunately Heritage community has not given any clearance. That is the reason why that particular building was pending for long time. But I assure you Sir that definitely we are going to identify new place very soon. The money is still with the department and as soon as possible we will try to construct the building. Another thing is that campus belongs to Unani only. Keeping in view various aspects they wanted to shift this building. Earlier also in circle 1 and circle 2 we have identified one site. They themselves have requested the Hon'ble Chief Minister not to take up that building since there is a corporation office there. So that is the reason why we have not shifted to that place. Definitely very soon we are going to identify new site and construct the building.

SRI AKBARUDDIN OWAISI : Rightly mentioned by the Hon'ble Minister, this issue is pending since 1992. Sir, this hospital was constructed in 1938. The bed strength of the hospital at that time was 180. From 1938 till 2009, the bed strength is 180 but, unfortunately due to the encroachment of the area by the Ayurvedic hospital the bed strength of 180 had gone down to 150. I would like to read a letter addressed by the Prl. Secretary to Government, Health Medical and Family Welfare dt.3.9.1992. "I am directed to invite your attention to the letter 1st cited to inform that the Government Ayurvedic Hospital Hyderabad will be shifted from the premises of Nizamia General Hospital, Charminar after construction of the building in the premises of Dr. B.R.K.R. Government Ayurvedic College Erragadda." Way back in 1992 this order was issued and subject to this, a G.O., was also issued stating that after the construction of Ayurvedic Hospital at Erragadda they should shift it. The then Chief Minister Dr. Marri Chenna Reddy has sanctioned Rs.70 lakhs and then later on Rs.2 crores. Sir, Rs.3 crores building at Erragadda was constructed. Full fledged Ayurvedic Hospital, college, OP, IP everything was constructed. An assurance was given and after that they never shifted. Then again in 2005 a G.O., was issued stating that one more hospital should be constructed and after the construction is completed we will shift the hospital.

Hon'ble Minister is giving reply on the 2nd G.O., not mentioning about the 1st G.O. They already availed the opportunity and took the money. Sir, I am sorry to say but I want to come on record and say that this is nothing but an example of the hatred towards the Urdu mode and medium of education, which few people want to finish it off. This is a clear cut hatred towards the Muslims. There is one unani hosptial. I am fighting since 11 years. Because of non shifting of this Ayurvedic college, the Unani medicine lost its under graduate seats, they lost the post graduate seats. The recognition was in danger. Not only that the building is in dilapidated condition. Around Charminar we have 2 heritage structures. One Macca Masjid and the 2nd structure is Charminar hospital. There is no maintenance. Sir this is Urdu medium college. SC/ ST and BC candidate who does not know a word of Urdu is given a certificate saying that he knows Urdu and he is appointed as a Lecturer and Professor in this Unani Medicine. Is it not injustice? Sir, my demand is that please search for a rented place anywhere. The Health department should pay the amount and those beds should be shifted. When I say 'shift it' I do not mean that Ayurvedic should be shifted to new city. Let that Ayurvedic medicine also be in Old city. Yes, we want Ayurvedic Medicine. We are for Ayurvedic Medicine but not at the cost of Unani Medicine. One suggestion I want to make. Hon'ble Chief Minister had come and inaugurated the Maternity Hospital in Old city. One block is completed. 2nd block is getting constructed. The construction had started. When we represented, the Hon'ble Chief Minister instructed the Police department to hand over the land. In that land where a 2nd building is getting constructed the area for Ayurvedic could be earmarked over there. Till then please search for a rented place and see that this is shifted. Sir, we are losing the books. Heritage building is leaking. Seats are getting reduced. Please do something for God's sake.

ఉ.10.40

SRI DANAM NAGENDER : Mr. Akbar you can be rest assured . I promise you in the presence of the Hon'ble Chief Minister that definitely we will take up the issue very soon.

جناب دانم ناگیندر (جناب اکبرالدین اویسی سے مخاطب ہوتے ہوئے): بھائی صاحب! میں آپ کو یہ بتانا چاہوں گا کہ ہماری کانگریس کی یہ سرکار نے جب سے ریاستِ آندھراپردیش میں ہردلعزیز چیف منسٹر ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب کی قیادت میں حکومت کی ذمہ داری سنبھالی ہے، مسلمانوں کے فائدے کیلئے جتنے کام کئے ہیں، جتنا اقلیتوں کے لئے انہوں نے کیا ہے، ہندوستان کی تاریخ میں آج تک کسی بھی سرکار نے نہیں کیا ہے۔ خاص کر میں آپ کو اس بات کا یقین دلانا چاہوں گا کہ آپ گیارہ سال سے جو انتظار کر رہے ہیں ---

(INTERRUPTIONS)

SRI DANAM NAGENDER : No, no let me complete. I am coming to the point. But still it is my prime responsibility.......

(INTERRUPTIONS)

MR.SPEAKER : Akbaruddin! Please take your seat. Let him conclude. Let him finish his answer. I know that.

جناب دانم ناگیندر: اکبرالدین صاحب! اس مسئلہ پر آپ گیارہ سال سے جو fight کر رہے ہیں، آیرویدک دواخانہ کے لئے ہم اگلے گیارہ مہینوں میں یاتو نئی عمارت تعمیر کریں گے یا پھر کوئی عمارت کرائے پر لیں گے۔

I told you please be rest assured. میں نے شروع میں ہی آپ کو بتایا ہے،اور پھر آپ کو اس بات کا تیقن دینا چاہوں گا کہ آج کانگریس پارٹی اور یہ سرکار اقلیتوں کی فلاح و بہبود کے لئے committed ہے۔ گیارہ سال سے آپ نے جو انتظار کیا ہے، اب ہم آپ کو مزید انتظار نہیں کرائیں گے۔ یہ ہمارا وعدہ ہے۔

---

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! گورنمنٹ آرڈر جاری ہو کر تین سال ہو گئے لیکن ابھی تک آیورویدک دواخانہ یونانی دواخانہ کے احاطہ سے منتقل نہیں کیا گیا۔ ابھی ہمیں اور کتنا انتظار کرنا پڑے گا؟ اس کام کے لئے مزید اور کتنا وقت لگے گا، منسٹر صاحب کو بتانے کے لئے بولئے۔

جناب دانم ناگیندر: اسپیکر صاحب! چند عرصہ پہلے چیف منسٹر صاحب کی موجودگی میں ایک میٹنگ ہوئی تھی، جس میں ہمارے اکبر صاحب، ممتاز خاں صاحب اور دیگر منسٹرس وغیرہ نے شرکت کی تھی۔ 2006ء میں جی۔او۔ بھی اس سلسلہ میں جاری کیا گیا تھا۔ میں ہمارے اکبر صاحب کو بتانا چاہوں گا کہ انہیں اور زیادہ انتظار کرنا نہیں پڑے گا۔ یہ ہمارا وعدہ ہے کہ جتنی جلدی ہو سکے آیورویدک دواخانہ کو یونانی دواخانہ کے احاطہ سے منتقل کر دیا جائے گا۔ (جناب اکبرالدین اویسی سے مخاطب ہوتے ہوئے): اکبر صاحب! آپ بیٹھ جائیے! Cool, Cool، بھائی صاحب! مجھے اپنی بات مکمل کرنے دیجئے۔ میری بات پوری ہونے کے بعد آپ کہیے۔ میری بات کا آپ کو یقین نہیں ہے، میری بات سے آپ مطمئن نہیں ہیں تو پھر اس کے بعد آپ بولئے۔

శ్రీ డి.నాగేందర్: సార్, వారు ఏమి చెబుతున్నారంటే, రెండు మాసాల గడువు లోపల బిల్డింగ్ ఐడెంటిఫై చేయమన్నారు. ఓల్డ్ సిటిలో బిల్డింగ్ అద్దెకు దొరకాలంటే చాలా కష్టమౌతుంది. కానీ, నేను ఏమంటున్నానంటే, త్వరలోనే బిల్డింగ్‌ను ఐడెంటిఫై చేయడం జరుగుతుందని వారికి మీద్వారా తెలియజేస్తున్నాను.

جناب دانم ناگیندر: اکبر صاحب! میں بھی پیدائشی حیدرآبادی ہوں۔ آپ بےفکر رہئے۔ آپ کو ہم پر بھروسہ ہے یا نہیں، بتائیے؟

SRI DANAM NAGENDER : An alternate site for the Ayurvedic Hospital will be identified as soon as possible. I will ask the Department people to go into the details. If we can get a rented building, we will shift the same in a month or two. Otherwise, we will identify a suitable place and start construction of a building for Ayurvedic Hospital after conducting a joint visit. Wherever we find the site, we will definitely start construction after having a meeting.

MR. SPEAKER: Question No.99(220) Minister for Civil Supplies.

## పెట్రోలు, డీజిల్‌లలో కల్తీ

ప్రశ్న నెం.99(220)

Sri D.Sudheer Reddy - Will the Minister for Food, Civil Supplies and Legal Metrology & Consumer Affairs be pleased to state:

a. Whether it is a fact that the owners of Petrol Bunks are deceiving the consumers in twin cities by adulterating Petrol, Diesel and with defective measurements due to negligent attitude of officials of Weights ad Measures Department; ;and
b. If so, the steps taken by the Government in this regard?

**MINISTER FOR CONSUMER AFFAIRS (SRI JUPALLI KRISHNA RAO) :**

a. Yes Sir.

Instances have come to the notice of the Department. But the Weights and Measures Department is making efforts to control such instances.

b. Following is the 5 years statistics of cases booked by the Legal Metrology Department on the Petrol Bunks in the Twin Cities:

| Year | Short delivery | Total No. of cases |
|---|---|---|
| 2004-05 | 18 | 31 |
| 2005-06 | 29 | 47 |
| 2006-07 | 19 | 35 |
| 2007-08 | 30 | 42 |
| 2008-09 | 11 | 39 |

మిస్టర్ స్పీకర్: సుధీర్ రెడ్డి గారు,

శ్రీ డి. సుధీర్ రెడ్డి(లాల్‌బహదూర్ నగర్): అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో తూనికలు, కొలతల శాఖ అధి కారుల నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది వినియోగదారులు నష్టపోతున్నారు. పెట్రోల్ బంకులకు వెళ్లి ఈరోజున సామాన్య ప్రజలు పెట్రోల్ వాహనంలో పోయించుకుందామంటే, పది లీటర్లకు కనీసం పావు లీటర్ పెట్రోల్ తక్కువగా పోస్తున్నటువంటి సంగతిని మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. అలాగే, ఈ రాష్ట్రంలో ఏవైతే సివిల్ సప్లైస్ ద్వారా నడుస్తున్నటువంటి రేషన్ షాపు వున్నాయో, ఆ రేషన్ షాపులకు పెట్రోల్ బంకులకు సంబంధాలు వున్నాయి. ప్రతి రేషన్ షాపుల వద్ద నుండి తెల్ల రేషన్ కార్డులను పెట్రోల్ బంకు యజమానులు తీసుకుని లీటర్ ఒకటికి రూ.9.50 పైసల చొప్పున కిరోసిన్ ఈరోజున కొనుక్కొని, కొనే కిరోసిన్ రంగు కూడా ఈరోజున బ్లూ కలర్‌లో వస్తుంటే, ఒక కెమికల్‌లోని రెండు చుక్కలను బ్లూ కలర్ కిరోసిన్‌లో కలిపితే అది తెల్ల రంగుగా మారిపోతుంది. ఆ విధంగా ఈరోజున పెట్రోల్‌లో కలుపుతున్నారు. అలాగే చీప్ పెట్రోలైన నాప్తా పెట్రోల్‌ను కూడా అసలు పెట్రోల్ నందు కలిపి ఈరోజు పెట్రోల్ బంకుల యజమానులు అమ్మడం జరుగు తోంది. గౌరవ మంత్రివర్యులు (అ) ప్రశ్నకు సమాధానం క్రింద చెప్పినట్టుగా, 2004-05వ సంవత్సరం నుండి 2008-09 వ సంవత్సరం వరకు జంట నగరాలలో పెట్రోల్ బంకులపై లీగల్ మెట్రాలజి శాఖ నమోదు చేసిన

మొత్తం కేసుల సంఖ్య 31, 47, 35, 42, 39గా లెక్కలు చెప్పారు. అది ఒక్కటే గాకుండా, రాష్ట్రంలో ఈరోజున తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మొత్తం అనేక రేషన్ షాపుల్లో, మరియు సూపర్ బజార్లల్లో ఇంకా ఇతర షాపుల్లో కూడా అనేక ఎన్నో రకాలైన మోసాలు జరుగుతున్నాయి. కేవలం పెట్రోల్ బంకుల్లోనే గాకుండా ఇతర మిగితా సూపర్ బజార్లల్లో గానీ, వినియోగదారుల దుకాణాల్లో గానీ లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా వారు చేస్తున్నటువంటి మోసాలను గురించి ఎన్ని కేసులను ప్రభుత్వం నమోదు చేసిందో కూడా గౌరవ మంత్రి గారు చెబితే బాగుంటుందని నేను మీద్వారా వారిని కోరుతున్నాను. అలాగే, ఈరోజు శివారు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు తక్కువగా వుండడం వల్ల, ఎక్కడ పడితే అక్కడ కిరాణ షాపుల్లాగ, చిన్న, చిన్న కిల్లీ షాపుల దగ్గర కూడా ఆరు బయట టేబుల్ ఏర్పాటు చేసి సీసాల్లో మరియు డబ్బాల్లో పెట్రోల్‌ను అమ్ముతున్నటువంటి మాట వాస్తవమా? కాదా? తెలియజేయాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు,

శ్రీ జూపల్లి కృష్ణా రావు: అధ్యక్షా, టోటల్‌గా రాష్ట్రం మొత్తంలో ఈ లీగల్ మెట్రాలజీ డిపార్టుమెంటు ద్వారా పెట్రోల్ బంకుల పైన నమోదు చేసినటువంటి కేసులు మొత్తం కూడా.............................
ఉ.10.50

అధ్యక్షా, రాష్ట్రం మొత్తంలో లీగల్ మెట్రాలజీ డిపార్టుమెంటు ద్వారా పెట్రోల్ బంక్స్‌పై న కేసెస్ 921 రిజిష్టర్ అయినాయి. సమస్య ఏమంటే ఎన్ని కేసుల పెట్టిన కూడా ఎఫ్ఎస్ఎల్,ఫొరెన్సిక్‌న్ సైన్సు లేబరిటరీస్‌కు పంపిన తరువాత అడల్ట్రేషన్ వల్ల వచ్చిన శ్యాంపుల్సు పంపిన తరువాత ఈ ఎఫ్ఎస్ఎల్ వాళ్లు ఇచ్చిన రిపోర్టులో ఇవి అన్నీ with in the Bureau of Indian Standards limitations. వచ్చింది. కారణం ఏమంటే బిఐఎస్ఎల్ వస్తుంది. వేరియేషన్ అనేది అబ్‌నార్మల్ వేరియేషన్. దీని మూలంగా టోటల్‌గా కంట్రోల్ చేయలేకపోతున్నాము. దీనికి సంబంధించి గవర్నమెంటు ఆఫ్ ఇండియా కూడా దీనిని మళ్లీ రెక్టిఫై చేయాలని కోరడం జరిగింది. దీనికి సంబంధించి 2007లో,అట్లాగే రీసెంటుగా కూడా మళ్లీ ముఖ్యమంత్రిగారి ద్వారా ప్రధాన మంత్రిగారికి లెటరు వ్రాయడం జరిగింది. దీని పైన ఒక కమిటి కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. ఈయొక్క వేరియేషన్సు తగ్గిస్తే తప్ప మనకు కొంత ఈ సమస్య పరిష్కారం కాదు. అయినా కూడా ఉన్నటువంటి లిమిటెడ్ స్టాఫ్‌తో లీగల్ మెట్రాలిజి డిపార్టుమెంటు ద్వారా పెట్రోల్ బంక్సు ఒకటే కాదు. టోటల్‌గా అన్ని డిపార్టుమెంట్సు కలిపి ఈ ట్విన్‌సిటీస్‌లోనే 3076 కేసెస్ రిజిష్టర్ చేయడం జరిగింది. In the Hyderabad City, the total number of cases registered during 2008-09 is 3076. అట్లాగే ఆర్ ఆర్ డిస్ట్రిక్టులో 1366 కేసులు రిజిష్టర్ చేయడం జరిగింది. దీనికి స్పెషల్ స్టెప్సు తీసుకోవడం జరిగింది. ఈయొక్క లీగల్ మెట్రాలజీ, డైరక్టర్‌తో oil companies కలిపి కమిటి కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. ఈ కమిటి రిపోర్టు రాగానే ఈ ఎఫ్ఎస్‌యల్ వేరియోషన్సు తగ్గించే ప్రయత్నం జరుగుతుంది. తప్పకుండా ఈ యొక్క స్టాఫ్‌ని కూడా ఇంకా స్ట్రెంగ్తె న్ చేసి నెంబరు ఆఫ్ కేసెస్ కూడా, ఈ రైడ్స్ కూడా ఇన్‌క్రీజ్ చేసి We will reduce the adulterations.

**రాష్ట్రంలో సెల్‌ఫోన్ టవర్ల నిర్మాణం**

ప్రశ్న నెం.100 (515)

సర్వశ్రీ టి. ప్రకాష్‌గౌడ్(రాజేంద్రనగర్), టి. వెంకట బాలవర్ధనరావు(గన్నవరం), ఎం .నర్సింహులు(తుంగతుర్తి), ఎన్. అమరనాథరెడ్డి (పలమనేరు)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో అనేక సెల్‌ఫోను టవర్లు ఇటీవల కూలిపోయిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ;

ఆ) ఈ టవర్లను నిర్మించడానికి ముందు అనుమతులను ఇవ్వడానికి కట్టడాల డిజైన్ల ఆమోదానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యవిధానాల వివరాలు ఏమిటి;

ఇ) అనేక సెల్ కంపెనీలు సెల్‌ఫోన్ టవర్లను వాటి చుట్టూరా భద్రతా ఏర్పాట్లు చేయకుండా నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా ; అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ( శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి)

అ) కొన్ని భవనాలలో స్వల్ప పగుళ్లు ఏర్పడుతున్న కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.

ఆ) ప్రస్తుతం వున్న అన్ని ఇన్‌స్టాలేషన్లకు, భూమి ఆధారిత రూఫ్ టాప్ ఇన్‌స్టాలేషన్ల రెండింటికి సంబంధించి ప్రతిపాదిత ఇన్‌స్టాలేషన్లకు ఈ క్రింది షరతులకు లోబడి అనుమతినివ్వాలని ప్రభుత్వం అన్నీ మున్సిపాలిటీలు/మున్సిలు కార్పొరేషన్లు, అన్ని పట్టణాభివృద్ధి సంస్థలకు 27.2.2008 తేదీగల మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జి.ఓ.ఎం .ఎస్.నెం .183 ద్వారా ఉత్తర్వులను జారీచేసింది.

i) దరఖాస్తుదారు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలరు నుండి అవసరమయిన ఆమోదాన్ని పొందాలి.

ii) దరఖాస్తుదారు అగ్నిమాపక భద్రత, పిడుగులు వంటి వాటి నుండి రక్షణ కోసం ప్రత్యేక ముందు జాగ్రత్తలను తీసుకోవాలి.

iii) దరఖాస్తుదారు భవనానికి వాటిల్లే ఏదేని నష్టానికి ప్రజా భద్రతకు పూర్తిగా బాధ్యత వహిస్తాయని, చట్టబద్ధంగా చెల్లుబాటు అయ్యే అంగీకార పత్రాన్ని సమర్పించాలి.

iv) దరఖాస్తుదారు రూఫ్ టాప్ ఇన్‌స్టాలేషన్ల సందర్భంలో, చుట్టుప్రక్కల భవనాల యజమానుల నుండి, సంబంధిత భవన యజమాని నుండి నిరభ్యంతర ధృవపత్రాన్ని (ఎన్‌ఒసిని) తీసుకొని సమకూర్చాలి.

సెల్‌టవర్ ఇన్‌స్టాలేషన్లను ఆమోదిస్తున్న సమయంలో,పట్టణ స్థానిక సంస్థలు డిజైన్ల గురించి, భవనం, ఇన్‌స్టాలేషన్లు నిర్మాత స్థిరత్వం ఉండేటట్టు చూడడానికి సంబంధించ స్ట్రక్చరల్ ఇంజనీర్ నుండి ఒక ధృవపత్రాన్ని కూడా సమర్పించవలసిందిగా పట్టుబడుతున్నారు. గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అనుమతులను జారీచేయడానికి ముందు నిర్మాణ స్థిరత్వాన్ని ఇంజనీరింగు విభాగం పరిశీలిస్తుంది.

ఇ) లేదండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, ముఖ్యంగా ఈ సెల్ టవర్సు హైదరాబాదులోనే సుమారుగా 4 వేలు వున్నట్లుగా తెలుస్తోంది. అయితే బిల్డింగ్స్ మీద పెట్టడంవల్ల క్రింది బిల్డింగ్ క్రాక్ వస్తుంది. చుట్టుప్రక్కల వుండే ప్రజలకు దీనివల్ల రేడియేషన్ కూడా వుండి వాళ్లయొక్క ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగా ఇవాళ ప్రజలు అంతా భావిస్తున్నటువంటి విషయం .దీని విషయంలో రేడియేషన్ ఉండడానికి ఏదన్నా స్టడీ చేశారా? అసలు ఏంత దూరంలో రేడియేషన్ వుంటుంది. దాని వల్ల ఏవిధంగా ప్రజలకు నష్టం అని అంచనా ఏదైనా ప్రభుత్వం దగ్గర వుందా? బిల్డింగ్ మీద కట్టేదానికంటే గ్రౌండ్ మీద కట్టుకుంటే బాగుంటుందని ప్రజల అభిప్రాయం కనబడుతావుంది. కాబట్టి బిల్డింగ్ మీద కట్టే పద్ధతి కూడా తీసివేసి సరైనటువంటి విధివిధానలతోనే ఈ కార్యక్రమం వుంటే బాగుంటుంది. చాలా చోట్ల వేరే ఇళ్ల మీద పడిపోవడం వల్ల తీవ్ర నష్టం జరిగింది. ఎంత నష్టం
జరిగింది? ఎన్ని పడిపోయాయి? దీనికి పరిహారం ఏమి ఇచ్చారు? ఈ విషయాలు చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రం మొత్తంలో 6,169 సెల్‌టవర్సు వున్నాయి. ఇందులో భూమి మీద 926, రూఫ్ టాప్ టవర్సు 3,441 వున్నాయి. రూఫ్ టాప్ టవర్సు కాకుండా పోల్సులో కూడా కొన్ని వున్నాయి. ఇందులో1802 ఉన్నటువంటి విషయం ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఆరు సెల్యులార్ కంపెనీలకు సంబంధించిన సంస్థలకు 2,997 టవర్సు, ఇవాళ పోల్సు కాని రూఫ్ టాప్ టవర్సు కాని సెల్ టవర్సు కాని ఉన్నటువంటి విషయం . సెల్ టవర్సుపెట్టడం ప్రారంభించినప్పటి నుంచి ప్రభుత్వం అనేక మెమోల ద్వారా వీటికి ఎప్పటికప్పుడు పర్మిషన్ ఇస్తూ వచ్చింది. దీనికి సంబంధించి 1998లో టాటా కమ్యూనికేషన్ లిమిటెడ్ వారు అడిగిన దానికి మున్సిపల్ అథారిటీస్ కార్పొరేషన్ నుంచి ఒక మెమో ఇవ్వడం జరిగింది. దానిద్వారా టాటా కమ్యునికేషన్సు వాళ్లు సెల్ టవర్సు పెట్టుకోడానికి కొన్ని నిబంధనలతో ఇవ్వడం జరిగింది. దానిని కొంచెము మార్పు చేసి 2000 ఏప్రియల్‌లో టాటా టెల్లీ సర్వీస్ లిమిటెడ్‌కి మళ్లీ ప్రభుత్వం మెమో ద్వారా ఆదేశం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం మెమో ద్వారా 2001 ఫిబ్రవరిలో RELIANCEకి మరొక మెమో ఇస్తూనే దీనిని ఏర్పాటు చేసుకోడానికి వాళ్లకి ఇవ్వడం జరిగింది. 2001,మేలో సెల్యూలార్ లిమిటెడ్ అనే సంస్థకి సెల్ టవర్స్ ఏర్పాటు చేసుకోడానికి మనం అనుమతి ఇవ్వడం జరిగింది. అప్పట్లో వున్నటటువంటి కండిషన్సు నేను ముందే చెప్పాను. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలరు అప్రూవల్ ఉండాలని, లోకల్ అథారిటీస్‌కి దాని కన్‌సెంట్ లెటరు బిల్డింగ్ ఓనర్ నుంచి తీసుకోవాలని, Special

precautions for fire safety and lightening తీసుకోవాలని, No Objection Certificate from the Director of Fire Services దగ్గర నుంచి తీసుకోవాలని అటువంటి విషయం వాస్తవం . 2007లో మన హైకోర్టులో ఒక రిటపిటీషన్ వేయడం జరిగింది. smt. p. varalakshmi వీరి అపార్టుమెంటుపైన ఈ యొక్క సెల్ టవర్సు పెట్టిన దానివల్ల వాళ్ల అపార్టుమెంటు క్రాక్స్ డెవలప్ అవుతున్నాయని దీనివల్ల నష్టం జరుగుతుందనిచెప్పి వాళ్లు ఒక రిటపిటీషన్ కోర్టులో వేయడంవల్ల జి.హెచ్.ఎం .సి. అధికారులు అందరు ఆ అపార్టుమెంటుని తనిఖీ చేయడం, తనిఖీ చేసిన తరువాత ఈ అపార్టుమెంటుపైన ఏర్పాటు చేసిన సెల్ టవర్ని అక్కడ నుంచి తీసివేయడం కూడా జరిగింది. ఆ తరువాత ఎలాంటి కంప్లైట్సు లేవు. ఆమె కూడా ఆ రిటపిటీషన్ హైకోర్టులో విత్‌డ్రా చేసుకుంది.

ఉ.11.00

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ కార్పొరేషన్ పరిధిలో సెల్‌టవర్ పడిపోయిన సంఘటనలు, లేకుంటే వాటి వల్ల నష్టం జరిగినది ఏమేరకు అని అడిగారు. సెల్ టవర్స్ కార్పొరేషన్ పరిధిలో పడిపోయిన సంఘటనలు గాని, అటువంటి దానికి నష్టపరిహారం ఇచ్చిన విషయం గాని ప్రభుత్వం దగ్గర ఏమి సమాచారం లేదు.

MR. SPEAKER : Any study has been made about radiation?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, రేడియేషన్ ఎఫెక్ట్ వల్ల ఏమైనా నష్టం జరుగుతుందా, హాని జరుగుతుందా అని గౌరవ సభ్యులు అడిగారు. ఇది ప్రభుత్వం దృష్టికి రావడం జరిగింది. కొన్ని Electronic Media Channels ప్రచారం చేసినట్లు, పత్రికలలో కూడా దీని మీద కొంత ఆందోళనలు వున్నట్లు సమాచారం వచ్చిన వెంటనే ప్రభుత్వం ఫిబ్రవరి, 2009 నాడు Telecommuniction Engineering Centre, Government of India, Nuclear Fuel Complex, Department of Atomic Energy,Government of India , Ministry of Science and Technology, Government of India, ఈ మూడు సంస్థలకు కూడా ఒక Scientific report on transmission of radiation and harmful affect of electro magnetic field on human beings from cell towers, antennas, directly or indirectly to the public who are residing close vicinity of the towers అని చెప్పి వారిని అడగడం జరిగింది. అయితే మాకు ఒక సంస్థ నుంచి మాత్రం సమాధానం వచ్చింది. Telecommunication Engineering Centre, Government of India వాళ్ల దగ్గర నుంచి World Health Organisation రిపోర్టును గురించి దృష్టిలో వుంచుకొని Very low exposure level and research result collected to-day, there is no convincing scientific evidence from the week RS Signals, from base stations and wireless networks, cause adverse affect అని చెప్పి వాళ్లు చాలా ఖచ్చితంగా దీని గురించి ప్రభుత్వానికి పంపడం జరిగింది. అవసరమైతే గౌరవ సభ్యులకు ఈ లెటర్‌ను కమ్యూనికేట్ చేయడం కూడా జరుగుతుంది. మిగిలిన సంస్థలకు ఇంత వరకు ఎలాంటి సమాచారం రాలేదు.

## జీరో అవర్

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో ఈ రోజు శాంతి భద్రతల కోసం కాని, అన్ని రకాల సంబంధించినటువంటి పండుగలకు, కార్యక్రమాలన్నింటికి ప్రధానంగా పోలీసులు ఎవరైతే వున్నారో వారికి సంబంధించినటువంటి తీవ్రమైన పని ఒత్తిడితో అనేక రకాలైన ఇబ్బందులు ఉత్పన్నం అవుతున్నాయి. అందులో హోమ్ గార్డ్స్ గాని, కానిస్టేబుల్స్ గాని, ఇతర పోలీసులు గాని, ఈ రోజు సరైనటువంటి జీతాలు లేక పెరిగిన ధరలతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. హోమ్ గార్డ్స్‌కు ఈ రోజు రోజుకు రు.130 ఇస్తున్నాము. ఈ పోలీసులకు రోడ్ల మీద పండుగలకు, మిగతా ఫంక్షన్లకు రోజుల తరబడి డ్యూటీలు వేయడం, అక్కడ కనీస సౌకర్యాలు లేక ఇబ్బందిపడడం, అనారోగ్యానికి గురికావడం, ఈ రోజు టాయిలెట్స్ లేక, స్నానాలు లేక, ఫుడ్ కూడా సకాలంలో అందక పోలీసులు ఇబ్బంది పడుతున్నటువంటి ఈ నేపథ్యంలో ఈ రోజు చాలామంది డిప్రెషన్‌కు గురైపోయి, ట్రాన్స్‌ఫర్స్ లేక, ఇళ్లలో పండుగలు అయితే, పెళ్లిళ్లు అయితే వారు డ్యూటీల వల్ల పోలేకపోతున్నారు. రాష్ట్రంలో ప్రతిరోజు పోలీసులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ఎక్కడో ఒకచోట జరుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తక్కువగా వుండడంతో గంటల తరబడి డ్యూటీ చేయడంతో వాహనాల పొగ గాని, ఎండ గాని, పొల్యూషన్ గాని ఆ రకంగా ట్రాఫిక్ పోలీసులు అనారోగ్యానికి గురై ఈ రోజు వాళ్ల జీవన కాలం తగ్గుతున్న పరిస్థితి మనం చూస్తున్నాం. మూడు రోజుల క్రితం మన రాష్ట్రానికి చెందినటువంటి ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ మురళీనాథ్ అనేటటువంటి ఒక కానిస్టేబుల్ ఈ రోజు ఆర్డర్లీ అనే విధానం పేరు మీద ఢిల్లీకి వెళ్లి అక్కడ డ్యూటీ చేసి వస్తూ మధ్యప్రదేశ్‌లో చనిపోయిన సంఘటన ఈ రోజు రాష్ట్ర ప్రజలలో గాని, పోలీసులలో గాని తీవ్రమైన ఆందోళన, బాధ కలిగిస్తున్నది. కాబట్టి హత్యలు జరిగినా, ఏ పండుగ జరిగినా, బర్త్ డేలకు, ఈ రోజు అసెంబ్లీలో సభ్యులను సస్పెండ్ చేసినప్పుడు మార్షల్స్‌గా కూడా పోలీసులను ఉపయోగిస్తున్నాము. ఈ రోజు పోలీసులు లేకపోతే రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక గంట కూడా నడవనటువంటి పరిస్థితి వున్నది. ప్రముఖ పాత్ర పోషిస్తున్నటువంటి వారి గురించి మనందరం కూడా ఒక కమిటీ అయినా వేసి వారికి సంబంధించినటువంటి జీతాల పెరుగుదల కాని, వాళ్ల ఉద్యోగంలో సరైనటువంటి సౌకర్యం కల్పించే విషయంలో గాని, సరైనటువంటి సదుపాయాలు కల్పించి, వారికి సంబంధించినటువంటి కష్టాల నుంచి ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. ఒక వారంలో వారికి సమాధానం కూడా పంపుతాం దాని మీద తీసుకున్న చర్యల గురించి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి కాలువలకు నీళ్లు విడుదల చేసి చెరువులు నింపినట్లైతే గ్రౌండ్ వాటర్ పెరగడానికి అవకాశం వుంది. బత్తాయి తోటలు కూడా మొత్తం ఎండిపోతున్నాయి. మంచి నీళ్లకు కూడా ఇబ్బంది అవుతుంది. బోర్లలో వున్న వాటర్ లెవెల్ మొత్తం పడిపోవడం జరిగింది. అందుకనే శ్రీశైలం నుంచి కొంత నీరు తీసుకొని, కొంత నీటిని విడుదల చేసి గ్రౌండ్ వాటర్ లెవెల్ పెంచడానికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను. అంతా కూడా ఎండిపోతున్నది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడుమ కాలువలకు నీళ్లు విడుదల చేయాలి. అదేవిధంగా ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్ట్ ద్వారా కూడా నీళ్లు తీసుకోవడానికి అవకాశం వుంది. మేము ఇప్పుడు సాగునీరు అడగడం లేదు. త్రాగు నీరు పశువులకు నీళ్లు లేవు, మనుష్యులకు నీళ్లు లేవు. చాలా ఇబ్బంది పడుతున్నారు. 2 కిలోమీటర్ల నుంచి 3 కిలోమీటర్ల దూరము పోయి మంచినీళ్లు తీసుకొని వచ్చే పరిస్థితి వస్తా వుంది. అందుకే తక్షణమే ఒక నిర్ణయం తీసుకోండి. ఇది చాలా చిన్న కోరిక. కనీసం మంచినీళ్లు అందించడానికైనా అవకాశం లేదు. అక్కడ

నీళ్లు లేకపోతే అడిగే పరిస్థితి లేదు. డ్యామ్‌లో కూడా నీళ్లు వున్నాయి. త్రాగునీటి సమస్య పరిష్కారం చేయడానికి చెరువులు నింపండి. త్రాగునీటి సమస్య పరిష్కారం చేయండి. గ్రౌండ్ వాటర్ లెవల్ పెంచడానికి అది ఉపయోగపడుతుంది. కాబట్టి వెంటనే మంత్రి గారు ఇంజనీర్లతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకొని తక్షణమే నీళ్లు విడుదల చేసి ఆ త్రాగునీటికి కావాల్సినటువంటి ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాము. అదేవిధంగా ఈవేళ మూసి ప్రాజెక్టులో కూడా నీళ్లు లేవు. ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్ట్ ద్వారానే మూసి నదికి కూడా నీళ్లు అందించడానికి అవకాశం వుంది కాబట్టి, నల్లగోండ జిల్లాలో త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయడానికి కావాల్సిన నీళ్లు విడుదల చేయాలని, ఆ ప్రజలను ఆదుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని ఇరిగేషన్ మంత్రి గారికి చెబుతాను. దానికి సంబంధించిన సమాధానం కూడా పంపుతాం.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్(కూకటేపల్లి)ః అధ్యక్షా, జంట నగరాలలో గాని, రాష్ట్రములోని ఇతర పట్టణాలలో గాని జంతువుల వల్ల తీవ్రమైన హాని జరుగుతుంది. మూడు రకాల జంతువుల వలన హాని జరుగుతుంది.

1. మనకు పాలు ఇచ్చే గేదెలు 2. పందులు 3. ఊరకుక్కలు జంట నగరాలలో మీరు చూసినట్లైతే గేదెలకు ఇక్కడే దాణాను రాసూలెక్స్‌తో ఇరిగేట్ చేసి దాణా ఉత్పత్తి చేస్తున్నారు. అంటే మల మూత్రాలతో చేరింది, పారిశ్రామిక కాలుష్యం మొత్తం కూడా దాణాలోకి వచ్చి ఆ గేదెల శరీరములోకి ప్రవేశించి అక్కడ నుంచి ఆ పాలు త్రాగడం, ఆ పాల వల్ల ఇతర వ్యాధులు రావడం, విపరీతమైన విష పదార్థాలు చేరడం జరుగుతున్నది. ఆ ప్రాంతాలలో దోమలు విపరీతంగా పెరగడం, కాలుష్యం పెరగడం వల్ల పారిశుద్ధ్యానికి విఘాతం కలుగుతున్నది. అయినా పట్టించుకోనే పరిస్థితి లేదు.

అలాగే పందుల విషయంలో చాలా ప్రాంతాలలో నగరములో, బస్తీలలో పందులను పెంచుతున్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలకు తీవ్ర అసౌకర్యం. దోమలు, జూనోసిస్ అంటే పందుల నుంచి వచ్చే వ్యాధులు ఉదాహరణకు స్వైన్ ఇన్‌ఫ్లుయెంజా ఇటీవలనే మనం పూణెలో దాని గురించి విన్నాం. హైదరాబాదులో ఒక కేసు వచ్చినా అది పందుల వల్లనే వచ్చే అవకాశం వున్నది. ఇతర వ్యాధులైన స్ప్రెప్టోకాకల్, సూయి టైప్ 2 , కృశెల్లోసిస్, మెసెనియోసిస్, సల్మనల్లా, ఇంట్రోకాకస్ ఎన్నో రకాలైన వ్యాధులు బ్యాక్టీరియా వల్ల వచ్చే అవకాశం వున్నది. ఊర కుక్కలను కుక్కల మీద వున్న మమకారంతో మనం కేవలం స్టెరిలైజ్ చేసి నగరాలలో, పట్టణాలలో వదలివేస్తున్నాము. లక్షలాది పిల్లలకు ఇవి ప్రమాదకరంగా తయారు అయ్యాయి. వృద్ధులు మార్నింగ్ వాక్‌కు వెళ్లినా, మరోచోటికి వెళ్లినా చాలా భయంకరంగా వుంటున్నాయి. జంతువుల మీద మమకారం వుంచుకోండి. కాని, ఆ జంతువులను ప్రేమించే వాళ్లు వాళ్ల ఇళ్లల్లో పెంచుకోండి . కాని, ఊరకుక్కలను వీధులలో పెట్టి జంతువుల మీద భూత దయ అనే పేరుతో ప్రజలకు అపకారం చేయడం, ఇంత కంటే ప్రమాదం ఇంకొకటి లేదు. రాబిస్ వ్యాధి విపరీతంగా వ్యాప్తి చెందుతుంది. కాబట్టి ఈ మూడు రకాలైనటువంటి జంతువులను పందులు కాని, గేదెలు, ఆవులు, వూర కుక్కలు నగరాలలో లేకుండా చట్టాలు ఇప్పటికే వున్నాయి. కాని అమలులో లేవు. వాటిని పూర్తిగా నిర్మూలించకపోతే విపరీతమైన వ్యాధులు సోకే ప్రమాదం వున్నది.

For example from out of cattle—Salmonella infection, Toxins from industrial effluents, and many bacterial diseases,

from pigs—Swine Flue (HINI Flu) Streptococcal suis type II, Brucellosis, Yersiniosis ( Yersini enterocolitica), camjpylobacter, Salmonella entero bacteriaceal

and from Stray dogs—Tape worm, cysticercosis, ranbies etc.

ఈ నగరంలో గాని, రాష్ట్రములోని అన్ని పట్టణాలకు వర్తిస్తుంది. దయచేసి శ్రద్ధతో ఈ చర్య తీసుకోవాల్సిందిగా మునిసిపల్ శాఖ మంత్రి గారిని, వారి సిబ్బందిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నేను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులతో మాట్లాడి, తగిన చర్యలు తీసుకుంటానని సభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ.11.10

శ్రీ టి. విజయకుమార్ (విశాఖపట్నం-నార్త్): అధ్యక్షా, మొదటిసారి సభలో మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు తమరికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, సభలోని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఎన్.ఎమ్.ఆర్‌లుగా సుమారు 27 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. గతంలో సుమారు 30 మందికి పైబడి ఎన్.ఎమ్.ఆర్‌లుగా పనిచేస్తుంటే, 1994 సంవత్సరంలో 212 జి.ఓ ద్వారా వారందరిని రెగ్యులరైజ్ చేశారు. ఐదు సంవత్సరాల సర్వీసు పైబడి ఉన్నవారందరిని 25.11.1993 న 212 జి.ఓ ద్వారా రెగ్యులరైజ్ చేశారు. కాని, ఆనాటికి ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి కాని వారు, ఒకటి, రెండు నెలలు మాత్రమే తక్కువ సర్వీసు ఉన్నవారు రెగ్యులరైజ్ అవలేదు. కాని, ఆనాటి నుండి ఇప్పటి వరకు 15,16 సంవత్సరాలు పూర్తయినప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయలేదు. రెగ్యులరైజ్ చేయమని ప్రతి ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు. కాని, ఇప్పటివరకు ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ చేయలేదు. 1994 సంవత్సరంలో Act 2 / 94 ప్రకారం వీరందరిని రెగ్యులరైజ్ చేయలేమని తెలియపరచడం జరిగింది. ప్రస్తుతం ఉన్న 27 మంది ఎన్.ఎమ్.ఆర్‌లు వివిధ శాఖలలో ప్రభుత్వానికి రాయల్ సర్వీసును అందచేస్తున్నారు. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగస్తులకు భద్రత లేకుండా పోయింది. అక్కడి ఉద్యోగస్తులు అనారోగ్యానికి గరయినా, కాలం చేసినా వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉంది. ప్రస్తుత ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. అందులో భాగంగా, భవన కార్మికులకు సంస్థను ఏర్పాటు చేసి తద్వారా కేంద్రప్రభుత్వం మరియు రాష్ట్రప్రభుత్వం సహాయం చేస్తున్న మాట తమరికి తెలిసినదే. డెయిలీ వేజెస్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పి.ఎఫ్ కట్ అయ్యే అవకాశం ఉంది కాని, 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న 27 మంది అర్హత ఉన్న ఉద్యోగస్తులకు మాత్రం పి.ఎఫ్ కూడా లేదు. వారిని రెగ్యులరైజ్ చేయడం వల్ల ప్రభుత్వానికి ఆర్థికపరంగా ఎటువంటి అదనపు భారం ఉండదు. నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వారికి ఇచ్చే అవకాశం ఉంది. లోయస్ట్‌గ్రేడ్‌లో వీరిని రెగ్యులరైజ్ చేసినట్లయితే వారికి తక్కువ జీతాలను కార్పొరేషన్ ఇచ్చే అవకాశం ఉంటుంది. పెద్దమనస్సుతో ప్రభుత్వం వీరందరినీ రెగ్యులరైజ్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారితో చెప్పి, వారు తీసుకోబోయే చర్యల గురించి సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ కె. రామ్‌భూపాల్ రెడ్డి (పాణ్యం): అధ్యక్షా, తిరుపతి ఆయుర్వేదిక్ కళాశాలలో 36 పి.జీ సీట్లు శాంక్షన్ అయ్యాయి. మొదటి కౌన్సిలింగ్‌లో విద్యార్థులెవ్వరినీ తీసుకోలేకపోయారు. కనీసం ఈ సంవత్సరం జరిగే రెండవ కౌన్సిలింగ్‌లో అయినా, ఖచ్చితంగా ఆ 36 మంది విద్యార్థులకు పి.జి సీట్లు వచ్చే ఏర్పాటు చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, హెల్త్ మినిస్టర్ గారికి తెలియచేస్తాం. He will get a reply also.

డా.ఎస్. శైలజానాథ్ (సింగనమల): అధ్యక్షా, నేను వైద్య, విద్యా శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం గురించి అడుగుతున్నాను. అనంతపురం మెడికల్ కాలేజీ కష్టాల్లో పడింది. కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాకు అది చాలా ప్రధానమైన ఆసుపత్రి. ఆ ఆసుపత్రికి రోజుకు దాదాపు 1500 మంది రోగులను ఓ.పిలో పరీక్షిస్తారు. అయితే ఇంత పెద్ద హాసిటల్ కమ్ టీచింగ్ హాస్పిటల్‌లో టీచర్లు లేకపోవడం ఒక సమస్య అయితే, 300 పడకల ఆసుపత్రి నుండి 500 పడకల ఆసుపత్రిగా మార్పు చేయుటకు జి.ఓ ఇష్యూ అయింది. కాని, మూడు సంవత్సరాలుగా, అందుకు సంబంధించిన డబ్బులు మాత్రం అలాట్ కావడం లేదు. దయచేసి ఆ ఆసుపత్రి డెవలప్‌మెంట్‌కు ఉపయోగపడే విధంగా, కరువు ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా, 500 పడకల ఆసుపత్రి హోదాకు తగ్గట్లుగా, ఆసుపత్రికి సంబంధించిన పోస్టులను భర్తీ చేయమని, బడ్జెట్ నిధులను కూడా అలాట్ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. తద్వారా మెడికల్ కళాశాల చాలామందికి ఉపయోగంలోకి వస్తుంది.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి తాండూరు: అధ్యక్షా, హైదరాబాదు నగరంలో భోలక్‌పూర్‌లో కలుషిత నీరు త్రాగడం వల్ల మూడు నెలల క్రితం 14 మంది చనిపోయారు. 300 మంది ఆసుపత్రి పాలయ్యారు. అది మరచిపోక ముందే, నిన్న కూడా భోలక్‌పూర్ డివిజన్లో ఇందిరానగర్, మహాత్మాగాంధి నగర్ ప్రాంతంలో అర్చన, వైష్ణవి అనే మహిళలతోపాటు 1-4-586/12 అనే ఇంటి నెంబరు చుట్టు పక్కన ఉన్న వారు కూడా ఆసుపత్రులలో వైద్య నిమిత్తం చేరారు. కలుషిత నీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపాలిటీలో 24 గంటలూ మంచినీరు ఇస్తున్నామని ముఖ్యమంత్రిగారు తెలిపారు. హైదరాబాదులో కూడా మంచినీరు ఇస్తామని హామి ఇచ్చారు. పైప్ లైన్లన్నీ పగిలిపోయి స్థానిక ప్రజలకు చాలా ఇబ్బంది అవుతోంది. స్థానిక ఎమ్. ఎల్. ఎ మణెమ్మగారు కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. అక్కడి అధికారులు కూడా ఒప్పుకోవడం జరిగింది. అధికారులైన డి.జి.ఎమ్ రాజశేఖర్ గారు, మాణిక్యరెడ్డిగారు కూడా భోలక్‌పూర్‌ను సందర్శించడానికి వెళ్లారు. అక్కడ పైపులన్నీ పగిలిపోయి ప్రజలకు ఇబ్బంది అవుతోంది. ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నగరవాసులకు మంచినీరు అందించలేక పోతున్నారు కాబట్టి తమరు అనుమతిస్తే, సభలోని

కొంత మంది సభ్యులందరం కలసి ఆ ప్రదేశానికి వెళ్లి చూసి వస్తాం. ఆ తర్వాత తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కలుషిత నీటి నివారణకు ప్రభుత్వం సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకున్నాం. తగిన చర్యలు తీసుకొని సభ్యులకు తెలియచేస్తాం.

శ్రీ జి. కమలాకర్ (కరీంనగర్)ః అధ్యక్షా, నేను వెనుక బెంచిలో కూర్చున్నందుకు నాకు ఇప్పుడు వచ్చేఅవకాశం కూడా వెనక్కి పోతుందనుకున్నాను. కాని మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అడ్మినిస్ట్రేషన్ కంటే విభిన్నంగా వ్యవహరిస్తోంది గతంలో ఇది మున్సిపాలిటీగా ఉండేది. తర్వాత దానిని కార్పొరేషన్‌గా మార్చారు. కార్పొరేషన్ అయిన తర్వాత అయినా నిధులొస్తాయని ప్రజలందరూ ఆశ పడ్డారు. కాని నిధులు, విధులు రాలేదు. విధులు చేయడానికి ఎక్కడా కూడా తగిన సంఖ్యలో ఆఫీసర్లు లేరు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ చట్టాలు పనిచేయవు. కరీంనగర్ కార్పొరేషన్లో ఏకపక్ష నిర్ణయం అమలవుతోంది. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సంవత్సరానికి ఒకసారి కూడా మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ జరగదు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చట్టాలు అమలు చేసే కమీషనర్ లేడు.

ఉ.11.20

ఈ కార్పొరేషన్‌లో ఇంతవరకూ ఏ కమిషనరూ నిలకడగా లేడు. నేను కార్పొరేటర్‌గా వున్న 4 సంవత్స రాల కాలంలో 5 మంది కమిషనర్సు పదవీ విరమణ చేసి వెళ్లారు. మా కార్పొరేషన్‌కు వచ్చే వాళ్లు వృద్ధాప్యంలో వున్నవాళ్లు. పూర్వం కాశీకి పోయిన వాడు కాటికిపోయిన వాడితో సమానం అనేవారు. మా కరీంనగరు కార్పొ రేషనుకు రెండు మూడు నెలల్లో రిటైరయ్యే వాళ్లు వస్తున్నారు. ఏసిబి రెయిడ్సు కేసుల్లో శిక్ష పడబోయేవాళ్లని కరీంనగరు కార్పొరేషనుకు పంపుతున్నారు. కార్పొరేషన్ హోదా రాగానే ఐఎఎస్ కమిషనర్ వస్తాడనుకున్నాం. అడ్మినిస్ట్రేషన్ ఇంప్లిమెంటేషను సక్రమంగా జరగాలంటే, చట్టాలు సక్రమంగా అమలు జరగాలంటే , సిటిజన్స్ ఛార్టర్ సక్రమంగా పని చేయాలంటే దయచేసి ఒక ఐఎఎస్ అధికారిని కమిషనర్‌గా అపాయింట్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే మా కరీంనగర్ టౌన్‌లో బర్నింగ్ ఇష్యూ వాటర్ సమస్య.

మిస్టర్ స్పీకర్ : కమలాకర్ గారూ, మీరు కొత్త సభ్యులు. జీరో అవర్లో ఒక సమస్య గురించే ప్రస్తా వించాలి.

శ్రీ జి. కమలాకర్ : గౌరవ ముఖ్యమంత్రి గారు 24/7 వాటర్ ఇస్తామని చెప్పారు. కాని కరీంనగర్ కార్పొరేషనులో వాటర్ స్కేర్‌సిటీ వుంది అధ్యక్షా. మానేరు నది నుంచి కరీంనగరుకు వాటర్ ఇచ్చేవారు. కాని

అక్కడ డెడ్‌స్టోరేజి వుంది, అక్కడ నుండి వాటర్ ఇవ్వడం జరుగుతోంది. నేను కోరేది, మాకు త్రాగునీటికి సమస్య లేకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేయాలని కోరుతున్నాను. అక్కడ డెడ్ స్టోరేజికి వచ్చింది, కరీంనగర్ ప్రజలకు రాబోయే కాలంలో వాటర్ స్కేర్‌సిటీ రాకుండా చూడాల్సిన బాధ్యత గవర్నమెంటుదని కోరు తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, కరీంనగరు కార్పొరేషను గురించి వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. మినిస్టరు గారు వారికి రిప్లయి పంపిస్తారు.

శ్రీ ఎ. రాంబాబు (గిద్దలూరు): అధ్యక్షా, మా గిద్దలూరు నియోజకవర్గంలో గవర్నమెంటు హాస్పిటల్‌లో పని చేస్తున్న డాక్టర్ రంగారావు గారు తేది 1-6-09 నాడు గిద్దలూరు కమ్యూనిటీ హాస్పిటల్‌లో స్కానింగ్ మెషీన్‌ను ఓపెన్ చేయడానికి శాసన సభ్యుడిగా నన్ను ఆహ్వానించారు. తర్వాత ఆసుపత్రి పరిసర ప్రాంతాలన్నీ తిరిగి చూపించారు. అక్కడ ఉన్న క్వార్టరు ఖాళీగా ఎందుకు వుందని అడిగితే అది రిపేరులో వుందని, అందువల్ల ఖాళీగా వుందని అన్నారు. తర్వాత జరిగిన అభివృద్ధి కమిటీ మీటింగులో తాను 6 సంవత్సరాల నుంచి పని చేస్తున్నానని, ఏ ఒక్కరూ ఇక్కడ ఎందుకు నివాసం ఉండటం లేదని నన్ను అడిగిన వారు లేరు అన్నారు. కాని ఈ రోజు కొత్తగా వచ్చిన శాసనసభ్యుడు క్వార్టరు ఎందుకు ఖాళీగా వుందని, ఎందుకు నివాసం ఉండటం లేదని అడుగుతున్నారని వారు తమ సహజ ధోరణిలో ఒక శాసన సభ్యుడని, 2 లక్షల మంది వోటర్లకు ప్రతినిధి అనే విషయం కూడా మరిచిపోయి, తన ఇష్టానుసారం మాట్లాడి, ప్రవర్తించి, నన్ను చాలా అసహ్యంగా కించపర చడం జరిగింది. మరునాడు ఆ జిల్లా అన్ని పేపర్లలో ఈ విషయం రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : ఒక్క విషయం. ఇది జీరో అవర్. ఎమ్మెల్యే గౌరవానికి భంగం కలిగినపుడు you give a complaint in writing. నాకివ్వండి. I will send it to the District Collector and get an answer for that.

శ్రీ ఎ. రాంబాబు : రెండు పర్యాయాలు దీని మీద కంప్లయింట్ ఇచ్చినప్పటికీ ఈ రోజు వరకూ ఎలాంటి చర్యా తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు రిటెన్‌గా నాకు కంప్లయింట్ ఇవ్వండి. నేను కలెక్టర్ నుంచి నేరుగా సమాధానం తెప్పించుకుంటాను.

శ్రీ ఎ. రాంబాబు : రెండు లక్షల మంది ఓటర్లకు ప్రతినిధినై వుండి, కులాలకు, మతాలకు అతీతంగా పెట్టుకున్నాం సార్. కనీసం ఒక శాసన సభ్యునిగా నాకు జరిగిన అవమానానికి ఎంక్వయిరీ కూడా చేయించుకో లేని నిస్సహాయ స్థితిలో వుంటే నా నియోజకవర్గ ప్రజలకు, ఓటర్లకు నేనేం ఆన్సర్ ఇచ్చుకోగలను అలోచించండి అధ్యక్షా. ఆ కోఆర్డినేటరు గారు కూడా ఎన్ని కంప్లయింట్సు ఉన్నా ఈ రోజు వరకూ పట్టించుకోకుండా వున్నారు. ఇంత హీనమైన పరిస్థితిలో ఒక శాసన సభ్యునిగా నేను వున్నానంటే నా పరిస్థితి ఏమిటో ఆలో చించండి సార్.

మిస్టర్ స్పీకర్ : రాంబాబు గారూ, మీరు నాకు రిటెన్‌గా పంపించండి. I will get a report from the Collector.

( ప్రజారాజ్యం పక్షానికి చెందిన పలువురు గౌరవ సభ్యులు లేచి తమ శాసన సభ్యుడికి న్యాయం చెయ్యాలని డిమాండు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : ప్రొసీజర్ నేను క్లియర్‌గా చెప్పాను. Please, all of you take your seats. I am trying to guide you in that aspect. Please sit down. అక్కడ ఏమి జరిగిందో నాకు రిటెన్ కంప్లయింట్ ఇవ్వండి. కలెక్టరు నుంచి నేను రిపోర్టు తెప్పించుకుని, I will get back to you. There is a procedure. We have got Privilege Committee. ప్రివిలేజ్ వయొలేట్ చేసివుంటే ప్రివిలేజ్ కమిటీకి పోతుంది. మీరు నాకు రిటెన్ కంప్లయింట్ ఇవ్వండి. నేను కలెక్టరు నుంచి రిపోర్టు తెప్పించుకుంటాను. కూర్చోండి. That is the procedure to be followed.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, ఈ రోజు ఉదయం నేను గౌరవ కార్మిక శాఖ మంత్రి గారికి రెండు రిప్రజెంటేషన్సు ఇచ్చాను. ఒకటి – నెల్లిమర్లలో జూట్‌మిల్లులో పనిచేసే కార్మికులకు సంబంధించి. రెండవది – పాల్వంచలో 6వ దశ కరెంటు ఉత్పత్తి చేసే దానిలో కాంట్రాక్టరు వద్ద పని చేస్తున్న డెయిలీ వేజెస్ కార్మికుల గురించి. రెండూ ప్రస్తావించే అస్కారం లేకపోయినప్పటికీ, పాల్వంచలో 6వ దశ కరెంటు ఉత్పత్తి చేసే దానిలో ఇద్దరు కాంట్రాక్టర్లు ఉన్నారు అధ్యక్షా. ఒకటి బిజెఆర్. రెండవది బిహెచ్ఇఎల్. బిజెఆర్‌లో గత 20 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారంటే, కేవలం మా డెయిలీ వేజెస్‌గా ఏవైతే డబ్బులు ఇస్తున్నారో వాటిని పెంచండి. ఆ పెంచడం కూడా గవర్నమెంటు వద్ద ఉన్న 107 నెంబర్ జీవో ప్రకారం పెంచమని సమ్మె చేస్తూ వున్నారు. ఈ బిజెఆర్‌లో 2300 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఆ కంపెనీ వారు పెంచడానికి ముందుకు వచ్చారు అధ్యక్షా పెంచడానికి. ఇంకొక కంపెనీ బిహెచ్ఇఎల్. అది గవర్నమెంటు అండర్‌టేకింగ్. దానికి సబ్‌కాంట్రాక్టరు ఉన్నారు. దానిలో 300 మంది కార్మికులున్నారు. దీనిని అమలు చేయకుండా వారు తాత్సారం చేస్తున్నారు. గౌరవ మంత్రి గారికి ఈ రెండు రిప్రజెంటేషన్సు ఇచ్చాను. వీటికి పాజిటివ్‌గా స్పందించి వెంటనే అమలు అయ్యేలా చూడాలని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : ఇప్పుడే గౌరవ సభ్యులు ఇచ్చారు. తప్పకుండా చర్య తీసుకుంటాం అధ్యక్షా.

SRI AHMAD BIN ABDULLAH BALALA: Through you I would like to bring to the notice of the Chair, that ......

**جناب احمد ابن عبداللہ بلعلہ**: جناب اسپیکر صاحب! کل جاگنے کی رات (شب براءت) تھی۔ میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ کل رات برقی سربراہی کا نظام پوری طرح ٹھپ تھا۔ منسٹر اقلیتی بہبود اس وقت مکہ مسجد ہی میں موجود تھے، اور برقی سربراہی مسدود ہوگئی۔ چونکہ رمضان کا مہینہ قریب آرہا ہے، میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ لمبنی پارک اور مکہ مسجد میں ماضی میں پیش آئے بم دھماکوں کے پیش نظر وہ صیانتی انتظامات فراہم کرے، اور خاص طور سے پتھر گٹی، نیاپل اور شاہ علی بنڈہ علاقوں میں میٹل ڈیٹکٹرس اور کیمرے نصب کرے۔ رمضان کے پیش نظر میں یہ بھی کہنا چاہوں گا کہ راشن دکانوں کے ذریعہ شکر اور دیگر ضروری اشیاء رمضان کے ابتداء حصہ ہی سے سربراہ کئے جائیں تا کہ لوگوں کا فائدہ ہو۔ رمضان میں دودھ کا زیادہ استعمال ہوتا ہے، میں چاہتا ہوں کہ اس موقع پر دودھ سب کو ملے۔ میں محکمہ صحت اور بلدیہ کو توجہ دلانا چاہتا ہوں کہ پرانے شہر میں دودھ کے پاکٹوں میں کیڑے مار ادویہ ملائی جارہی ہیں، اس کا بھی جائزہ لیا جائے، تا کہ اچھی سے اچھی غذا لوگوں کو فراہم کی جاسکے۔ برقی کی مسلسل سربراہی کے لئے بھی تیقن دیا جائے۔ سڑکوں پر ڈرینج کا گندا پانی بہہ رہا ہے، اور صفائی کے انتظامات میں محکمہ بلدیہ پوری طرح ناکام ہو چکا ہے۔ رمضان میں ٹریفک کے بہاؤ کا بھی موثر انتظام کیا جائے، اس لئے کہ رمضان میں ٹریفک زیادہ جام ہوتی ہے۔ رمضان کے انتظامات کے سلسلہ میں چیف منسٹر صاحب خود جائزہ اجلاس طلب کرتے ہیں، لیکن اس اجلاس میں کئے گئے فیصلوں پر عمل آوری رمضان کے بعد ہوتی ہے، جس سے لوگوں کو کوئی فائدہ نہیں ہوتا۔ میں چاہوں گا کہ وہ اجلاس ابھی طلب کیا جائیں تا کہ رمضان کے پورے انتظامات کو قطعیت دی جاسکے۔ شکریہ۔

SRI DANAM NAGENDER: We have already issued necessary instructions to all the Departments in connection with Ramzan to provide all the facilities and also to address the problems, if any. సార్ అందరికీ నేను చెబుతున్నాను. రంజాన్‌లో అన్ని ఫెసిలిటీస్ యిస్తాము. రంజాన్‌కు సంబంధించి 13 వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారి ఛాంబర్‌లో మీటింగ్ వుంది సార్.

ఉ. 11.30

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మన రాష్ట్రంలో లక్షలాది మంది అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులున్నారు. అయితే, వారు ఈ రోజు కనీస వేతనాలు కూడా లేక తీవ్ర మైన ఆందోళనకు గురవుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల వల్ల, కనీస వేతనాలు లేక వారు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఈ రోజు ఏర్పడింది. వివిధ వృత్తులలో అసంఘటిత కార్మి కులు 20 లక్షలకు పైగా వున్నారు. మన ప్రభుత్వ రంగ సంస్థలలో అయిదున్నర లక్షల మందికి పైగా కంటింజెన్సీ, కాంట్రాక్టు లేబర్ పేరుతో పనిచేసే వారున్నారు.

అంతేకాదు గల్ఫ్ దేశాలు, ఇతర దేశాలకు ఉద్యోగాల కోసం వలస పోయినటువంటి మన ప్రజలు అక్కడ ఉద్యోగాలు కోల్పోయి తిరిగి యిక్కడకు వస్తున్నారు. ఈ విధంగా అసంఘ టిత కార్మికులుగా పనిచేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఈ అసంఘటిత కార్మికులకు యిస్తున్న కనీస వేతనాన్ని రూ. 10 వేల 500 యిచ్చే విధంగా జీవో తీసుకు రావాలని కోరుతూ, మొన్న ఎఐటియుసి నాయకత్వంలో 10 వేల మంది వచ్చి మన మంత్రి గారికి మెమొరాండం ఒకటి

యివ్వడం జరిగింది.  మన రాష్ట్రంలో వున్న ఈ అసంఘటిత కార్మికులకు యిచ్చేటువంటి  కనీస వేతనాలను రూ. 10 వేలకు పైగా వుండే విధంగా  ప్రభుత్వం తగు చర్యలు తీసు కోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రామిరెడ్డి వెంకట రెడ్డి :  అధ్యక్షా,  నిన్ననే గౌరవ సభ్యులు నాకు చెప్పడం జరిగింది. తప్ప కుండా దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి వారికి చెప్పడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : వారికి సమాధానం పంపించండి. You see that answer is sent by your Department.

శ్రీ కె.ఇ. ప్రభాకర్(పత్తికొండ) : అధ్యక్షా, అవకాశం  యిచ్చినందుకు చాలా సంతోషం .   ఈ ప్రభుత్వాన్ని నేను అర్థం చేసుకున్నాను.  ఈ  ప్రభుత్వం యిప్పటికైనా సర్దారు గౌతు లచ్చన్న గారి శత జయంతి ఉత్సవాలు చేస్తున్నారు.  రేపు 16 వ తేదీకి  సర్దారు గౌతు లచ్చన్న గారి శత జయంతి ఉత్సవాలు చేస్తున్నారు.  నా రిక్వెస్టు ఏమిటంటే  మా శ్రీకాకుళం జిల్లాకు  సర్దారు గౌతు లచ్చన్న గారి పేరు పెట్టాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే వారు  స్వాతంత్ర్య సమర యోధుడు.  బి.సి. ల ఆరాధ్య దేవత.  చాలా జిల్లాలకు చాలా మంది పేర్లు పెట్టారు. నేను కంపేర్ చేయడం లేదు. ఉదాహరణకు నెల్లూరు జిల్లాకు  పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టారు.  రంగా రెడ్డి  జిల్లాకు, ప్రకాశం జిల్లాకు  కూడా  ఆ పేర్లు పెట్టారు.  అదే విధంగా  మా శ్రీకాకుళం జిల్లాకు కూడా సర్దార్ గౌతు లచ్చన్న గారి పేరు పెడితే బాగుంటుందని నేను రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా దాని గురించి మేము  ఆలోచన చేస్తాము.

శ్రీ ఎ. కృష్ణ మోహన్ (చీరాల): అధ్యక్షా, ముందుగా నాకు అవకాశం యిచ్చినందుకు ధన్య వాదాలు తెలియజేస్తున్నాను.  నేను అడగబోయే ప్రశ్న చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ అధ్యక్షా.  గత  4 రోజులుగా ప్రయత్నం చేస్తుంటే ఈ రోజు అవకాశం వచ్చింది.  గత రెండు రోజులుగా తెలుగు దేశం వారు చేసినటువంటి  గొడవ వల్ల నాకు అవకాశం రాకుండా పోయింది.

MR. SPEAKER: You are a youngster.  Please get into the subject. మీరు కరెక్టుగా పాయింట్‌గా మాట్లాడండి.

శ్రీ  ఎ. కృష్ణ మోహన్ : అధ్యక్షా, నిన్నటి గురించి  ప్రస్తావించినట్లైతే సంబంధిత శాఖా మంత్రి గారు  పొన్నాల  లక్ష్మయ్య  గారు  కానీయండి.    నా  ప్రక్కనున్న  ప్రక్క  నియోజక  వర్గాలకు

సంబంధించిన ఎమ్మెల్యేలు గాదె వెంకట రెడ్డి గారు, దగ్గుపాటి వెంకటేశ్వర రావు గారు కూడా వుండే వారు. ఈ రోజు యిచ్చినందుకైనా సంతోషం .

అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో రొంపేరు డ్రెయిన్ అనేది చాలా ఇంపార్టెంట్ డ్రైన్. ఇది ప్రకాశం జిల్లాలో ఉత్తరం భాగంలో వుంటుంది. ఈ డ్రైనుకు సంబంధించి ప్రత్యక్షంగా 70 వేల ఎకరాల సాగు భూమికి సంబంధించి పరీవాహక ప్రాంతమే కాకుండా, పరోక్షంగా కొన్ని లక్షల ఎకరాల వేస్టు వాటరే గాని, వర్షాలు కురిసినప్పుడు వచ్చేటువంటి వేస్టు వాటరంతా కూడా ఈ డ్రైన్ ద్వారానే సముద్రంలోకి పోయేటువంటి పరిస్థితి వుంది. ఎందుకంటే మా ప్రాంతం సముద్ర తీరానికి ఆనుకుని వున్న ప్రాంతం . ఈ రొంపేరులో లెఫ్ట్ఆర్మ్ మరియు రైట్ ఆర్మ్ అని రెండు డ్రైన్సు వున్నాయి. లెఫ్ట్ ఆర్మ్‌లో గుంటూరు జిల్లాలో వున్న పేర్లీ డ్రైన్ ద్వారా పాండురంగ పురం వద్ద సముద్రంలో కలుస్తుంది.
రైట్ ఆర్మ్‌లో ఆలేరు, అద్దేరు, ఎమిలేరు, స్వర్ణ డ్రైను , మద్దిరాల , వేటపాలెం స్ట్రైట్‌కట్ యివన్నీ కలిపి
పెద్దపల్లి పాలెం దగ్గర సముద్రంలో కలుస్తాయి. ఈ డ్రైన్‌ని 1992-93 సంవత్సరంలో సిఆర్‌పి వరల్డు బ్యాంకు గ్రాంటుకింద తవ్వడం జరిగింది. సిఆర్‌పి గ్రాంట్ అంటే అది కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు సుమారు 18 సంవత్సరాల క్రితం దీనిని తవ్వితే ఈ రోజు అది పూర్తిగా పూడిపోయి, గత 5 సంవత్సరాల కాలంలో పంటలు పండించుకుని రాష్ట్రం మొత్తం రైతులు దిగుబడిని ఇంటికి తీసుకుని వెళితే , మా ప్రాంతంలో వున్న రైతులు మాత్రం ఓగినీ వరదలు , కైముఖీ వరదలకు గానీ , మొన్న 2008 లో వచ్చిన అకాల వర్షాల వల్ల చాలా యిబ్బందులు పడ్డారు. గతంలో వచ్చిన ఓగినీ వరదల సందర్భంలో ముఖ్యమంత్రి గారు అక్కడకు పర్యవేక్షణకు రావడం జరిగింది. వారు వచ్చి వారు ప్రత్యక్షంగా అక్కడి పరిస్థితులను చూడటం జరిగింది. రెవిన్యూ మంత్రి గారు కూడా చూశారు. సార్ ఆ డ్రైన్‌కు మోడ్రనైజేషన్ నిమిత్తం రూ. 236 కోట్లు కేటాయించారు. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ కూడా యివ్వడం జరిగిందని గత సంవత్సరం మా మంత్రి గారు రోశయ్య గారి ద్వారా తెలుసుకోవడం జరిగింది. అయితే ఈ రోజుకూ దానికి సంబంధించిన టెండర్సుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేయడం గాని , తవ్వేటువంటి అవకాశం రాలేదు. మరో చిన్న రిక్వెస్టు ఏమిటంటే ప్రకాశం జిల్లాలో ఎన్.ఎస్.పి కెనాల్ గాని , కృష్ణా వెస్టన్ డెల్టా దిగువ నుండే ప్రాంతం అధ్యక్షా. అరకొర పంటలు పండించుకునే ఈ ప్రాంతంలో వున్నటువంటి డ్రైన్సే పూడి పోతే , వచ్చినటువంటి దిగుబడులు ఇళ్లకు చేరకపోతే రైతులు పూర్తిగా యిబ్బంది పడే అవకాశం వుంది. కాబట్టి పంటకు నీరు ఎంత ముఖ్యమో ఈ డ్రైన్‌ను తవ్వడం కూడా అంత ముఖ్యమని , కాబట్టి సాధ్యమైనంత తొందరగా ఈ డ్రైన్సును త్రవ్వించి మా నియోజక వర్గంతోబాటు యిటు పరచూరు గాని, గాదె వెంకట రెడ్డి గారికి సంబంధించిన బాపట్ల నియోజక వర్గంలో వున్న వేలాది,లక్షలాది చిన్న

సన్న కారు రైతులకు న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా రిక్వెస్టు చేస్తూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి చెప్పి, తీసుకోబోయే చర్యల గురించి కూడా చెప్పడం జరుగుతుంది.

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy of the Notification issued in G.O.Ms.No. 20 Industries and Commerce (Tex.) Department, dated 29.01.2009, as required under Section 6 of the Andhra Pradesh Relief Undertakings (Special Provision) Act, 1971.

2. A copy of the 21st Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2007-2008, as required under Section 619(3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ తీర్మానములు

### 1. ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక

DR. Y.S. RAJASEKHARA REDDY: Sir, I beg to move:

(1) "That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2009-2010, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2009-2010, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

(PAUSE)

MR. SPEAKER: The Motion was adopted.

### 2. అంచనాల సమితి సభ్యుల ఎన్నిక

DR. Y.S. RAJASEKHARA REDDY: Sir, I beg to move:

(2) "That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2009-2010, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2009-2010, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

(PAUSE)

MR. SPEAKER: The Motion was adopted.

## 3. ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక

DR. Y.S. RAJASEKHARA REDDY: Sir, I beg to move:

(3)"That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2009-2010, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2009-2010, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

(PAUSE)

MR. SPEAKER:The Motion was adopted.

## ప్రకటన

In accordance with the regulations made by me for the Conduct of Elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2009-10.

| | |
|---|---|
| i) Last date for filing of Nominations: | Upto 3.-00 PM on 17.08.2009 (Monday) |
| ii) Date for scrutiny of Nominations: | at 11.00 AM on 19.08.2009 (Wednesday) |
| iii) Last Date for withdrawal of candidatures: | Upto 3.00 PM on 21.08.2009 (Friday) |
| iv) Date on which a poll shall, if necessary, be held: | From 9.00 AM to 2.00 PM on 28.08.2009 (Friday) |

Now Tea Break for ten minutes.

(The House then adjourned for Tea at 11.39 AM)

(AFTER THE TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 11.55 A.M. WITH THE HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

## లఘు చర్చ

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి

MR.DEPUTY SPEAKER: Time allotted for Short Discussion on Rise in Prices of Essential Commodities is two hours. Time allotted party wise is as follows.

| | | |
|---|---|---|
| Indian National Congress | - | 30 minutes |
| Telugu Desam Party | - | 20 minutes |
| Praja Rajyam Party | - | 08 minutes |
| Telangana Rastra Samithi | - | 08 minutes |
| AIMIM | - | 05 minutes |
| CPI | - | 05 minutes |
| BJP | - | 05 minutes |
| CPI(M) | - | 05minutes |
| Lok Satta | - | 05 minutes |

Reply by the Minister will be for about ½ an hour.

(ఈ దశలో టిడిపి సభ్యులు నిత్యావసర వస్తువులను, కూరగాయలను దారానికి గుచ్చి మెడలో వేసుకుని సభలోకి వచ్చారు. వారు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, కూరగాయల ధరలు తగ్గించాలని నినాదాలు చేయసాగారు. )

గౌరవసభ్యులకు నా మనవి ఏమిటంటే rules are very clear. You should not get into the House any such thing. It is against the rules of this House. మీరందరూ శాసనసభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఉంది. స్పష్టమైన రూల్సున్నాయి. You should not bring any such items to exhibit in the House. I request the Members to withdraw.

(అంతరాయం)

దయచేసి ఇమ్మీడియట్‌గా విత్‌డ్రా చేయండి. It is not good. The House has well established procedures and rules. The rules are very clear. You cannot bring in any such items to exhibit in the House. I request the Senior Members of TDP, ఇతర సభ్యులకు చెప్పండి. అది కరెక్ట్ కాదు, పద్ధతి కాదు. దయచేసి మీరందరూ **విరమించుకోండి**. It is not in the interest of the House. We have to continue with the discussion. It is a very important subject. I request the Members to remove all those things. It is not correct.

శ్రీ డి. నరేంద్రకుమార్: మీ ఇంటిలో మేడమ్‌ను అడగండి. రేట్సు ఎంత పెరిగాయో తెలుస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దాని గురించి చర్చించుదాము. We all have domestic problems. We all have issues which we can discuss here.

శ్రీ డి. నరేంద్ర కుమార్‌: పావలా వడ్డీకి రుణాలు అంటారు, ధరలు పెంచుతారు. చివరకు మిమ్మల్ని తన్నే రోజులు వస్తాయి.

శ్రీ ఎమ్. నర్సింహులు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగి పేదవాడు ఒక పూట అన్నంతినే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితి వచ్చింది. ఈ ధరలు ఎందుకు పెరుగుతున్నాయో అర్థం కాదు. ప్రభుత్వం యొక్క అసమర్థత వల్ల, లాలూచీ విధానం వల్ల ఈ ధరలు పెరిగినట్టుగా కనపడుతుంది. వర్షాలు బ్రహ్మాండంగా పడ్డాయి. గత ఐదు సంవత్సరాలు వర్షాలు బాగా పడ్డాయి. వరిధాన్యం, పప్పుదినుసులు అన్నీ బ్రహ్మాండంగా పంటలు పండాయి. అయినా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం పేదవాడికి అందుబాటులో లేకుండా ఉన్నాయని గమనించాలి. పరిపాలించే వారికి చిత్తశుద్ధి ఉంటే ఈ ధరలు ఈ విధంగా ఉండేవి కావు. పెరిగిన ధరలను చూస్తే ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి లేదని చెప్పవచ్చు.
మ.12.00

ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ ధరలు పెరిగాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రభుత్వం వారి స్వంత అవసరాలకోసం వ్యాపారులతో చేస్తున్న వ్యాపారంగా ఉందని తెలియచేస్తున్నాను. ఈ రోజు మాట్లాడే మాట నాది కాదు. పేదవారి కడుపులోనుండి , వారి బాధల నుండి మాట్లాడే మాట ఇది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఒక్క పది నిమిషాలు ఓపిక పట్టండి. ఈ రోజు కరువు విపరీతంగా ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబుగారి నాయకత్వంలో ధరలు ఏ విధంగా ఉన్నాయి? వర్షాలు పడి బ్రహ్మాండంగా పంటలు పండిన తరువాత ఈ ప్రభుత్వం దిగజారుడుతనంతో ఏ విధంగా రేట్లు పెంచిందో అర్థం కావడం లేదు. చంద్రబాబుగారి విషయంలో చాలాసార్లు చాలా మాటలు మాట్లాడుతున్నారు. మీకు చెవులుంటే వినండి. దమ్ముంటే ఈ విషయాన్ని గమనించి ఆన్సర్ చేయండి.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You are losing your time.

శ్రీ ఎమ్. నర్సింహులు: చీమలు పెట్టిన పుట్టలో పాముల్లాగా చేరారు మీరు. మీరు ఏ విధంగా నాశనం అవుతారో తరువాత తెలుస్తుంది. చంద్రబాబుగారి హయాంలో బియ్యం ధర కేజి రు.12లుంటే, ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో కేజి రు.35లు అయింది. ఆ రోజు రు.12లు ఎక్కడ? ఈరోజు రు.35లు ఎక్కడ? అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. కందిపప్పు ధర ఆనాడు కేజిరు.20లుండేది. ఈ రోజు మీరిచ్చిన నోట్‌లో కేజి రు.90 అయినట్లుగా వుంది. కాని అదే బహిరంగ మార్కెట్‌లో రు.100లు అయింది. ఈ విషయం గమనించాలి. నేను పేదవారి బాధలు చెబుతున్నాను. పేద ప్రజల యొక్క ఇబ్బందులు చెప్పినా వినే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. దయచేసి వారిని కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. మేము చెప్పే మాటలు అరణ్య రోదనగా ఉన్నాయి. కనీసం ప్రతిపక్ష పార్టీగా పేదవారి గోడు వినిపిద్దామంటే ఇక్కడ మీడియా కూడా లేకుండా చేసిన ఘనత ఈప్రభుత్వానికే దక్కింది. చేసిన పాపాలు చెప్పడానికి కనీసం సభలో ముఖ్యమంత్రిగారు లేరు. ప్రజలకు సంబంధించిన ఆకలి బాధలు ఇవి. ముఖ్యమంత్రిగారు రావాలి కదా.

ఈ హౌస్‌లో చర్చ జరుగుతుంటే ముఖ్యమంత్రిగారు లేరంటే వారికెంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు సభకు రావాలని కోరుతున్నాను. అయ్యా, మీ హయాంలో ఏ విధమైన పరిపాలన ఉందో ...........

డా. కె.రోశయ్యః రోస్టర్ ప్రకారం ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో ఉండవలసి ఉంది. అందుకని అక్కడే ఉన్నారు. మీరు మాట్లాడుతున్నారని అక్కడికి వెళ్లలేదు. వారు జవాబు చెప్పవలసిన విషయం ఉంటే వారు కన్‌వీనియంట్‌గా ఉండి, బిజినెస్ లేకుండా ఉంటే రమ్మని కోరతాము. అక్కడ ఒక రోజు, ఇక్కడ ఒక రోజు సభలో ఉండవలసి ఉంది. అందుకని ఈ రోజు అక్కడ ఉన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః సందర్భాన్ని బట్టి చేద్దాము.

శ్రీ ఎమ్.నర్సింహులుః రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. ఈ ప్రభుత్వం మొద్దునిద్ర పోతుంది. ఇప్పుడైనా కనీసం ముఖ్యమంత్రిగారు ఉండి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. పేదవారి గోడు గురించి కనీసం వినవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు ఉండాలని రెక్వెస్ట్ చేస్తున్నాను. వారి స్పందన కూడా అవసరం . ముఖ్యమంత్రిగారిని కూడా పిలిపించండి. అందరం కలిసి డిస్కస్ చేద్దాము. ధరలు తగ్గించే విషయం గురించి ఆలోచన చేయడానికి ఉంటుంది.

అధ్యక్షా టిడిపి ప్రభుత్వంలో ఉండగా కందిపప్పు కేజిరు.20లుంటే ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి పాలనలో రు.92లు ఉంది. అంటే సుమారు రు.100లు ఉంది. ఈ రోజు పత్రికలలో రేటు రు.105లు చూశాను. టిడిపి ప్రభుత్వంలో ఉండగా మినపప్పు కేజిరు.22 లుంటే ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి పాలనలో రు.59 లు ఉంది. టిడిపి ప్రభుత్వంలో ఉండగా పెసరపప్పు కేజిరు. 24లుంటే ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి పాలనలో రు.60 లు అయింది. టిడిపి ప్రభుత్వంలో ఉండగా శెనగపప్పు కేజిరు. 22లుంటే ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి పాలనలో రు. 38లు అయింది. పేదవారు ఎక్కువగా తినే చింతపండు ఆనాడు కేజిరు.20 లుంటే ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి పాలనలో రు.42 లు అయింది. ఆనాడు ఎండుమిర్చి కేజి రు.20 లు అయితే ఈ రోజు రు. 100 లు అయింది.ఆనాడు ఉల్లిపాయలు కేజి రు. 4 లు అయితే ఈ రోజు రు. 24 లు అయింది.ఆనాడు పంచదార కేజి రు.13లు అయితే ఈ రోజు రు. 27లు అయింది. ఆనాడు బెల్లం కేజి రు. 11లు అయితే ఈ రోజు రు. 36లు అయింది. పొద్దుతిరుగుడు నూనె కేజి రు.45లు ఉంటే ఇప్పుడు కేజి రు.65లు అయింది. వేరు శెనగ నూనె కేజి రు.45లు ఉంటే ఇప్పుడు రు.60లు అయింది. పామోలిన్ ఆయిల్ కేజి రు.35లు ఉంటే ఇప్పుడు రు.48లు అయింది. అంతేకాదు కూరగాయల గురించి ఒకసారి వినాలి. టిడిపి ప్రభుత్వంలో ఉండగా టమాట కేజిరు.5లు ఉండగా ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారి పాలనలో రు. 25లు అయింది. అంటే రు.20లు అదనంగా పెరిగింది. బెండకాయలు కేజి రు.7లు అయితే ఇప్పుడు రు.25లు అయింది. దొండకాయలు కేజి రు.5అయితే ఇప్పుడు రు.38లు అయింది. కాకరకాయలు కేజి రు.6లు అయితే ఇప్పుడు రు.25లు అయింది. క్యారెట్ కేజి రు.7లు అయితే ఇప్పుడు రు.30లు అయింది. బంగాళదుంపలు కేజి రు.6 అయితే ఇప్పుడు రు.24లు అయింది. క్యాప్సికమ్ కేజి రు.8లు అయితే ఇప్పుడు రు.30లు అయింది. బీట్‌రూట్ కేజి రు.7అయితే ఇప్పుడు రు.26 లు అయింది. క్యాబేజి కేజి రు. 4 అయితే ఇప్పుడు రు.20లు అయింది. అల్లం కేజి రు.25అయితే ఇప్పుడు రు.65లు అయింది. పచ్చి మిర్చి

కేజి రు.6 అయితే ఇప్పుడు రు.23లు అయింది. రాజశేఖర్‌రెడ్డి కాలంలో రోజురోజుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ విధంగా ధరలు పెరుగుతుంటే తలవంచుకోవలసిందిపోయి ఈ రోజు ప్రతిపక్ష పార్టీల మీద ఎదురుదాడి చేయడం మంచిది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎమ్.నర్సింహులు: మాట్లాడవద్దంటే చెప్పండి కూర్చుంటాను. ఇంకా మాట్లాడవలసింది ఉంది.

MR.DEPUTY SPEAKER: Ten minutes for another Member of your party. If you do not want another Member to talk, you can talk.

మ 12.10

అధ్యక్షా, ఒక్క విషయం. బాధ్యత కలిగిన ప్రభుత్వం ఏదున్నా ప్రజలకు జవాబుదారీగా వుండవలసిన అవసరం వుంది. విచ్చలవిడిగా మీ సొంత పనులు చూసుకొని లేదా ప్రజలు మీకు ఓటు వేసిన పాపానికి ఈ రోజు విపరీతంగా ధరలు పెరిగాయి. అంటే దానికి కారణం ఈ ప్రభుత్వం అని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. ఏ విధంగా ధరలు కంట్రోలు అవుతాయి? వ్యాపారులందరూ కూడా ధరలు తక్కువగా వున్నప్పుడు ధాన్యం కొని ప్రభుత్వ గోడౌన్‌లలో నిల్వ చేసుకోవలసిన అవసరం వుంది. ఈ రోజున ప్రైవేటు వ్యాపారులు ధాన్యం కొని వాళ్లు నిల్వ చేసుకొని ఎగుమతి చేసుకోవడం, ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ వుంటే ఈ ప్రభుత్వం చోద్యం చూస్తూ వుంది. పండిన పంట అంతా ఏమయిపోయింది? 5 సంవత్సరములు బ్రహ్మాండమైన వర్షాలు పడ్డాక కూడా ధరలు ఈ విధంగా విపరీతంగా పెరిగాయి. బియ్యం ఈ రోజు 40 రూపాయలు అయింది, దానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం వుందా, లేదా? చెప్పవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో, కృష్ణా జిల్లాలో విజిలెన్స్ అధికారులు దాడి చేశారు, కొన్ని నిల్వలు బయటపడ్డాయి. ముఖ్యంగా రు. 52 కోట్ల 80 లక్షల విలువైన మేలురకం ధాన్యం కృష్ణా జిల్లాలో అయితేనేమి, నల్గొండ జిల్లాలో అయితేనేమి 22 కోట్ల విలువైన బియ్యం నిల్వలు బయటపడ్డాయి 2008 ఆగస్టు 28వ తేదీన. పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం 5 జిల్లాలలో జరిపిన దాడులలో 100 కోట్ల రూపాయల విలువైన ధాన్యం నిల్వలు బయటకు వచ్చాయి. కానీ ఒక్క విషయం గమనించాలి. మరి దొరికిన ధాన్యం ఎటు పోయినట్లు? ఈ రాష్ట్రంలో వున్నటువంటి బియ్యం మొత్తం కూడా. ఇతర ధాన్యాల విషయంలో కూడా ప్రభుత్వం ఎందుకు కొనలేదు? పేదవాడికి ఎందుకు అన్యాయం చేస్తుంది ఈ ప్రభుత్వం? ఎందుకు కొనలేకపోయింది? ఎవరి కోసం కొనలేకపోయింది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అప్పులు తెచ్చామని ఈ రోజున మీరు చెబుతున్నారు. ఎవరి కోసం పెట్టారు ఈ అప్పులు? ఈ అప్పులు ఎవరి కోసం తెచ్చారు? పేదవాడు మల,మల మాడుతుంటే, గంజి లేక చస్తుంటే కిలో కొనవలసిన బియ్యం చటాకులలో కొనవలసి వచ్చింది. వై.యస్. రాజశేఖర రెడ్డి మాత్రం, కాలి నడకన నడిచిన పెద్దాయన ఈ రోజున హెలికాప్టర్‌లో తిరిగే కాలం వచ్చింది, పేదోడికి మాత్రం చటాకుల్లో కొనే కాలం వచ్చింది బియ్యం గానీ, ఏ వస్తువు గానీ. ఇది ఎంత వరకూ న్యాయమని ఈ సందర్భముగా నేను అడుగుతున్నాను. ఒక్క విషయాన్ని మీరు

గమనించాలి. ఈ బియ్యం నిల్వలు దొరికితే ఎన్నికలకు ముందు వీళ్లు మిల్లర్ల దగ్గర © ★★ తీసుకొని, ★★ తీసుకొని ముఖ్యంగా ...............

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఆ నిల్వలు అన్నీ కూడా మరలా వ్యాపారులకు ఇచ్చినటువంటి విషయాన్ని నేను తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER : Narsimhulu garu, no personal allegations. It will not go on record.

శ్రీ యం. నర్శింహులు : రోశయ్య గారు దీనికి ఏమి సమాధానం చెబుతారు? ఎందుకు నిల్వలు గోడౌన్‌లలో పెట్టుకోలేకపోయారు. రోశయ్య గారు, ముఖ్యమంత్రి గారు కలసి ఎన్నికల కోసమని ★★ వసూలు చేసి ఈ విధంగా ప్రజలను అన్యాయం చేశారని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

★★వీళ్లంతా కూడా. నేను ఒక్కటే అడుగుతున్నాను. పంటలు పండాయి, పంటలు పండిన తరువాత ......

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం మినిస్టరు గారు మాట్లాడతారు, మీరందరూ కూర్చోండి. Please sit down.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు మేము ఏది మాట్లాడితే అది అసత్యమంటే ఏది మాట్లాడాలి? చంద్రబాబు నాయుడు గారు వున్నప్పుడు ఉల్లిగడ్డ నాలుగు రూపాయలు వుంది, ఈ రోజున రు. 20 అని మాట్లాడుతున్నారు. 1998లో రూ. 22.80 పైసలుకు కిలో అమ్మారు, ఈ రోజున 10 రూపాయలు అయింది. కిలో కంది పప్పు 1990-94లో రూ.16.80 పైసలు వుంటే రూ.36.72 పైసలకు అమ్మామని అంటున్నారు. ఒక సంవత్సరంలో ఆనాడు వాళ్ల ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు 16 రూపాయలు వున్న కంది పప్పు 36 రూపాయలు అయింది. ఆనాడు ఎందుకు వీళ్ల ప్రభుత్వం రాలేదు? ఆనాడు రేషన్ షాపుల దగ్గర ఎందుకు అమ్మలేదు? ఈనాడు పేద పిల్లల గురించి మాట్లాడుతుంది. ఈనాడు రెండు రూపాయలకు కిలో బియ్యం, రేషన్ షాపుల ద్వారా 30 రూపాయలకు, 40 రూపాయలకు కంది పప్పు ఇస్తున్నాము, ఇవన్నీ వాళ్లకు ఏమీ జ్ఞాపకం రాలేదు.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

డా కె. రోశయ్య : అధ్యక్షా, నేను తమ ద్వారా ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. గౌరవనీయులైనటువంటి నర్శింహులు గారు మాట్లాడుతూ రాజశేఖర రెడ్డి గారు, రోశయ్య గారు కలిపి ★★చేస్తున్నామని అన్నారు. నేను విన్నది కరెక్ట్ అయితే.....

© Expunged as ordered by the Chair

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

Dr. N. Janardhana Reddy : We stand by it

డా. కె. రోశయ్య : అధ్యక్షా, సభలో ఎవరి మీదైనా వారు లేరు, నేను ఇక్కడ వున్నాను, నా మీద మీరేదైనా ఆరోపణలు చేయదలచుకుంటే కనీస మర్యాదగా ఒక నోటీసు ఇచ్చి నీమీద ఆరోపణ చేస్తున్నానని చెప్పాలా, లేదా? ఇదసలు ఏమిటో నాకేమీ అర్థం కావడం లేదు. ఎక్కడ నుండి వస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. వీళ్లు ఎట్లా ప్రజల చేత ఎన్నిక అయ్యారో నాకు అర్థం కావడం లేదు. మర్యాదలు తెలియవు వాళ్లకు. ఇది నాకు నోటీసు ఇచ్చి ఆరోపణ చేయమనండి, నేను జవాబు చెప్పుకొనే దానికి అవకాశం వుంటుంది.

MR. DEPUTY SPEAKER : I have already advised you. దయచేసి ఈ సభలో ఎవరైనా వ్యక్తిగతంగా ఆరోపణలు చేయదలచుకుంటే ఖచ్చితంగా నోటీసు ఇవ్వాలి. ఇప్పుడు ఇంత ఇంపార్టెంట్ సబ్జెక్ట్ మనం తప్పుదోవ తీసుకువెళుతుంటే అది ఏ మాత్రం ఉపయోగంగా వుండదండీ. Please concentrate on the subject.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులచే అంతరాయం )

డా. కె. రోశయ్య : వారు జవాబు చెప్పగలుగుతారు, మీరు వకాల్తా పుచ్చుకొని మీరు లేచి మాట్లాడవలసిన అవసరం లేదు. మీరు మధ్యలో ఎందుకు లేస్తారు? మీరెందుకు కేకలు వేస్తారు? ఇలాంటి ప్రవర్తన ఈ సభకు ఏమైనా గౌరవం పెంచుతుందా అని ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ యం. నర్సింహులు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు, రోశయ్య గారు మాట్లాడుతున్నారు, రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతున్నారు. ఎవరైనా మాట్లాడుకోవచ్చు అంటే మాట్లాడుకోవచ్చు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నర్సింహులు గారూ, ఒక ఇంపార్టెంట్ సబ్జెక్ట్ మీద కాన్‌సెంట్రేట్ చేస్తే ఎవరికీ ఇంటరప్షన్స్ వుండవు, సభ సజావుగా జరుగుతుంది. Please concentrate on the subject.

శ్రీ యం. నర్సింహులు: నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. పేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా మీరు గమనించాలి. పంటలు పండాక ధరలు ఎట్లా పెరుగుతాయి? చంద్రబాబు నాయుడు గారు 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంను నాలుగు సంవత్సరాల కరువులో కూడా బియ్యం పంట పండించి ప్రజలను కాపాడిన విషయం ఈ సందర్భముగా మీకు తెలియజేస్తున్నాను. మీరు ఏమి చేస్తున్నారు ఇవాళ? ఈ రాష్ట్రంలో బయట జిల్లాల నుండి కొని తీసుకువచ్చి 12 రూపాయలకు ఇస్తూ వుంటే, వీళ్లు పంటలు పండిన తరువాత కూడా ధాన్యం ఎక్కడకు పోయినట్లు? ఈ రాష్ట్రంలో ఎవరి ఇంటిలో వున్నట్లు? ముఖ్యమంత్రి గారి ఇంటిలో వున్నాయా? రోశయ్య గారి ఇంటిలో వున్నాయా? మంత్రుల ఇంటిలో వున్నాయా? ఈ పండిన పంట అంతా ఎక్కడకు పోయిందని నేను అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఆనాడు 12 రూపాయలు ఎక్కడ? ఇప్పుడు 40 రూపాయలు ఎక్కడ? ఇది ★★ గాక ఇంకేమిటి అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఇక పప్పు అయితే నిప్పులు కురుస్తుంది. దానిని ముట్టుకుందామంటే కూడా అవకాశం లేదు. మీరు ఒక్క విషయం గమనించాలి. మీరిచ్చిన నోట్ ఫైల్‌లో వుంది. మీరిచ్చిన దానిలో 90 రూపాయలు వున్నట్లు ఇచ్చారు. పేదవాడు కనీసం చికెన్, మటన్ తినకపోయినా ఒక పూట పప్పు తింటాడు ఈ రాష్ట్రంలో.

హరిజనులు, గిరిజనులు, పేదవాళ్ల పిల్లలు ఈ రోజు నీళ్లల్లో ఉప్పు వేసుకొని తింటున్నారు. ఇంత వయస్సు వచ్చింది, ఒకసారి హాస్టల్‌కు వెళ్లి చూస్తే తెలుస్తుంది. ఏం తిని వుండాలి వాళ్లు? పేద పిల్లలు, హరిజన, గిరిజన, బలహీన వర్గాల పిల్లలు ఈ రోజు ఆకలి చావులు చస్తున్నారు.

**మ. 12.20**

అధ్యక్షా, ఏమైనా అంటే బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి ఏం?....... కందిపప్పా? నాలుగు నెలల్లో పంటలు వస్తాయి. అప్పుడు తగ్గిపోతాయని చెప్పడం చూస్తుంటే ఎంత నిర్లక్ష్య వైఖరి అండీ? పేదవాళ్లు తినే కందిపప్పు ,దర ఇవ్వాళ వంద రూపాయలు పలుకుతుంటే హరిజన, గిరిజన బడుగు, బలహీన వర్గాల హాస్టళ్ల పిల్లలు కందిపప్పు ధరలు ఎప్పుడు తగ్గుతాయా అని ఎదురు చూస్తున్నారు. కంది పంట నాలుగు నెలలకొస్తుందా? బాధ్యత తెలిసిన ముఖ్యమంత్రి అయితే పక్క రాష్ట్రాల నుండి కొనుక్కొచ్చి అయినా పేదవాళ్లకివ్వాల్సిన అవసరమున్నది. ఇవ్వాళ దొడ్డు బియ్యం తినమంటాడా మంత్రిగా ఉన్న పెద్దాయన? ఆయన దొడ్డు బియ్యం తింటాడా? పేదవాళ్లంటే ఎక్కిరిస్తున్నారు, అవమానపరుస్తున్నారు.

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం )

ఒక నిమిషం సిగ్గుతో తలవంచుకోవాలి మీరు. తమిళనాడు ముఖ్యమంత్రి మలేషియా నుంచి రు. 8200/-లకి క్వింటాల్ చొప్పున తెచ్చి రు.32/-లకే కిలో చొప్పున ఇస్తున్నాడు. రు. 90/-లకే మొత్తం నిత్యావసరాలిస్తున్నాడు. నువ్వేదో ఈ పేదలనుద్ధరిస్తున్నట్లుగా మాట్లాడుతున్నావు. దళిత, పేద వర్గాలను మోసం చేస్తున్నావు. ఇవ్వాళ ప్రభుత్వం ఒక వ్యాపార సంస్థగా మారింది తప్ప మరొకటి కాదు. అంతేకాదు హైకోర్టు మొట్టికాయ వేసినందుకు సిగ్గుతో తలవంచుకోవాలి మీరు. హైకోర్టు ఏం చెప్పిందంటే కందిపప్పు ధర వంద రూపాయలేమిటి? ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నది? అసలు మీరు నిల్వలుంచుకోరా? బయటి రాష్ట్రాల నుంచి ఎందుకు తేలేకపోయారు? ఎంత అసమర్థ ప్రభుత్వమని హైకోర్టు ఒక నోటీసు ద్వారా ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేపిందని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు )

MR. DY.SPEAKER : Please conclude Narsimhulu garu.

శ్రీ ఎమ్.నర్సింహులుః పాపం గుంటూరు కలెక్టర్ గారు నిల్వలున్నాయని దాడులు చేయించి 40 వేల క్వింటాళ్ల కందులు బైటికి తెప్పించారు. ఇంకా నాలుగున్నర వేల టన్నుల పైగా నిల్వలున్నాయని చెప్పారు. అంటే ప్రభుత్వం పేపర్లకు బైటికి చెప్పేది ఒకటి. కాని కలెక్టర్లకు లోపల చెప్పేది ఒకటి. మిల్లర్లను, వ్యాపారులను ముట్టుకోవద్దని, వాళ్లు మాకు ఎన్నికల్లో డబ్బులిచ్చారు కాబట్టి వాళ్లను పట్టించుకోకుండా మీరేమైనా చేసుకోండని చెబుతారు. పాపం జిల్లా కలెక్టర్ రామాంజనేయులు! ఆయనను ఉంచుతారో లేదో తెలియదు కాని ఆయన పేదవారి కోసం పని చేస్తున్నందుకు సంతోషం. దీనిని మీరు గమనించాలి.

MR. DY.SPEAKER : Please conclude.

శ్రీ ఎమ్.నర్సింహులుః అధ్యక్షా, గత సంవత్సరం నాలుగున్నర లక్షల హెక్టార్లలో కంది పంట వేశారు. ఈ సంవత్సరం 1.39 లక్షల హెక్టార్లలో మాత్రమే కంది పంట వేశారు. కంది పప్పు ధరలు పెరిగిన

తరువాతనైనా నిల్వలు చేసుకోలేదు. ఎందుకు నిల్వలు చేసుకోలేదు? ఇవ్వాళ వర్షాలు లేక కరువు వచ్చింది. ఏ విధంగా దీనిని మెయిన్‌టెయిన్ చేస్తారు. ఇప్పుడు కందిపప్పు ధర వంద రూపాయలుంది. రెండు వందలు దాటే అవకాశం కూడా ఉందని పత్రికలు ఘోషిస్తున్నాయి. ఈ విషయాన్ని గమనించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నర్సింహులు గారూ, కంక్లూడ్ చేయండి. . Your time is up. Do not take into a situation where I have to stop your mike. దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎమ్.నర్సింహులుః సార్, మేము రెండు వందల రూపాయలిస్తున్నాము........ మేము రెండు వందల రుపాయలిస్తున్నాము........ మేము రెండు వందల రూపాయలిస్తున్నాము.....

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

పేదవర్గాలకు ఇవ్వాళున్న చిన్నపాటి ఆర్థికపరమైన ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని మేం పేద వాళ్లకు రెండు వందల రూపాయల పెన్షన్ ఇస్తున్నామని చెప్పుకుంటూ ఈ విధంగా ధరలు పెంచి పేద ప్రజల ఉసురు తీసుకుంటున్నారని మనవి చేస్తున్నాను. ఇవ్వాళ పేద ప్రజలకు ఉల్లిగడ్డల ధరలు అందుబాటులో లేవు. చింతపండు ధర అందుబాటులో లేదు. పేద ప్రజలు మామూలుగా ఉల్లిగడ్డ, చింతపండు రసం కలిపి చారుగా చేసుకొని తాగుతారు. ఈ రెండూ అందుబాటులో లేకపోవడం వలన ఇవ్వాళ పేద ప్రజలు కాని, హాస్టల్ పిల్లలు కాని కనీసం ఆ ఉల్లిగడ్డ, చింతపండు చారు కూడా తాగే పరిస్థితి లేకుండా పోయింది. జైళ్లలోని ఖైదీలకు భోజన ఖర్చులకు కాను రు. 30 ఇస్తారు. ఐదు రూపాయలతో హాస్టల్ విద్యార్థులకు ఈ పెరిగిన ధరల నేపథ్యంలో ఎలా భోజనం పెడతారో రోశయ్య గారు వివరించాల్సిన అవసరమున్నది.

MR. DEPUTY SPEAKER : Narsimhulu garu, Please conclude. ఇంకా మాట్లాడేవాళ్లున్నారు. నేను అందరికీ అవకాశమివ్వాలి. ప్లీజ్ కంక్లూడ్ చేయండి. I have requested you many times.

(మైక్ కట్ చేయబడింది)

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ మధుసూదన్ (గుంతకల్లు)ః అధ్యక్షా, మొట్టమొదటసారిగా నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. నా తోటి శాసనసభ్యులు దయచేసి నేను మాట్లాడేందుకు సహకరించాలని కోరుతున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః నేను చాలా సార్లు రిక్వెస్ట్ చేశాను. At the beginning of the House itself, I have announced the time given to each party.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇపుడు సభలో ఉన్నారు. వారి దృష్టికి ఒక విషయం తీసుకవస్తున్నాను. 2004లో ఉన్న ధరలను మీరు మెయిన్‌టైన్ చేయాలని కోరుతున్నాను. అలా చేస్తే ఆ ఘనత మీకే వస్తుంది కదా. కానీ, ఇవాళ ధరలు 200 శాతం పెరిగినా మీరు నిద్ర పోతూ ఉంటే పేదల పరిస్థితి ఏమవుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ధరల నియంత్రణకోసం కనీసం వెయ్యి కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేసి ధరలను తగ్గించడానికి చర్యలు

తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. పాండవులు మంచివారే అయినా ఇబ్బందులు వచ్చాయి. మంచి వారైనప్పటికీ అజ్ఞాతవాసం, అరణ్యవాసం తప్పలేదు. మాకూ అట్లాగే ఉంది. కౌరవులు ఎంతమంది ఉంటే ఏమి? అంకెలే తప్ప చేసేదేమీ లేదు. దీనిలో మేం భయపడాల్సింది ఏమీ లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు కంక్లూడ్ చేయడానికి మైక్ ఇస్తే మీరు ఇంకా మాట్లాడుతున్నారు. దయచేసి ముగించండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా, మేము ముఖ్యమంత్రిగారిని కోరేది ఒకటే. 2004లో ఉన్న ధరల స్థాయికి మీరు ఎప్పటిలోగా తెస్తారు? మీరు ఇప్పటికే తొమ్మిదిసార్లు పెట్రోలు, డీజిల్ ధరలను పెంచారు. వాటిని తగ్గించడానికి వాటిపై అమ్మకం పన్నును రద్దుచేసి కనీసం పేదవారి జీవనోపాధికి ఉపయోగపడే లారీలు, ఆటోలు మొదలైన వాహనాలను నడిపేవారికి మేలు కల్పించాలని మనవిచేస్తున్నాను. ఇంకా వంట గ్యాస్ విషయానికొస్తే........ (మైక్ కట్ చేయబడింది).

శ్రీ కె. మధుసూదన్ : అధ్యక్షా, పదమూడవ శాసనసభకు నన్ను ఎన్నుకున్న నా నియోజకవర్గ ప్రజలకు, మా నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీగారికి, ముఖ్యమంత్రిగారికి, నాకు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవసభ్యులు శ్రీ నర్సింహులు గారు ప్రభుత్వాన్ని కించపరచే విధంగా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లడం తప్ప నిర్మాణాత్మక సూచనలేమీ ఇవ్వలేదు.

మ.12.30

ముఖ్యంగా ధరల పెరుగుదల విషయానికి వస్తే మనం గమనించాల్సింది ఏమంటే ధరలు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న విషయాన్ని గమనించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఇపుడు ఒకటి, రెండు వస్తువుల ధరలు తప్ప ఈరోజు అన్ని వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అన్ని వస్తువుల ధరలు నియంత్రణలో ఉన్నా, కంది పంట తక్కువ కావడంవల్లనే కందిపప్పు ధరలు పెరిగాయనే విషయాన్ని అందరూ గుర్తించాలి. పెరుగుతున్న ధరలను అరికట్టడానికి విదేశాలనుంచి కందిపప్పును దిగుమతి చేసుకోవడానికి కూడా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. అంతే కాకుండా కందిపప్పును కిలో నలభై రూపాయలకు చౌక ధరల దుకాణాలద్వారా అందిస్తున్న విషయాన్ని కూడా గమనించవలసిందిగా మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి నిలబడి శ్రీ మోత్కుపల్లి నర్సింహులుకు మైక్ ఇవ్వవలసిందిగా కోరసాగారు)

ధరల పెరుగుదల విషయానికొస్తే, డిమాండ్– సప్లై తేడా మాత్రమే కాకుండా డిమాండ్ షిఫ్ట్ విషయంలో కూడా మనం ఆలోచించవలసిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొని ఉత్పత్తిని పెంచడమే కాకుండా అన్ని వస్తువుల ధరలను అందుబాటులో ఉంచి ధరలు దిగివచ్చే విషయంలో అనేక చర్యలు తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి నిరర్థకంగా ఉన్న భూములను పేద ప్రజలకు పంచి, ఎక్కువ పంటలు పండించేందుకు చర్యలు తీసుకుంది. అందుకోసం భూ పంపిణీని ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టింది. అంతే కాకుండా గత తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వంలో పంటలు పండించే రైతుకు గౌరవం లేకుండా చేసినందుకే ఇపుడు మనం కాస్తో కూస్తో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అన్నం పెట్టేవారిని మనం అమ్మా అంటాం. అలాంటి అన్నం పెట్టే రైతులను గత ప్రభుత్వం ఏమాత్రం గౌరవం లేకుండా జైలులో పెట్టించి, రైతుల మోటార్లు గుంజుకపోయి, రైతులను ఇబ్బందులకు గురిచేసి.........

(కాంగ్రెస్ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ధరల పెరుగుదల అంశం ప్రస్తుతం చాలా బర్నింగ్ ఇష్యూ. రాష్ట్ర ప్రజానీకమంతా మనల్ని గమనిస్తున్నారు. కనీసం ధరల విషయంలో ఈ సభలో సరైన చర్చ జరిగిన తరువాత ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ ధరల పెరుగుదలపై ప్రజల ఆందోళనను అర్థం చేసుకొని కొన్ని చర్యలైనా తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు. స్పీకర్‌గారి దృష్టికి ఈ అంశం తీసుకెళ్లి ఈ అంశంపై చర్చకు సమయాన్ని మరి కొంత పెంచమని కోరండి. ఇంత కంటె ముఖ్యమైన సమస్య రాష్ట్రంలో లేదు. ఎనిమిది కోట్ల మంది ప్రజలు పెరిగిన ధరలవలన బాధలుపడుతున్నారు. మనం ఇక్కడ ఈ విషయమై చర్చించకపోతే చర్చించకుండా పోయారని కూడా ప్రజల్లో మన పట్ల వ్యతిరేకత వచ్చే పరిస్థితి వస్తుంది. కావున మనం కూలంకషంగా చర్చ జరపాల్సిన అవసరముంది. అవసరమైతే సోమవారంవరకు చర్చను పొడిగించండి. మీరు రెండు నిమిషాల సమయమిస్తే మా మిత్రులు నర్సింహులుగారు పూర్తి చేస్తారు.

(తెదేపా శాసనసభ్యులు తమ సీటునుంచి లేచి నిలబడ్డారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నర్సింహులుగారూ మీరు ఒక్క నిమిషం కూర్చోండి. Let me set the record straight. చర్చ ప్రారంభమైనపుడు the time allotted for TDP is 20 minutes. అందులో పది నిమిషాలు నర్సింహులుగారు మాట్లాడతారని నాకు కబురు చేశారు.

(అంతరాయం)

ఒక్క నిమిషం వినండి. ఆర్బిట్రరీ కాదు. రెండు గంటల సమయం ఈ చర్చకు స్పీకర్‌గారు కేటాయించారు. అందులో భాగంగా తెలుగుదేశానికి ఇరవై నిమిషాలు కేటాయించారు. నర్సింహులు గారు దాదాపు 33 నిమిషాలు మాట్లాడారు.

(అంతరాయం)

This is not fair. ఇప్పుడు కూడా మీరు ఆ విధంగా 33 నిమిషాలు మాట్లాడిన తరువాత కూడా.... I have been very liberal. I cannot extend more time.

(అంతరాయం)

ఒక్క నిమిషం వినండి. మీరు ఏ అంశం గురించి మాట్లాడారు?

(అంతరాయం)

చంద్రబాబునాయుడుగారూ, మీరు చెప్పిన అంశం గురించి నేను స్పీకర్‌గారికి నోట్ పంపిస్తాను.

శ్రీ కె. మధుసూదన్ : అధ్యక్షా, వారి పరిపాలనా కాలం తొమ్మిది సంవత్సరాలలో రైతులను పని చేసుకోనివ్వకుండా పారదోలారు. నేను ఈ సభలో కొత్త సభ్యునిగా నేను మొదటిసారి మాట్లాడుతున్నందున నన్ను మాట్లాడనివ్వవలసిందిగా మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను. ఈ రోజు మనకు...........

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం మాత్రమే. I am not going into the issue. ఈ రోజు, ఈ సమయం ఒక అరుదైనది, అపురూపమైనది. 12 గంటల 34 నిమిషాల 56 సెకండ్లు, 7వ తేది, 8వ నెల, 9వ సంవత్సరం . వరుసగా చూస్తే 1,2,3,4,5,6,7,8,9 ఎంతో అపురూపమైనది, అరుదైనది కూడా. సంఖ్య ఏ విధంగా పెరుగుతుందో రాష్ట్రాభివృద్ధి పురోగతి కూడా అదే విధంగా అభివృద్ధి చెందుతుంది. అపురూపమైన రీతిలో పెరుగుతున్న సంఖ్యలా అందుకు తగ్గట్లుగా గౌరవసభ్యులు కూడా నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

(తెదేపా సభ్యులు శ్రీ పి.కేశవ్, డా.నాగం జనార్ధనరెడ్డి మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు 1 నుంచి 9 వరకు అంకెలు చెప్పారు. వారు ధరలను ఈ విధంగా పెంచుకుంటూ పోతే మాత్రం ఇది గుర్తుంచుకొనే విషయం తప్పకుండా అవుతుంది. కావున తొమ్మిది నుంచి ఒకటికి రమ్మని విజ్ఞప్తి చేస్తున్నాను.

(తెదేపా సభ్యులు శ్రీ పి.కేశవ్, డా.నాగం జనార్ధనరెడ్డి శ్రీ నర్సింహులుకు మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

MR. DEPUTY SPEAKER : He is speaking for the first time. దయచేసి మీరు కొంచెం కోఆపరేట్ చేయండి.

శ్రీ కె.మధుసూదన్ : అధ్యక్షా, నేను మొదటిసారి సభలో మాట్లాడుతున్నాను. దయచేసి కాస్త మాట్లాడడానికి అవకాశమివ్వండి. గత ప్రభుత్వం, పాలకులు తొమ్మిది సంవత్సరాల పాటు వ్యవసాయాన్ని......

(తెదేపా సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులుచే అంతరాయం)

అటువంటి పరిస్థితుల్లో రైతుల్ని పట్టించుకోకుండా వ్యవసాయం దండగ అని వత్తిడిలో నడిపినా, గత అయిదు సంవత్సరాలుగా మా ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డిగారు తీసుకున్న చొరవవల్లనే రైతులందరూ తిరిగి గ్రామాలకు వెళ్లి అక్కడ పంటలు పండిస్తున్న విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నేనొక ఉదాహరణ చెబుతాను. నేను పారిశ్రామికవేత్తను. 2004వరకు ఏదైనా బ్యాంకుకు వెళ్లినపుడు ఎంతమంది రైతులున్నా గానీ వారిని బయటికి పంపించి బ్యాంకు అధికారులు నాతో మాట్లాడేవారు. రైతులు ఎంత పడిగాపులు కాచినా గానీ వారికెటువంటి మర్యాద ఇచ్చేవారు కాదు. 2004 తర్వాత ఎపుడైనా నేను బ్యాంకుకు అపాయింట్‌మెంట్ తీసుకోకుండా వెళితే, మేం రైతుల పనిమీద నిమగ్నమై ఉన్నామని, దయచేసి మమ్మల్ని డిస్టర్బ్ చేయవద్దని, మీరు తరువాత రండి అని, మూడు రోజుల తర్వాత రమ్మని చెప్పే పరిస్థితి వచ్చింది. మా నాయకుడు రాజశేఖరరెడ్డిగారు రాష్ట్రంలో ఈ పరిస్థితి తీసుకొచ్చిన విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. గతంలో పంటలు వేయలేని పరిస్థితినుంచి నిర్భయంగా, ధైర్యంగా పంటలు వేసే పరిస్థితి తీసుకొచ్చిన విషయాన్ని మీరు దయచేసి గమనించాలని కోరుతున్నాను. మొట్టమొదటగా రైతులకు మర్యాద కల్పించాలని, వారి సాంఘిక హోదా కల్పించాలని మా నాయకుడు, ప్రభుత్వం అందుకు అవసరమైన చర్యలు చేపట్టడంతో రైతుకు ప్రయోజనం కలిగింది. అంతే కాకుండా రైతులకు ఉచిత కరెంటు అందించడంతోబాటు 1200 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను రద్దుచేసి, రైతులపై మోపిన 12,500 కేసులను ఉపసంహరించిన ఘనత మా ప్రభుత్వానిది. రైతుల భార్యల మెడల్లోని మంగళ సూత్రాలను తీసుకపోయిన కాలంనుంచి, రైతులను నిర్బంధించిన కాలంనుంచి రైతులు పంట పొలాలలోకి ఆనందంగా వెళ్లగలిగే పరిస్థితులను మా నాయకుడు కల్పించగలిగారు. అంతే కాకుండా పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టి రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశం కల్పించారు. గతంలో పరిస్థితి ఎలా ఉన్నదంటే పంట పండితే అందరిదీ, పంట పడక నష్టపోతే రైతుది అనే కాలం నుంచి రైతుకు నష్టం వస్తే దేశం, రాష్ట్రమే భరించాలనే సత్సంకల్పంతో మా నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఎక్కడా లేని విధంగా పంటల బీమా పథకానికి గ్రామాన్ని ఒక యూనిట్‌గా ఇక్కడ తీసుకవచ్చారు.

మ.12.40

క్రాప్ ఇన్సూరెన్సు విషయంలో 9 సంవత్సరాల పాటు తెలుగుదేశం ప్రభుత్వం ఏమీ చేయలేదనే విషయాన్ని మీరు గమనించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈరోజు ఇన్‌పుట్ సబ్సిడీ విషయమైతేనేమిటి, సీడ్ ఇన్ పుట్ సబ్సిడీ విషయమైతే నేమిటి, మెకనైజేషన్ ఆఫ్ కల్టివేషన్ విషయంలో గానీ, టెక్నాలజీ మిషన్‌ను కూడా తీసుకొని వచ్చి రైతులకు అద్భుతమైన ఫలితాలు రావడానికి ప్రతీ చర్య తీసుకున్నారు. అంతేకాకుండా ఒకనాడు 9 సంవత్సరాల పాటు ఒక్క అగ్రికల్చర్ ఆఫీసర్‌ను కూడా నియమించిన పాపాన పోలేదు. కానీ ఈ 5 సంవత్సరాలలో 2500 మంది అగ్రికల్చర్ ఆఫీసర్లని నియమించి (అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు) ప్రతి గ్రామంలో ఒక అగ్రికల్చర్ ఆఫీసర్‌ని నియమించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని మీకు తెలియచేస్తున్నాను.

ఆనాడు రు.100/-కి కిలో ఉల్లిపాయలను అమ్ముతుంటే రైతుకు మాత్రం కిలో రు.25/- మాత్రమే దక్కేది. కానీ ఈనాడు మార్కెట్‌లో ఏదన్నా వ్యత్యాసం ఉండి ఇటు కన్స్యూమర్‌కి అందే రేటు, రైతుకి అందే రేటు ఏమన్నా తేడా ఉంటే మార్క్‌ఫెడ్ ద్వారా మన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఆ అసమానతలను తొలగించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో ప్రభుత్వం

ఎల్లప్పుడు మెలకువగా ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియచేస్తున్నాను. ఈరోజు ధరల పెరుగుదల విషయం, గిట్టుబాటు ధరల విషయం రెండింటిని మనం ముడిపెట్టి చూడాల్సి వస్తున్నది. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూనే ప్రజానీకానికి కూడా, బిపిఎల్ ఫ్యామిలీలకు కూడా ఈరోజు తెల్ల రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికీ రెండు రూపాయలకి కిలో బియ్యం అందిస్తున్నారు. అధ్యక్షా, రు.10 కి కిలో బియ్యం ఉన్నప్పుడే రు.3.75/-కి కిలో బియ్యం అమ్మిన వాళ్లు ఈరోజు కిలోకి రు.20/- ఉన్నా కేజీ బియ్యం రెండు రూపాయలకే అది కూడా నాలుగు కేజీల నుంచి ఆరు కేజీలకు కూడా చేస్తున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

కందిపప్పు ధర పెరుగుతుంటే వెంటనే మా నాయకుడు స్పందించి ప్రతి ఒక్కరికీ కిలో కందిపప్పు రు.40/-కే అందించేలా చర్యలు తీసుకొన్నారు.

(అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)
("అన్నీ అవాస్తవాలు చెబుతున్నారు" అని తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఎల్.రమణ అన్నారు)

అంతేకాకుండా ఆనాడు కిలో రు.70/-, రు.80/- ఉన్న నూనెని, ఎడిబుల్ ఆయిల్‌ని కేవలం రు.40/-కే అందించి ఆ ధరలు దిగివచ్చేలా మా నాయకుడు తీసుకున్న అనేక చర్యల వల్ల ధర దిగి వచ్చింది. కందిపప్పు విషయంలో ఈరోజు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొని భూటాన్ నుంచి గానీ, ఆస్ట్రేలియా నుంచి గానీ కందిపప్పు దిగుమతి చేసుకునే కార్యక్రమం ఈరోజు మన నాయకుడు చేస్తున్నారు. అంతకు ముందు పొలాలను గానీ, రైతులను గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్యంగా రైతులు ఏమి పండించాలి? దేనికి ఎటువంటి గిట్టుబాటు ధరలు ఇవ్వాలి అనే ప్రతి ఒక్క చర్యను నిశితంగా ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ వేసి వారం, వారం కూర్చుని వాటి మీద నిశితంగా పరిశీలించి అనేక ఇబ్బందులను తొలగించి మన ముందుకు నిత్యావసర ధరలను అందుబాటులోకి తీసుకొని వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని మీరందరూ గుర్తించాలని తెలియచేస్తున్నాను.

(అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)(తెలుగుదేశం పార్టీ నుంచి షేమ్, షేమ్ అన్నారు)

ముఖ్యంగా ఒక విషయం చెబుతాను. మన దేశంలో జనాభా రోజు, రోజుకి పెరుగుతున్నది. మనం ఆర్థికంగా ముందుకు పోతున్నాం. ఇలాంటి కార్యక్రమాల్లో అనేక సమస్యలు రావచ్చు. మనం పండిస్తున్న ఉల్లిపాయలని కూడా రు.100/-కి అమ్మిన ఘనత 10 సంవత్సరాల క్రిందటే వాళ్లు తీసుకున్నారు. (ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు షేమ్, షేమ్ అన్నారు) కానీ ఈ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులను ప్రజల ముందుకు రానీయకుండా అనేక ఇబ్బందులను, అనేక చొరవలను

తీసుకొని ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకొన్నది. అంతేకాకుండా ఈరోజు essential commodities అంటే కేవలం తినే పదార్థాలే కాకుండా విద్యుత్ ఛార్జీలు essential commodity, బస్ ఛార్జీలు essential commodity, గ్యాస్ కూడా essential commodity. వీటన్నింటిని కూడా ప్రభుత్వం ఎంతో చాకచక్యంతో, మెలకువతో గత 5 సంవత్సరాల కాలంలో పెరగకుండా ఎన్నో చర్యలు తీసుకొంది. దీనితోబాటు సప్లై సైడ్ కూడా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకొన్నది. 2000 నుంచి 2004 వరకు హెక్టార్‌కి 1963 కేజీల దిగుబడి ఉంటే 2004 నుంచి 2008 వరకు హెక్టార్‌కి 2432 కేజీల దిగుబడికి పెంచి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు, కొనగలిగేటట్లు, న్యూట్రిషియస్ ఫుడ్ కొనగలిగేటట్లు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నది.

(అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)

మనకు భూపరిమాణం అనేది లిమిటెడ్. కాబట్టి మనం ఎక్స్‌టెన్సివ్ కల్టివేషన్ కాకుండా ఇంటెన్సివ్ కల్టివేషన్ కూడా చేపట్టాలనేది మా నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు గానీ మా వ్యవసాయ శాఖా మంత్రులు గానీ దాని గురించి గుర్తించారు. అందులో ఒక భాగంగానే ఈరోజు "కోఆపరేటివ్ ఫార్మింగ్ " అని అక్కడక్కడ ఒక టెస్ట్ మెథడ్ చేద్దామంటే దాన్ని కూడా తప్పు పడుతున్న ఈ నాయకులు, ఈ శాసనసభ్యులు ఉండటానికి కూడా అవకాశం లేదు. అధ్యక్షా, మనమందరం గమనించాల్సిందేమంటే పంట అనేది ఎక్కడి నుంచో ఊడి పడదు. మనం ఇక్కడ పండించాలి, మన రైతులు పండించాలి. రైతుల్లో యువజనాన్ని అంటే యువకులను కూడా ఫార్మర్స్‌గా చూడవలసిన వాళ్లను కూడా ఫార్మర్ కమ్యూనిటీ క్రిందకు తీసుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దీనిపట్ల మా నాయకుడు ఎంతో ముందుకు వెళుతుంటే..... దీనికంతటికీ ఒక సొల్యూషన్ ఏమిటంటే వ్యవసాయం ఒక పండుగగా ఉండాలి కానీ వ్యవసాయం ఒక దండుగ అని ఏ నాయకుడైతే చెప్పారో దానివల్లనే మనకు ఈరోజు ఈ పరిస్థితులు వచ్చాయి. అందుచేత ఇటువంటి ఎన్నో చర్యలు చేపట్టి ముఖ్యంగా ధరలు పెరుగుతున్న విషయంలో అనేక నియంత్రణలు చేసి అనేక చర్యలు తీసుకొన్న తరువాత ఒకటి, రెండు విషయాలలో మాత్రం ధరల పెరుగుదల అనేది ప్రభుత్వం చేతుల్లో లేకున్న విషయాలలో మాత్రం జరిగిన దాన్ని వెంటనే కంట్రోల్ చేస్తున్న విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇంతవరకు కనీసం ఒక సలహా కూడా అక్కడ నుంచి రాలేదనే విషయాన్ని ప్రజానీకం గమనించాలి. మనం దీని మీద చర్చిస్తున్నంత సేపు ఎంతసేపు నిందించారే గానీ మీరు ఈ రకంగా చేయండి, ధరలు తగ్గించవచ్చని కనీసం ఒక సజెషన్ కూడా రాలేదు. ధరలు పెరుగుతున్న విషయానికి వస్తే ముఖ్యంగా గ్లోబల్ ట్రెండ్స్ చూడవలసి వస్తుంది. అంతేకాకుండా disposable income with the people అనే విషయాన్ని కూడా చూడాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన ఆంధ్ర రాష్ట్రంలో రు.18 వేలు నెలకు తలసరి ఆదాయం అయితే ఈ 5 సంవత్సరాల్లో దాన్ని రు.37 వేలకు తీసుకుపోయిన ఘనత మన నాయకుడికే దక్కుతుంది. ఇంకొక విషయం ఏమిటంటే ఇది కేవలం రు.37 వేల లెక్కనే

చూడటానికి అవకాశం లేదు. ఆనాడు ఆ రు.18 వేలల్లో ఆసుపత్రికి వెళ్లి ప్రభుత్వ డాక్టరు చెయ్యి పట్టుకోవాలంటే రు.5, రు.10 గానీ సమర్పించవలసిన ఒక దౌర్భాగ్య స్థితి నుంచి ఈరోజు రు.2 లక్షలు కాదు గదా, రు.4 లక్షలు వరకు అయ్యే ఆపరేషన్‌ను కూడా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఆదుకుని ఈ రు. 36 వేలల్లో ఆరోగ్యం పట్ల నిశితంగా ఉండేటట్లు మన నాయకుడు చేయగలిగినారు. ఆనాడు ఇదే రు.18 వేలల్లోనే వాళ్ల పిల్లల యొక్క చదువులు చదివించాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఈనాడు ప్రభుత్వం చేపట్టిన ఫీజు రీఇంబర్స్‌మెంట్ ద్వారా వాళ్లకు ఫీజుల గురించి కూడా ఏమాత్రం ఇబ్బంది లేకుండా ఈ రు.36 వేలు వాళ్లకు టోటల్ పర్చేసింగ్ పవర్ పెంచడానికే ఈ రు.36 వేలు కూడా వాడుతున్నారు. ఆనాడు ఈ రు.18 వేలల్లోనే ఇల్లు కట్టుకోవలసి వచ్చేది. కానీ ఈనాడు ఈ రు.36 వేల తలసరి ఆదాయంలో ఏమాత్రం ముట్టుకోకుండా మొత్తంగా ప్రభుత్వమే చేపడుతున్నది. వీటన్నింటిని కూడా disposable money in the hands of public ని పెంచింది. దాని ద్వారా ఈరోజు ప్రజలు పర్చేజింగ్ పవర్ కూడా పెరిగింది. మీకు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మా నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ఆహార భద్రత మీద ఎంతో ఆలోచన చేశారు.

(తెలుగుదేశం పక్షం నుంచి సభకు అంతరాయం)

దయచేసి వాళ్లను కూర్చోమని చెప్పండి. ఇది చాలా ముఖ్యమైనది. జీవితంలో వాళ్లు ఈ ఆలోచన చేసి ఉండరు. దాన్ని మీ ద్వారా వాళ్లకు తెలియపరుస్తున్నాను. దయచేసి వాళ్లను కూర్చోమని చెప్పవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కొత్త సభ్యుడండి. He is speaking first time. మీరంతా కోఆపరేట్ చేయాలి. ఆ మాత్రం మీరు కోఆపరేట్ చేయకపోతే ఎట్లా?

శ్రీ కె. మధుసూదన్ : ఆహార భద్రత ద్వారా మహిళలకు బ్యాంకుల నుంచి పావలా వడ్డీకే రుణం ఇప్పించి సంవత్సరానికి కావలసిన తిండి పదార్థాలను, సరుకులను కొనుగోలు చేసే విషయంలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మా నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు ఈరోజు ఈ కార్యక్రమాలు చేపట్టారు. (అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు) అధ్యక్షా, ఒక మాట చెబుతాను. ఏ తల్లి కూడా తన బిడ్డ గురించ ఈ రకంగా ఆలోచించి ఉండదు. ఏ సోదరుడు కూడా తన సోదరిని గురించి ఈ రకంగా ఆలోచించి ఉండరు. ఏ కుటుంబం పెద్ద కూడా తన కుటుంబం గురించి ఈ రకంగా ఆలోచించి ఉండరు. ముఖ్యంగా ఏమిటంటే శాక్రిఫైస్ చేయడంలో మహిళలు నిదర్శనం. ఆనాడు కుటుంబాలలో నిత్యావసర సరుకులు కూడా కొనడానికి డబ్బు లేనప్పుడు ఏ పూటకాపుటా వారు డబ్బు తీసుకొచ్చుకుని వారు ఏ పూటకాపూట సరుకులు

కొనుక్కునేవారు. అందరూ భర్తకు, తల్లిదండ్రులకు, పిల్లలకు అన్నీ వడ్డించి అన్నం మిగిలితేనే గృహిణి తినేది. లేకపోతే మిగిలినంత వరకే తిని కుటుంబం కొరకు త్యాగం చేసేది.

మ. 12.50

ఆ విషయాన్ని దృష్టిలో వుంచుకుని మహిళల ఆరోగ్యం చెడిపోకూడదని, మహిళలు ఎప్పుడూ బాగుండాలనే ఒక ఆలోచనతో డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రపంచంలో ఎవరూ కూడా ఆలోచించని విధంగా ఆలోచించి, డ్వాక్రా మహిళలకు 4 శాతం కేవలం పావలా వడ్డీకి మాత్రమే ఈ రోజు నిత్యావసరాలు కొనిచ్చేట్లు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన కార్యక్రమం. అధ్యక్షా, మేము 2005-2006 వ సంవత్సరంలో కోటి రూపాయలు ఖర్చుపెట్టి 6 వేల కుటుంబాలకు బియ్యం కొనిచ్చాము. 2006-2007 లో ఒకటిన్నర కోటి రూపాయలు ఖర్చుపెట్టి 9 వేల గృహాలకు కొనిచ్చాము. 2008-2009 లో 12 వేల గృహాలకు, మూడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొనిచ్చాము. అంటే అధ్యక్షా, ఈ రోజు మీరందరూ కూడా సన్నరకం బియ్యాన్నే తీసుకోగలిగినారు. వారు ఏమంటున్నారంటే - దొడ్డు బియ్యమే తినాలా అని అంటున్నారు. వాళ్ల కాలంలో దొడ్డు బియ్యమే తినిపించినారు. మా నాయకుడు వచ్చిన తరువాత సన్న రకాల బియ్యం తినిపించినారు. అదే మాకూ, వాళ్లకూ వున్న తేడా. ఎప్పుడైతే...

MR. SPEAKER : Please conclude…

శ్రీ కె. మధుసూదన్ : అధ్యక్షా, ఇంకా కొన్ని వున్నాయి. మా చిత్తశుద్ధి విషయం మాట్లాడారు. కానీ ఎల్లప్పుడూ మేము మాట్లాడేది, మా పార్టీకి, మా ప్రభుత్వానికి వున్నంత చిత్తశుద్ధిలో కనీసం పది పైసలు భాగం కూడా వాళ్లకు లేదనే విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఏం చేసారు వాళ్లు? గత 9 సంవత్సరాల్లో రైతులు వచ్చి - అయ్యా! బాబూ! మాకు పంటలు పండటం లేదూ.. కనీసం మాకు రుణం వాయిదా వెయ్యండని చెప్పి అడిగినా గాని, ఏ రోజూ కూడా పట్టించుకోకుండా, వాళ్లను నిట్టనిలువునా ముంచి భూముల్లో పెట్టించారు. అంతేకాకుండా, ఈ రోజు వాళ్లు మాట్లాడేందుకు ఏమీ లేక, ధరల విషయంలో మీడియా విషయాన్ని తీసుకువచ్చారు. మీడియాకు ఈ రోజు మన ప్రభుత్వం, ఈ సభ ఎంతో గౌరవంగా మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేసి, ఎవరు వెళ్లినా అక్కడ మాట్లాడేందుకు ఏర్పాట్లు చేసారు....

MR. DEPUTY SPEAKER : Please don't deviate.

శ్రీ కె. మధుసూదన్ : అధ్యక్షా, ఒక్క చిన్న విషయం. రైతుని ...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Madhusudan garu please conclude, this is not a discussion on the budget.. మీరు సబ్జెక్టు మీద మాట్లాడి కంక్లూడ్ చేయండి. Please conclude.

శ్రీ కె. మధుసూదన్ : అధ్యక్షా, ఈ రోజు మనము ఈ హెరిటేజ్ ఫ్రెష్ వాళ్ల ద్వారా అమ్ముతున్న ధరలు, మార్కెట్‌లో అమ్ముతున్న ధరల్ని ఒక సబ్‌కమిటీ వేసి దాని ద్వారా, ఎంత రేట్లకు అమ్ముతున్నారో, ఎంత రేట్లకు కొంటున్నారనే విషయాన్ని మనం తీసుకుంటే, యావత్ ఆంధ్ర రాష్ట్రానికి, యావత్ దేశానికీ తెలిసిపోతుంది. ఏ రకంగా హెరిటేజ్ ఫ్రెష్‌లో జనాన్ని దోపిడీ చేస్తున్నారనే విషయాన్ని మీ ద్వారా గౌరవ

సభ్యులందరికీ విన్నవిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. జైహింద్ .

మిస్టర్ స్పీకర్ ః శ్రీ బండారు సత్యానందరావు గారూ...

Sri P. KESHAV : Speaker Sir, one submission…

MR. DEPUTY SPEAKER : Keshav garu… Member is making his maiden speech You should appreciate that. ఇప్పుడు స్ట్రిక్ట్‌గా by the rule book మనం వెళ్లలేము. As a senior member, as a young politician , you should encourage the politician like that..

(OBJECTIONS FROM THE OPPOSITION PARTY MEMBERS)

శ్రీ పి. కేశవ్ ః స్పీకర్ సార్.. కొత్త సభ్యుడు, మొదటి maiden speech చేసినందుకు తప్పకుండా అభినందిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః వినండి..

శ్రీ పి. కేశవ్ ః వినకుండా... సార్.. కొత్త సభ్యుడు, అనంతపురం జిల్లా నుండి వచ్చాడు. కొత్త సభ్యుడు మొదటిసారిగా సభలో మాట్లాడుతున్నాడు. అనంతపురం జిల్లా నుండి వచ్చాడు, కాస్త ఇంట్రస్ట్‌గా విందామని విన్నాం సార్. పాపం ఆ సభ్యుణ్ణి ఏ రకంగానూ నేను తప్పుపట్టను. మొదటిసారి మాట్లాడినందుకు నేను అభినందిస్తున్నాను. కానీ కొత్త పిల్లల్ని కూడా చెడగొట్టే సాంప్రదాయం ఈ లీడర్‌షిప్ ఇచ్చింది. ఒక్క నిమిషం సార్.. ఆ సభ్యుడు డీవియేట్ అయినప్పుడు మా ఉద్దేశం.. ఇంకా ఏందంటే .. ఈ రోజు రాంగ్ మెసేజ్ పోకూడదు. అంటే నేను ఏదన్నా మాట్లాడవచ్చు.. ఏది మాట్లాడినా సరిపోతుందన్నటువంటిది కొత్త సభ్యులు తెలుసుకోకూడదు...

MR. DEPUTY SPEAKER : I think you will advice the members.

శ్రీ పి. కేశవ్ ః సార్, నా మాట వినండి. ఈ రోజు ఇంత డీవియేషన్ జరిగితే రోశయ్య గారు గాని, వీళ్లు రెండు రోజుల ట్రైనింగ్‌లో ఇచ్చింది ఏమిటి సార్? ఈ రోజు హెరిటేజ్ గురించి, హౌసింగ్ గురించి, లేని వాటి గురించి మాట్లాడితే ఈ రెండు రోజుల ట్రైనింగ్‌లో.. ఈ కొత్త సభ్యులను చెడగొట్టే సాంప్రదాయాన్ని మానుకోమని ప్రధానంగా చెబుతున్నాను సార్.. మీరు ఛైర్ నుంచి ఒక రూలింగ్ ఇవ్వండి...

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారికి మైకు కట్ చేయబడింది)

(గౌ. సభ్యులు శ్రీ పి. కేశవ్ గారిచే సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER : You will leave it there. Mr. Keshav voice is so loud, he does not need the mike. Yes, Satyananda Rao garu

శ్రీ బండారు సత్యానందరావు ః అధ్యక్షా.. ఈ రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతోటి, పేదల బతుకులు చాలా దుర్భరంగా తయారవుతున్నాయి. ఇటీవలి కాలంలో కొద్ది నెలలుగా... 200 శాతం పైగా ధరలు పెరిగాయి...

(ఈ సందర్భంలో అధికార పక్ష గౌరవ సభ్యులు శ్రీ డి. నాగేందర్ గారు – సార్ ఇంపార్టెంట్ పాయింట్ ఒకటుంది అంటూ తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పట్టుబట్టడంతో సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER : We leave it there. Please sit down Nagender garu.. మీరు కూర్చోండి. We will take it up later. కూర్చోండి. Let's restore. కూర్చోండి నాగేందర్ గారూ.. ఎస్.. సత్యానందరావు గారూ...

(గౌ. సభ్యులు శ్రీ డి. నాగేందర్ గారిచే తిరిగి అంతరాయం)

ఎందుకు మళ్లీ. Again it will be exchange of words. వదిలేయండి, I will give you an opportunity. నాగేందర్ గారూ మీరు కూర్చోండి. I will give you an opportunity again కూర్చోండి మీరు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు తమకు కూడా మాట్లాడేందుకు అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ ఉప సభాపతి గారికి విజ్ఞప్తి చేయసాగారు)

(ఈ దశలో అధికార పక్ష గౌరవ సభ్యులు శ్రీ డి. నాగేందర్ గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, నేను సబ్జెక్టులోకి పోదల్చుకోలేదు. గౌరవ సభ్యులు కేశవ్ గారు చెప్పినట్లు కొత్త సభ్యుడే సార్. కానీ కొత్త సభ్యుడు మాట్లాడినప్పుడు మీరందరూ ఏ రకంగా రియాక్ట్ అయ్యారో అందరూ చూసారు. నేను సబ్జెక్టులోకి పోకుండా.. కొత్త సభ్యుడు ఏం చెప్పాడు? మీరు కొత్త సభ్యుడికి నిర్మాణాత్మకమైన ఒక్క సజెషన్ ఇస్తారేమో, నేను కూడా విందామనుకున్నాను. మీరు ఏం సజెషన్స్ ఇచ్చారు?

(ప్రధాన ప్రతిపక్ష గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

నో.. నో.. సీనియర్ సభ్యుడు నర్సింహులు గారు మాట్లాడినప్పుడు, ఈ ప్రభుత్వాన్ని విమర్శించడానికే ప్రయత్నం చేసారే గాని, ఒక్కసారి మీ చరిత్ర చూసుకోండి సార్, మీరు (ప్రధాన ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) ఏమిచ్చారో చూసుకోండి. రికార్డులు మేమెందుకు సెట్ చేయమంటున్నామంటే, మీరు అపోజిషన్‌లో వున్నప్పుడు, నిర్మాణాత్మకమైన సజెషన్స్ ఇవ్వండీ అని గౌరవ ముఖ్యమంత్రి గారు పలుమార్లు చెప్పారు. ఈ రోజు పెరిగినటువంటి ధరల విషయంలో మీరు అధికారంలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు మళ్లీ, మళ్లీ లేచి చెబుతున్నారు. మీరు అధికారంలో వున్న ఏ వ్యక్తులైనా చెప్పండి. రికార్డుల్లో మీరు చెప్పేటప్పుడు, ఎవరైనా సభ్యులు మాట్లాడినా మీరు సజెషన్స్ ఇవ్వండి. ఈ పెరిగిన ధరలు, వాటిని కంట్రోల్‌లోకి తేవడానికి మీరు సజెషన్స్ ఇవ్వండి సార్, ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది...

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ డి. నాగేందర్ గారికి మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు తమ స్థానం వద్ద నిలబడి మాట్లాడేందుకు తనకు అవకాశమివ్వాలని గౌరవ ఉపసభాపతిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ముద్దు కృష్ణమ నాయుడు గారూ.. కూర్చోండి. శ్రీ బండారు సత్యానందరావు గారు...

శ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట) : అధ్యక్షా, ధరల పెరుగుదలతో పేదల బ్రతుకులు దుర్భరంగా మారిపోతున్నాయి. కొద్ది నెలలుగా, వంద శాతం నుంచి రెండు వందల శాతం వరకు ధరలు పెరిగాయి. ఈ రాష్ట్రంలో డెబ్బై శాతం పేద ప్రజలున్నారు. కనీసం రెండు పూటలా తిండి తినలేని పరిస్థితి ఈ నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వల్ల కలుగుతోంది. మరి ఈనాడు ప్రభుత్వం ఎక్సైజ్, రెవిన్యూ శాఖల నుంచి ఆదాయాన్ని ఏ విధంగా పిండొచ్చో బాగా తెలుసుకుంది గాని, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రభుత్వ తరం కావడం లేదు. ఇది సాధారణ ప్రజల దైనందిన జీవితం మీద, రాష్ట్ర తలసరి ఆదాయం మీద విపరీతమైన ప్రభావాన్ని చూపడం, మరి ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంతో, నిర్లిప్తతతో ఈ విధంగా వ్యవహరించడం చాలా దారుణం. ఈనాడు రాష్ట్రంలో చూస్తుంటే, బియ్యం, పప్పు ధరలు చాలా విపరీతంగా పెరిగిపోయాయి. మరొకవైపు ప్రభుత్వం చాలా గొప్పగా చెబుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తులు 205 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇవి చాలా గణనీయంగా పెరిగాయి అంటున్నారు. అందులో 135 లక్షల మెట్రిక్ టన్నులు వరి ఉత్పత్తులు. మరి ఉత్పత్తులు ఈ విధంగా వుంటే, వినియోగానికి వచ్చేసరికి పేదలకి, మధ్యతరగతి వారికి ధరలు ఎందుకు అందుబాటులో వుండటం లేదో, ప్రభుత్వమే ఆలోచించాలి.

మ.1.00

బియ్యం ధర చూస్తూ వుంటే రూ.35 నుంచి రూ.40 బహిరంగ మార్కెట్లో ధర పలుకుతోంది. ఇదేమిటని అడిగితే, ప్రభుత్వ సమాధానం మరీ విచిత్రంగా ఉంది. మంత్రిగారు అంటుంటారు, దొడ్డు బియ్యం తినమంటారు, మరి ఈనాడు పత్రికల్లో కూడా చూస్తున్నాం. బియ్యం ధరలు పెరిగిపోవడంతో, పేదలు సజ్జలు, జొన్నలు కూడా తింటున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదా? లేదా ప్రభుత్వం ఎందుకు చీమ కుట్టినట్లుగా ఉంటుంది? మరి ఈనాడు కందిపప్పు విషయం చూస్తే, కందిపప్పు కలల పప్పుగా మిగిలిపోయింది. మరి కందిపప్పు విషయం చూస్తే, గతంలో పంట నాలుగున్నర లక్షల హెక్టార్లు ఉండేది. ఈ సంవత్సరం లక్షా ముప్పై తొమ్మిది వేల హెక్టర్లలో పంట వేస్తే, ప్రభుత్వం ఎందుకు ముందు చూపుతోటి, దూరదృష్టితోటి ఈ కందిపంట విషయంలో వ్యవహరించలేకపోయిందో ప్రభుత్వం ఆలోచించాలి. మరి దీనికి సమాధానం అడిగితే.. ఈ మధ్య నేను చూడటం జరిగింది. వెంటనే పంట వేసి పండించి ధరలు అదుపులోకి తెస్తామని చెబుతున్నారు లేదా నాలుగు నెలలు ఆగమని చెబుతున్నారు. ఇది ఎలా ఉందనంటే – ఏదైనా ఇరానీ హోటల్‌కి వెళ్లి ఛాయి కావాలని అడిగితే, బర్రెను కొంటున్నాం కాసేపు వెయిట్ చేయండని చెప్పిన సామెత మాదిరిగా ఉంది. మరి కందిపప్పు విషయంలో ప్రభుత్వ సమాధానం ఈవిధంగా కాకుండా, ఏవిధంగా పేదలకు అందుబాటులోకి తెస్తుందో చెప్పాలి. మరి ఈనాడు చక్కెర చేదెక్కింది. కనీస మానవుడు రూ.5 పెడితేగాని టీ త్రాగలేనటువంటి పరిస్థితి ఉంది. ఈవిధంగా గతంలో మనం చూశాం. గతంలో ప్రభుత్వాలు కూడా నిత్యావసర వస్తువుల ధరలకు దెబ్బతిన్న పరిస్థితులున్నాయి. ఉల్లి ఘాటు దెబ్బకి ప్రభుత్వాలే మారిపోయాయి. అదేవిధంగా పరిస్థితి ఈ విధంగా ఉంటే, ప్రభుత్వం ఈవిధంగానే అలక్ష్యం వహిస్తే, నిర్లక్ష్యం వహిస్తే, ఈ కందిపప్పు దెబ్బకు, ఈ కంది ఘాటుకు ఈ ప్రభుత్వం గురికావాల్సి ఉంటుంది. ఈ కంది ఘాటు చవిచూస్తారని కూడా నేను తెలియజేస్తున్నాను.

మరి కూరగాయల విషయం చూస్తే, కూరగాయలు కొనే ధైర్యం సామాన్య మానవులకు ఎవరికీ లేదు. రైతు బజార్లు సక్రమంగా పనిచేయడం లేదు. రైతు బజార్లలో దళారులు దర్శనమిస్తున్నారు. ఈనాడు బజార్లోకెళ్లి అర కిలో క్యారెట్ అడిగితే రూ.20, పావుకిలో క్యారెట్ అడిగితే రూ.10 గా రేటు పలుకుతుంది. మరి పౌష్టిక ఆహారం పేదవాడికి ఏవిధంగా అందుతుంది? పౌష్టికాహారమే కాదు, పాల అన్నం కూడా తినే పరిస్థితి

లేదు. పాల ధరలు పొంగిపొర్లుతున్నాయి, దీనిని ప్రభుత్వాలు నియంత్రించాలి. మరి ఈ రాష్ట్రంలో అధికారులున్నారు, కేంద్రంలో అధికారులున్నారు, గత అయిదు సంవత్సరాలుగా అధికారులున్నారు. ఎందుకు ఈ ధరలను నియంత్రించలేకపోతున్నారు? మరి ఈ ప్రభుత్వానికి ఆ వ్యవస్థ లేదా, ధరలు కంట్రోల్ చేసే అవకాశం ప్రభుత్వాలకి లేదా అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించాలి. ఈ దళారీ వ్యవస్థ విషయంలో ఒక విషయం చెబుతాను. టమోట విషయానికొస్తే, రైతులు నెలల తరబడి పండించి, టమోటాలు మార్కెట్లోకి తెస్తే పది పైసలు కేజీ అమ్ముతారు. అదే ఎర్రగడ్డ మార్కెట్కి వెళితే అదే టమోట రూ.15 పెట్టి కొనాల్సివస్తుంది. ఈ రకమైన వ్యత్యాసాలు ఎందుకు? ఎందుకు మనం నియంత్రణ చేయలేకపోతున్నాం, ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవడం లేదా? లేదా, చట్టాలు పటిష్టంగా లేవా? లేదా, చట్టాల్లో ఏదైనా మార్పులు తీసుకురావాలా? ఏ విధంగా ఈ ధరలు నియంత్రణలోకి తీసుకురావాలో! ఇదేదో కొద్ది నెలలుగా వచ్చింది కాదు. గత కొన్ని సంవత్సరాలుగానే ఈ వ్యత్యాసాలను మనం చూస్తున్నాం.

ఈనాడు బ్లాక్ మార్కెట్ అధ్యక్షా. నల్ల బజారు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుంది. మరి బ్లాక్ మార్కెట్గాని, ఈ దళారుల్ని గాని, అవసరమైతే కఠినమైన చట్టాలు, పీడీ యాక్ట్ వంటి చట్టాలు తీసుకువచ్చైనా సరే ఈ ధరల విషయంలో, ఈ బ్లాక్ మార్కెట్దారులపై చర్యలు తీసుకునే అవకాశాలను కూడా పరిశీలించాలని కోరుతున్నాను. మరి విజిలెన్స్ డిపార్ట్మెంట్ విషయం చూస్తే, ఎక్కడుందో తెలియదు. అడపాదడపా దాడులు తప్పితే, ఎక్కడా విజిలెన్స్ డిపార్ట్మెంట్ సరిగ్గా పనిచేసిన పరిస్థితి లేదు. అదేవిధంగా ప్రధానమైన సమస్య ఫ్యూచర్స్ ట్రేడింగ్. ఈనాడు అందరూ ఆలోచించవలసిన విషయం. మరి ఎక్కడైనా డిమాండును బట్టి, వర్షాభావ పరిస్థితులు వస్తే, ఎం.ఎన్.సీ.లు పెద్ద సంస్థలు ఫ్యూచర్స్ ట్రేడింగ్ చేస్తున్నారు. ఈ ఫ్యూచర్స్ ట్రేడింగ్ ద్వారా అక్రమ నిల్వలు పెరుగుతున్నాయి. కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. మరి ఈ ఫ్యూచర్ ట్రేడింగును మనం అరికట్టాలంటే, నియంత్రించాలంటే ఏవిధంగా వ్యవహరించాలనేది ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరమున్నది. అదేవిధంగా, ఈ సరుకుల నియంత్రణ చట్టంలో కూడా కొన్ని వస్తువులు లేవు, అవసరమైతే వాటిని కూడా చట్టపరిధిలోకి తీసుకురావాలి. అదేవిధంగా, ధరలను స్థిరీకరించడం కోసం, ధరలను నియంత్రించడం కోసం, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ను ఒకదానిని ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. మరి ప్రభుత్వం మొన్న బడ్జెట్ పెట్టినప్పుడు మేం ఎంతో అనుకున్నాం, ఎంతో ఆశించాం. ఇటువంటిదేదైనా పెడతారు, ప్రజలందరూ ఎదుర్కొంటున్నారు,70 శాతం పేద ప్రజలున్నారు, ఇటువంటి మార్కెట్ ఇంటర్వెన్షన్ పండ్ను బడ్జెట్లో పెట్టి పేదలను ఆదుకుంటారనుకుంటే, మేం ఆశించినట్లుగా బడ్జెట్లో దాని మాట ఏమి లేదు. ఇప్పుడైనా ఆలోచించాలి, కనీసం అయిదొందలు పైబడి, వెయ్యి కోట్లైనా ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ను పెట్టవలసిన అవసరమున్నది. అవసరమైతే, దిగుమతులు చేసుకొనైనా ఈ ధరలను స్థిరీకరించవలసిన అవసరముంది.

మరొక విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీ ముందుంచుతున్నాను. ఈనాడు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ఎలా ఉందంటే, కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వర స్వామి కూడా బెంబేలెత్తిపోతున్నట్లుగా ఈ నిత్యావసర వస్తువుల ధరలు కనబడుతున్నాయి. మరి స్వామి వారి నిత్యాన్నదానంలో, స్వామివారి ప్రసాదంగా పెట్టే ముద్దపప్పు కూడా అందులో తగ్గించేశారు. ఇదివరకు గతంలో వాడినంత ముద్దపప్పు కూడా ఈనాడు వాడటం లేదంటే, ఈ ధరల ప్రభావం ఏవిధంగా ఉందో, ఇదొక నిదర్శనంగా నేను మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తుంటుంది. ఏదైనా

సమస్య వచ్చినప్పుడు, అన్నింటికీ ఒక్కరే దిక్కు, ఆయనే దిక్కు అన్నట్లుగా, పెద్దాయన రోశయ్య గారి అధ్యక్షతన ఒక కమిటీ వేస్తారు. ఆ కమిటీ కూర్చుంటుంది, కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. అంతటితో చేతులు దులుపుకోవడం తప్పితే, పూర్తిగా ఆ సమస్య పరిష్కారానికి ఏ విధంగానూ నోచుకోవడం లేదు. ఇది ప్రధానంగా 70 శాతం పేద ప్రజానీకానికి సంబంధించిన విషయం. దీని మీద ప్రభుత్వం సముచితంగా ఆలోచించవలసిన అవసరముంది. మరి అందుకే మా పార్టీ నాయకులు శ్రీ కె. చిరంజీవి గారు కూడా ఎన్నికలకు ముందు చెప్పడం జరిగింది. వంద రూపాయలకే వంట సరుకులు ఇవ్వడం ద్వారా పేద ప్రజలను ఆదుకోవచ్చనే ఒక పథకాన్ని కూడా ఆయన ప్రకటించడం జరిగింది. అటువంటి పథకాలేవైనా, లేదా 20 కేజీలు బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ నూనె, అరకేజి చింతపండు, ఒక కేజి ఉప్పు ఈవిధంగా ఒక ప్యాకేజీ క్రింద, పేదవాడు కనీసం రెండు పూటలా తిండి తినాలనే ఆలోచనతోటి, వందకే వంట సరుకులు అనే పథకాన్ని ఆరోజు ఆయన ప్రకటించడం జరిగింది. మేం కూడా ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. చిత్తశుద్ధితోటి అటువంటి ఆలోచనేదైనా చేయమని అడుగుతున్నాము. ఎందుకంటే, వంద రూపాలకే వంట సరుకులు కాదు, ఈనాడు వంద రూపాయలకు ఒక్క వస్తువు కూడా రానటువంటి పరిస్థితి మనం చూస్తున్నాం. ఇలాంటి పథకాన్నేదైనా పేద ప్రజలకోసం తీసుకురావాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

అదేవిధంగా, కాంగ్రెస్ శాసన సభ్యులు హెరిటేజ్‌కి వెళ్లి ధరలు తెలుసుకుంటున్నారు. మరి ఆ విషయంలో హెరిటేజ్‌లో ధరలు కంటే బయట ధరలు తక్కువగా ఉంటే మనం ఇంకేమీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? హెరిటేజ్‌తోనా మన కంపేరిజన్? లేదా, గత ప్రభుత్వ పరిపాలనతోటా మన కంపేరిజన్. ఈనాడు పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయి, ఈనాడు ప్రజల జీవన ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి, ధరలను ఏవిధంగా నియంత్రించాలన్న దాని మీదే ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. ఈనాడు చిన్న కుటుంబంలోని వాళ్లు చాలా భయపడిపోతున్నారు. ఎవరైనా బంధువులొస్తే, కోడి కూర వండి గతంలో సుభ్రంగా భోజనం పెట్టేవాళ్లు, ఈనాడు బంధువులొస్తే, కోడికూర కాదు... పప్పుతోటి కూడా భోజనం పెట్టలేని పరిస్థితి ఈనాడు చూస్తున్నాం. అదేమాదిరిగా, ఎస్సీ,ఎస్టీ,బలహీన వర్గాలకు చెందినటువంటి పిల్లలు ఉండేటువంటి హాస్టళ్లలో మధ్యాహ్న భోజనం పథకం గాని, లేదా హాస్టల్ విద్యార్థులుండే పథకాలు గాని, ఈనాడు కనీసం పప్పుచారు కాదు గదా.. నీళ్ల చారు దొరుకుతుంది. ఈ విధంగా అనేక రకాలుగా ఈ నిత్యావసర వస్తువులు ధరల పెరుగుదల వల్ల లేదా పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదల వల్ల ఇన్‌డైరెక్ట్‌గా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. రు. 20 కే కేజీ బియ్యం అందిస్తామన్నారు. కానీ అదెక్కడా అమలుజరగడం లేదు. అలాంటి విషయంలో తగు చర్యలు తీసుకోవాలి. మరి ప్రభుత్వం ఆలోచించాలి. ఈ నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ఏ విధంగా నియంత్రించాలనే దాని మీద మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను కనీసం ఒక వెయ్యి కోట్లైనా కేటాయించాలి. అదేవిధంగా ధరల నియంత్రణ చట్టంలో కఠినమైన చర్యలు, ఏదైనా మార్పులు తెస్తారా? సవరిస్తారా? కఠినంగా అమలుచేస్తారా? మరి కొన్ని దశాబ్దాలుగా చట్ట సవరణ మీద కొన్ని సిఫార్సులు కూడా వున్నాయి.

మ.1.10

ప్రధానంగా ఫ్యూచర్స్ ట్రేడింగ్‌ను రద్దు చేయడం, కంట్రోల్ చేయడం ద్వారా ధరలు అదుపులోకి వస్తాయని భావిస్తున్నాం. గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ రేషన్ డిపోల ద్వారా తెల్ల కార్డు దారులకు కేజీ కందిపప్పు ఇస్తామన్నారు. తర్వాత కేజీ కందిపప్పు కాదు, అర కేజీ కందిపప్పు మాత్రమే ఇస్తామన్నారు.

ఒకప్పుడు కేజీ కంది పప్పు రూ.30/- కి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం దాని ధర ఇప్పుడు కేజీ రూ.45/- చొప్పున అర కేజీ కందిపప్పు మాత్రమే రేషన్ షాపుల ద్వారా తెల్లకార్డు దారులకు ఇస్తున్నారు. అది కూడా అందరికీ అందడం లేదు. ముందుగా వచ్చిన వారికి ముందు దొరికినట్లుగా ముగ్గురు మనుషులు కందిపప్పు కొరకు రేషన్ షాపుకి వెళితే కేవలం ఒక్కరికి మాత్రమే కందిపప్పు దొరికే పరిస్థితిఈ రోజు ఏర్పడింది. వీటన్నింటి గురించి ప్రభుత్వం ఆలోచించాలి. రేషన్ షాపుల ద్వారా పప్పు ధాన్యాలు, నిత్యావసర వస్తువులు అందే విధంగా ప్రభుత్వం చూడాలి. ఏ మేరకు ఎంత వరకు వీరిని ఆదుకోగలమో ఆ విధంగా ఆదుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వంపై వున్నది.

ఎంత వరకూ మనం రైతుల ఆత్మహత్యల గురించే మాట్లాడుకుంటున్నాం, భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితులుంటే, ముందుకు నడిస్తే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వల్ల సామాన్య మానవుడు తిండి తినక కూడా చనిపోయారనే మాటలు మనం వినవలసి వస్తుందేమో? ఆ విషయాన్ని గురించి కూడా మనం ఆలోచించాలి. అందువల్ల ప్రభుత్వం సత్వరం స్పందించి సరైన చర్యలు తీసుకొని పేద ప్రజానీకాన్ని నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో వుంచాలని ప్రజారాజ్యం పార్టీ తరఫున కోరుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాసాగర్ రావు(కోరుట్ల) :- అధ్యక్షా, ఈరోజు నిత్యావసర వస్తువుల మీద చర్చ జరుగుతున్నది. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ మీదనే మన చర్చ జరగాలి. ఎందుకంటే బీద ప్రజలు ఓటు వేసి గెలిపించడం వల్లనే మనందరం ఈనాడు ఈ శాసన సభలో ఉన్నాం. బీద ప్రజలు కేవలం ప్రతి పక్షానికే ఓటు వేశారు, అధికార పక్షానికి ఓటు వేయకపోవడం అన్నది ఎక్కడా లేదు. ప్రతి పక్ష సభ్యులు మాట్లాడుతుంటే అధికార పక్ష సభ్యులు గొడవ చేస్తున్నారు, అధికార పక్ష సభ్యులు మాట్లాడుతుంటే ప్రతిపక్ష సభ్యులు గొడవ చేస్తున్నారు. దానితో వారిద్దరి మధ్యన మాకు మాట్లాడటానికి అవకాశం రాకపోవడంతో మేం స్తబ్దతతో బయట తిరిగే పరిస్థితి వస్తున్నది. అందువల్ల ఏ ఒక్క గౌరవ సభ్యుడు మాట్లాడాలన్నా వారికి మీరు అవకాశం ఇవ్వాలని మీ ద్వారా నేను మనవి చేసుకుంటున్నాను.

ఈ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని చెప్పుకొని అధికారంలోకి వచ్చి, అదే పేద ప్రజల కడుపు కోతను మనం గ్రహించకుండా కేవలం ఒకరినొకరు విమర్శించుకోవడానికే సమయం సరిపోతున్నది. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వల్ల బీద ప్రజలు చనిపోయే పరిస్థితి ఈ రోజు వున్నది. అందువల్ల దీని మీద క్షుణ్ణంగా పరిశీలన జరపాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ గురించి గౌరవ మంత్రులు రోశయ్య గారు, జూపల్లి కృష్ణారావు గారు మరియు సబితా రెడ్డి గార్లచే ఒక కమిటీని వేశామని చెప్పారు. కమిటీ వేసిన దగ్గర నుంచి నిత్యావసర వస్తువుల ధరల విషయంలో ఏమైనా మార్పులు వచ్చాయా అంటే రాకపోగా ఇంకా వాటి ధరలు పెరిగాయి. అంతకు ముందు కేజీ రూ.90/- వున్న కందిపప్పు ఇప్పుడు రూ.100/-, రూ.30/- వున్న బియ్యం రూ.35/- అయింది తప్ప ఏ రకమైన మార్పు లేదు. కమిటీ నిత్యావసర వస్తువుల ధరలను బీద ప్రజలు చనిపోయిన తర్వాత అదుపు చేస్తుందా లేక బీద ప్రజల కడుపుకోత లేనప్పుడు చేస్తుందా అని మేం ప్రభుత్వాన్ని అడుగుతున్నాం.

గడచిన అయిదు సంవత్సరాలు వర్షాలు బాగా పడిన కాలంలోనే నిత్యావసర వస్తువుల ధరలు ఈ విధంగా పెరుగుతున్నాయంటే మరి ఈ సంవత్సరం వర్షాలు ఇప్పటి వరకు లేవు, మరి నిత్యావసర వస్తువుల ధరలు భవిష్యత్తులో ఏ విధంగా వుంటాయనేది కూడా మనం ఆలోచించాల్సిన అవసరమున్నది.

ఈ ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టింది. పేద ప్రజల పిల్లలందరు బడికి వెళ్లాలనే ఉద్దేశ్యంతో "బడి బాట" అనే పథకంతో నాయకులందరం కూడా గ్రామాలలో తిరిగి పిల్లలను బడికి పంపించమంటే, అక్కడి వారు మమ్మల్ని అడిగే ప్రశ్న ఏమిటంటే మీరు మధ్యాహ్న భోజనం పెడుతున్నామని అంటున్నారు తప్ప మా పిల్లలను మేం బడికి పంపిస్తే అక్కడ మధ్యాహ్నం భోజనం పెట్టడం లేదు, పిల్లలు వస్తులుండాల్సిన పరిస్థితి వుంది. ఒకవేళ భోజనం వుంటే అక్కడ పిల్లలకు మధ్యాహ్న భోజనంలో పప్పుచారుకు బదులుగా వట్టి నీళ్ల చారు పోస్తున్నారు. దానితో మా పిల్లలు ఇంకా బరువు తగ్గుతున్నారు. కాబట్టి మా పిల్లలను బడికి పంపించే పరిస్థితులలో మేం లేమని అంటున్నారు. అందుకే వారు తాము ఆర్థికంగా తట్టుకోలేకపోయినప్పటికీ బిడ్డల భవిష్యత్తు నిమిత్తం ప్రైవేట్ బడులకు పంపే వైపుకు సుముఖులు అవుతున్నారు. అందుచేతే , ఇవ్వాళ ప్రభుత్వ పాఠశాలలన్ని ఖాళీ అయ్యే పరిస్థితి వస్తున్నది.

ప్రభుత్వ హాస్టళ్లలో వున్న విద్యార్థులకు కోడి గుడ్డు, చికెన్ మరియు మాంసం పెట్టాలనే ప్రభుత్వ స్కీమ్స్ వున్నాయి. పేద విద్యార్థుల కోసం ఏ రకమైన స్కీం పెట్టినా ఆ స్కీమ్‌లు విద్యార్థులకు చేరుతున్నాయా లేదా అన్నదానిని గురించి మనం ఆలోచించాలి. ఇవ్వాల్టి రోజున యస్.సి, బి.సి హాస్టళ్లలో ఏ ఒక్క విద్యార్థి కూడా ఉండలేక బయటికొచ్చి ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే పరిస్థితి వున్నది. అందువల్ల దీని మీద ప్రభుత్వం ఏం చర్య తీసుకున్నా తొందరగా తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఇక బడ్జెట్ విషయానికొస్తే ఈ ప్రభుత్వం ట్యాక్స్‌లు లేని బడ్జెట్ పెట్టామని చెబుతున్నది. మరి ఈ విధంగా నిత్యావర వస్తువుల ధరలు పెంచితే ఇది ట్యాక్సు కాదా అని నేను అడుగుతున్నాను. ట్యాక్సులు పెంచడం కంటే నిత్యావసర వస్తువుల ధరలు రెండింతలు పెరగడం వల్ల ప్రతి మనిషి మీదఈ రోజు భారం పడుతున్నది. బడ్జెట్ విషయంలో కూడా మేం మంచి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం మరి నిత్యావసర వస్తువుల ధరల అదుపు మీద ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. బీద ప్రజల కడుపు కోత భరించలేక నాయకులందరికి వారి ఉసురు తగిలే పరిస్థితి వస్తున్నది. నాయకులం గ్రామాలలో తిరుగుతున్నప్పుడు ప్రజలు ఏమంటున్నారంటే ఎమ్మెల్యే గారూ మేం మీకు ఓటు వేసి గెలిపించాం. మీరు కేవలం రెండు రూపాయలకు కిలో బియ్యం, రెండు వందల రూపాయల పెన్షన్ ఇస్తే సరిపోదు. ముందుగా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించండి, అవి మాకు అందుబాటులో ఉండే విధంగా చేయమని అడిగే పరిస్థితి వస్తున్నది. కాబట్టి ప్రభుత్వం ధరల విషయంలో ఒక సరైన నిర్ణయం తీసుకొని అతి త్వరగా నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి. ఒక వైపేమో కరవు, మరొక వైపు అధిక ధరలు వుండటంతో సామాన్య మానవుడు నేడు బ్రతికే పరిస్థితి లేదు. కాబట్టి, తప్పనిసరిగా దీని పై సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంతే కాకుండా పేద ప్రజల కోసం ప్రత్యేకంగా నిత్యావసర వస్తువులకు సంబంధించి ఏదైనా ఒక స్కీమ్ పెట్టి ఆదుకోవాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

హాస్టళ్లలో వుండే పిల్లలకు పోషకాహారం కావాలంటే కేవలం కందిపప్పు ద్వారానే పది శాతం పోషకాహారం లభిస్తున్న సంగతి మనకందరికీ తెలుసు. కంది పప్పు ధర విపరీతంగా పెరగడం వల్ల హాస్టళ్లలో వుండే పిల్లలకు కందిపప్పు చారుకు బదులుగా నీళ్ల చారును పెడుతున్నారు. అందువల్ల పేద ప్రజల పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైంది కనుక ద్రీని మీద దృష్టి సారించి త్వరగా నిర్ణయం తీసుకొని బీద ప్రజలను ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటి. ఇప్పుడు దాదాపు నాలుగైదు వేల కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యం నల్ల బజారులో వున్నది. నల్ల బజార్లలో వున్న నిత్యావసర వస్తువులను బయటకు తీస్తే ధరలు తగ్గే అవకాశమున్నది. ఈరోజు వార్తా పత్రికలలోకూడా మీరు చూసి వుంటారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే నిత్యావసర వస్తువులను నల్ల బజార్లకు తరలించారని చెబుతున్నారు. దాని మీద మనం ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితులు కూడా లేవు. ఇప్పుడే ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ తమిళనాడు వంటి రాష్ట్రాలలో నిత్యావసర వస్తువులను బయటి రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుని బీద ప్రజలను ఆదుకుంటున్నదని అన్నారు. మరి , మన ప్రభుత్వం మాత్రం నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

ఇవ్వాళ తమిళనాడు, కేరళ, కర్నాటకలలో నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా వున్నాయి. కాబట్టి ఆ రాష్ట్రాలను చూసైనా మన రాష్ట్రం ముందుకు పోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వర్షాలు లేక నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన బీద ప్రజలు వాటిని కొనలేక ప్రజలు చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడుతున్నారు. ఇన్ని రోజులు రైతుల ఆత్మహత్యలే విన్నాం కాని, సామాన్య మానవుడు కూడా బ్రతుకలేక ఆత్మహత్య చేసుకునే రోజులు ముందున్నాయని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

నిత్యావసర వసుల్తవుల ధరలు ఇదే విధంగా కొనసాగితే బీద ప్రజల కడుపు మండి మనందరికీ ఆ ఉసురు తగిలే పరిస్థితి వస్తుంది కనుక, వాళ్ల కడుపు కాలి వాళ్లు మనందరినీ తిట్టుకునే పరిస్థితి రాకుండా మనం చూడాలి. కాబట్టి దీనిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికైనా నల్ల బజారు సరుకులు బయటకు తీయండి. నల్ల బజారులో నిత్యావసర వస్తువులను నిల్వ చేసిన వారి పై పి.డి యాక్ట్ గాని మరేదైనా యాక్ట్ గాని ఖచ్చితంగా పెట్టి ప్రజలను ఆదుకోవాలి. అంతే కాకుండా ధరలను నియంత్రించడానికి రూ. 500 కోట్లు మార్కెట్‌కు అందే విధంగా ఏర్పాటు చేసి బీద ప్రజలను ఆదుకోవాలని మీద్వారా పభుత్వాన్ని మా తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు చెప్పుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః- అధ్యక్షా, శ్రీ శ్రీ గారి వెలుగు నీడలు అనే సినిమాలో యాభై సంవత్సరాల క్రితం ఒక పాట రాశారు.

ఆకాశం అందుకునే ధరలొకవైపు, అదుపులేని నిరుద్యోగం ఇంకొకవైపు
అవినీతి, బంధు ప్రీతి, చీకటి బజారు అలుముకున్న భారత దేశ పయనం ఎటువైపు

కాంచవోయి నేటి దుస్థితీ, ఎదిరించవోయి ఈ పరిస్థితీ.....

అంటే సుమారు అర్థ శతాబ్దం క్రితం వెలుగు నీడలు సినిమాలో మహా కవి శ్రీ శ్రీ రాసిన ప్రతి అక్షరం ఈ రోజు సత్యమై కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో కనిపిస్తోంది. నేడు సామాన్య మధ్య తరగతి ప్రజలు ధరా ఘాతాల గాయాల బారిన పడి క్షత గాత్రులుగా వుంటున్నారు నాగేందర్ గారూ.

మ. 1.20

నేడు ప్రజలు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ధరా ఘాతాల గాయాలనుండి బారిన పడి ఈరోజు క్షతగ్రాతులై వుంటున్నారు నాగేందర్ గారు. నాకు టైమ్ ఇస్తే, గతంలో కేంద్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు ఏ రకంగా వున్నాయి, మీ యు.పి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో ఇప్పుడు అధికారంలో వుంది కదా! ఏ విధంగా ధరలు ఇప్పుడు వున్నాయనే విషయాన్ని, స్పీకర్ గారు అనుమతిస్తే వివరంగా నేను చెబుతాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: కిషన్ రెడ్డి గారు,

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో ఉమ్మడి జాబితాలో ధరల నియంత్రణ అంశాన్ని పొందుపరచి, ధరల నియంత్రణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి బాధ్యతగా గుర్తించి ప్రజలను ఆదుకోవాలని, భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లో పొందుపరచినటువంటి విషయాన్ని నేను ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. కందిపప్పు ఈరోజు మన రాష్ట్రంలో బంగారం అయిపోయింది. ఐదు నెలల క్రితం నలభై రూపాయలున్నటువంటి కందిపప్పు, ఈరోజు తొంభై రూపాయల ధరకు పైబడి చేరింది. త్వరలో డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో సెంచరీ కొట్టబోతుంది కందిపప్పు. చీపురు నుంచి చింత పండు వరకు ఈరోజు ధరలు మండిపోతున్నాయి. ఎందుకో, ఏమిటో ఏమో గానీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి ప్రతిసారి కూడా, 1977వ సంవత్సరంలో జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు రేషన్ కార్డు అవసరం లేకుండా, అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గినటువంటి విషయం పెద్దలు, ఆర్థిక శాఖామాత్యులైన శ్రీ కె. రోశయ్య గారికి తెలుసు. ఎందుకో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ప్రతి సారి కూడా, నిత్యావసర వస్తువుల ధరలు నింగికి ఎగురుతుంటాయి. అధిక ధరలకు కాంగ్రేస్ పార్టీకి అవినాభావ సంబంధం వుంది. కాంగ్రేస్ పార్టీకి, మధ్యదళారీలకు అవినాభావ సంబంధం వుంది. నో స్టాక్ బోర్డ్‌లకు కాంగ్రేస్ పార్టీకి సంబంధం వుంది. కాంగ్రేస్ పార్టీకి క్యూలకు అవినాభావ సంబంధం వుంది.కాంగ్రేస్ పార్టీకి నో షార్టేజ్ బోర్డ్‌లకు సంబంధం వుంది. బ్లాక్ మార్కెటింగ్‌కు కాంగ్రేస్ పార్టీకి సంబంధం వుంది. అవినీతికి కాంగ్రేస్ పార్టీకి సంబంధం వుంది. అక్రమాలకు కాంగ్రేస్ పార్టీకి సంబంధం వుంది.

అధ్యక్షా, ధరలు ఆకాశాన్నంటుతూ ఉంటే, ప్రజలు అప్పులపాలవుతున్నారు, మీ పాలనలో. ఇది గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను నేను. గత ఐదు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు ఈ సభలో ఎప్పుడెప్పుడు ఏ అంశం, ఏ విషయం చర్చకు వచ్చిననూ, ప్రభుత్వం 1994వ సంవత్సరాన్ని బెంచ్ మార్క్‌గా తీసుకుంటుంది. మరి ధరల విషయంలో ఎందుకు బెంచ్ మార్క్‌గా తీసుకోదో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వాన్ని చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. శ్రీ వాజ్‌పాయ్ గారి హయాంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు ఏ రకంగా ధరలు వున్నాయో దేశ ప్రజలందరికి తెలుసు. కందిపప్పు ధర మీద ఈరోజు ప్రజలు హైకోర్టుకు వెళ్లి

న్యాయం చేయండి మహా ప్రభో అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కంది పప్పు ధర మీద, హైకోర్టుకు వెళ్లి తమకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అప్పీలు చేసుకోవాల్సినటువంటి పరిస్థితి ప్రజలకు వచ్చిందంటే, మనం ఏమి చేస్తున్నామో ఒకసారి ఆలోచన చేసుకోవాలని నేను మాట్లాడుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల నుంచి షేమ్, షేమ్ అనేటటువంటి నినాదాలు)

నూనెలు, పప్పు, ఉప్పు,బియ్యం, జొన్న, గోధుమలు, ఉల్లి, అల్లం, వెల్లుల్లి, మిర్చి, చింతపండు ఈ రకంగా ఏ వస్తువు ధరలను తీసుకున్నా, ఈరోజు ధరలు ఆకాశానంటుతున్నాయి.

అధ్యక్షా, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా, ఈరోజున ఆర్థిక మాంద్యం పేరుతోటి, అధిక ధరల నియంత్రణ విషయంలో తమను తాము తప్పించుకునేటటువంటి ప్రయత్నం చేస్తున్నాయి. అసమర్థ పరిపాలన, అక్రమ పరిపాలన నుంచి ఆర్థిక మాంద్యం పేరుచెప్పి ధరలపై నియంత్రణ చేయలేకపోతున్నారు. మా ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు, ఇదే హైదరాబాద్ నగరంలో తెల్ల రేషన్ కార్డుదారులకు నెలకు 18 లీటర్ల కిరోసిన్ పంపిణీ చేసేవాళ్లం. కానీ, ఈరోజున దీపం పథకం క్రింద వంట గ్యాస్ సిలెండర్ తీసుకున్నారనే నెపంతో, హైదరాబాద్ నగరంలో తెల్లరేషన్ కార్డు కల్గినటువంటి ప్రజానీకానికి, కేవలం రెండు లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారు. బయట గ్యాస్ సిలెండర్ తీసుకునేటటువంటి వారికి, తెల్ల రేషన్ కార్డు కల్గివున్నప్పటికీ కూడా 01 లీటర్ కిరోసిన్ కూడా ప్రస్తుతం ప్రజానీకానికి ఇవ్వడం లేదు. ఇది పేదల ప్రభుత్వమా? చెప్పాల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వంటనూనెల మీద, పప్పుల మీద ప్రజానీకంపై వ్యాట్ వేస్తున్నదీ ప్రభుత్వం. ఇంతగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా కూడా, పప్పుల మీద, వంట నూనెల మీద ఎందుకు వ్యాట్ తగ్గించుకోదో ఈ ప్రభుత్వం చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఈరోజున '' పుండు మీద కారం చల్లినట్టుగా'', అధిక ధరలనే తట్టుకోలేనటువంటి పరిస్థితులో వున్న ప్రజానీకంపై తొమ్మిదిసార్లు పెట్రోల్, డీజెల్ ధరలు పెంచింది. ఇది న్యాయమా? చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఇంటి అద్దెలు పెరిగాయి. స్కూల్ ఫీజులు పెరిగాయి. ఆటో చార్జీలు పెరిగాయి, ఆర్.టి.సి. ఎక్స్‌ప్రెస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సుల పేరు మీద అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తూ ప్రజానీకంపై భారం మోపుతుందీ ప్రభుత్వం. ఆర్.టి.సి. చార్జీలు పెరగలేదని చెప్పి నిన్న రోశయ్య గారు చెప్పారు. ఆర్.టి.సి. ఎక్స్‌ప్రెస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సుల పేరుతో ఈరోజున దసరా పండుగకు, దీపావళి పండుగకు, సంక్రాంతి పండుగకు నగరం నుండి స్వస్థలానికి వెళ్లేటటువంటి ప్రజానీకం వద్దనుండి ముక్కుపిండి అధిక మొత్తంలో రెండింతల చార్జీలను ఈ ప్రభుత్వం వసూలు చేస్తున్నదని, చార్జీలను పెంచుతున్న విషయాన్ని నేను ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. ఈరోజు బ్యాచిలర్స్ మెస్ చార్జీలు పెరిగాయి, హోటళ్లల్లో తినుబండారాల రేట్లు పెరిగాయి, స్కూల్ యూనిఫార్మ్ ధర పెరిగింది. విద్యార్థుల నోట్ పుస్తకాల ధరలు పెరిగాయి, పాల ధరలు, కూరగాయల ధరలు పెరిగాయి.

అధ్యక్షా, సిమెంట్ ధర, స్టీల్ ధర, ఇసుక ధర, ఇటుక ధర, కంకర ధర ఇలా ఒకటి కాదు, ఇంటి నిర్మాణానికి ఉపయోగించేటటువంటి ప్రతి వస్తువు ధర ఈ ప్రభుత్వంలో పెరిగినటువంటి విషయం వాస్తవం కాదా! చెప్పాల్సినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరోజు ఒక విషయం చెబుతున్నాను. గత మాసం 24వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు పత్రికల్లో అడ్వర్‌టైజ్‌మెంట్ ద్వారా ఒక ప్రకటనను విడుదల చేశారు. అందులో ఆయన ఏమి చెప్పారంటే, ఆరోజున మీరు ఇచ్చిన లెక్క ప్రకారమే, మీరు ఇచ్చినటువంటి నోట్

ప్రకారమే, సాధారణ బియ్యం ధర పదహారు రూపాయలని చెప్పారు ఒక నెల రోజుల క్రితం, ఈరోజున మీరు ఇచ్చినటువంటి నోట్‌లో ధర సాధారణ బియ్యం రూ. 18.60 పైసలు, అంటే ఆరోజుకు ఈరోజుకు కేవలం ఒక నెలకే ఒక కిలో బియ్యం ధర ఎంత మేరకు పెరిగిందో నేను చెబుతున్నాను. రూ.16/-లకు కిలో బియ్యమని పత్రి కల్లో అడ్వర్‌టైజ్‌మెంటు ద్వారా ముఖ్యమంత్రి గారు చెప్పారు, ఆరోజున ప్రభుత్వం సభలో ఇచ్చినటువంటి నోట్‌లో కిలో బియ్యం రూ. 18.60 పైసలని చెబుతున్నారు. అదే విధంగా కందిపప్పు కిలో ధర రూ. 80/-లని చెప్పారు, కానీ ఈరోజు ఇచ్చిన నోట్‌లో రూ.90/-లని చెబుతున్నారు. అదే విధంగా పెసరపప్పు ధర నెల రోజుల క్రితం ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్‌లో కిలో ధర రూ. 30/-లు అని చెప్పారు, ఈరోజు నోట్‌లో కిలో పెసరపప్పు ధర రూ. 65.40 పైసలని చెబుతున్నారు. అదే విధంగా ఉల్లిపాయలు కిలో నెల రోజుల క్రితం రూ. 11/-లని చెప్పారు, ఆ ధర ఈరోజున పన్నెండు రూపాయలయ్యింది. వేరుశెనగ నూనె పేపర్లో ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్ ప్రకారం లీటర్ ఒక్కింటి ధర రూ. 63/-లని చెప్పారు, ఈరోజు నోట్‌లో ఆ ధర రూ. 70/-లకు చేరింది. ఇలాగే చక్కెర మొదలగు వస్తువులన్నీ, ఏ వస్తువుల ధరలను తీసుకున్నా కూడా, మంత్రి గారు, రఘువీరారెడ్డి గారు ఇచ్చినటు వంటి నోట్‌లోని ధరలు, అప్పుడు ప్రభుత్వం 2007వ సంవత్సరంలో ఇచ్చినటువంటి ధరలు, ఈరోజున ప్రభుత్వం ఇచ్చినటువంటి ధరల్లోని వ్యత్యాసం ఏమిటని తెలిపేటటువంటి సమాచారం నా దగ్గర వుంది. సమయం అయిపో వచ్చింది కాబట్టి నేను ఎక్కువ మాట్లాడడం లేదు. ఎందుకంటే, పెరుగుతున్నటువంటి ధర లను నియంత్రించేందు కోసం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య కో ఆర్డినేషన్ ఏర్పాటు చేసి, ధరల అదుపునకు ఒక శాశ్వతమైనటువంటి యంత్రాగాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సూచనలు, సలహాలు ఏమి చెప్పడం లేదని ప్రభుత్వం అంటోంది. నేను చెబుతున్నాను సూచనలు వినండి. ఏమిటంటే, పౌర సరఫరాల వ్యవస్థను మెరుగుపరచి, నిత్యావసర వస్తువులను ప్రజానీకానికి పౌర సరఫరాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి పంపిణి చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విజిలెన్స్ దాడులను ముమ్మరం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారి వద్ద నుండి వచ్చిన ఆదేశాలనో, మంత్రి గారి వద్ద నుండి వచ్చిన ఆదేశాలనో, లేకపోతే మీరు, చంద్రబాబు నాయుడు గారికి సంబంధించినటు వంటి షాపు మీదకు పోయి దాడులు చేసి, రేట్లు చూడడమో కాదు, ఈ ప్రభుత్వం సిన్సియర్‌గా, చిత్తశుద్ధితో, అనేక ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ వుంచిన గోదాములలో వున్నటువంటి ఆహారధాన్యలను వెలికితీసి, రాజకీ యమైనటువంటి దాడులు గాకుండా, చిత్తశుద్ధితో గోదాములపై ప్రభుత్వం దాడులు చేసి నిత్యావసర వస్తువు లపై ధరలను తగ్గించే విషయంలో, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టే విషయంలో చర్యలు తీసుకొవాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతు బజార్ల వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోంది. క్రొత్త రైతు బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. కాబట్టి రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున, లేకపోతే ప్రతి మండల కేంద్రంలో ఒకటి చొప్పున రైతు బజార్‌ను ఏర్పాటు చేయవలసిందిగా, హైదరా బాద్ నగరంలోని ప్రతి అసెంబ్లీ నియోజకం వర్గానికి ఒకటి చొప్పున రైతు బజారును ఏర్పాటు చేసి, మధ్యదళారీ వ్యవస్థ అనేది లేకుండా తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులను, కూరగాయలను ప్రజలు కొనుక్కునే విధంగా ప్రభుత్వం చర్యలు గైకొనవలసిందిగా నేను ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఈరోజున ప్రభుత్వం వంట గ్యాస్ కనెక్షన్స్ క్రొత్తగా ఇవ్వడం లేదు. కిరోసిన్ విషయంలో, తెల్లరంగు రేషన్ కార్డుదారులకు గ్యాస్‌సిలెండర్‌తో నిమిత్తం లేకుండా అందరికీ ఇస్తున్నటువంటి విధంగా హైదరాబాద్ నగరంలో కూడా కార్డుకు పది లీటర్ల చొప్పున కిరోసిన్‌ను పంపిణి చేయవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆర్థిక శాఖ మంత్రి గారైన, శ్రీ రోశయ్య గారు సభలో వున్నారు. కాబట్టి నేను ప్రభుత్వం దృష్టికి తెచ్చేదేమిటంటే, పెట్రోల్, డీజెల్ మీద దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఏదైతే సేల్స్ ట్యాక్స్ ప్రజల వద్ద

నుండి వసూలు చేస్తుందో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా పెట్రోల్, డీజెల్‌పై సేల్స్ ట్యాక్స్ వసూలు చేసే విధానం ఎక్కువగా వున్నది. మీకు ఏ మాత్రం పేద ప్రజలకు ధరలు తగ్గాలనేటటువంటి భావన వుంటే, మీరు సభల్లో ఉపన్యాసాలు ఇవ్వకుండా, ప్రభుత్వం పెట్రోల్, డీజెల్‌పై వేస్తున్నటువంటి ట్యాక్స్‌ను తగ్గించాల్సిందిగా, పప్పు మీద, బియ్యం మీద వేస్తున్నటువంటి ట్యాక్స్, కందిపప్పు అంటున్నామే, ఆ కందిపప్పు మీద ఈ ప్రభుత్వం ప్రజలు ఏ సూపర్ బజారులో కొన్నా, ఏ షాపులో కొన్నా కూడా నాలుగు పర్సంట్ వ్యాట్ ప్రజల చెవి పిండి వసూలు చేస్తుంది. కాబట్టి కందిపప్పు మీద గానీ, మిగితా పప్పు దినుసుల మీద గానీ, ఈ ప్రభుత్వం వేస్తున్నటువంటి నాలుగు పర్సంట్ వ్యాట్‌ను తగ్గించాల్సిందిగా నేను మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈరోజున రేషన్ కార్డు మీద వున్నటువంటి మిగితా అన్ని రకాల నిత్యావసర వస్తువులు, ప్రజలకు తాత్కాలికంగా అవసరమున్నటువంటి అన్ని రకాల నిత్యావసర వస్తువులను ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Today is the Birthday of one of our Hon'ble Members, Sri Raja Ashok Babu garu from Tuni and I request the Members to acknowledge the Birthday greetings to him.

Now, the House is adjourned to meet again on Monday, the 10th August, 2009 at 8.30 A.M.

(The House then adjourned at 1.30 P.M. to meet again at 8.30 P.M. on Monday, the 10th, August, 2009).